# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

11.9.2025 గురువారం Thursday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 89 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ.2.00 | Published from : Hyderabad Circulated to : Telangana




## రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789

న్యూఢిల్లీలో బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించి పలు అభి వృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించిన అనుమ తులు, రక్షణ శాఖ భూ బదలాయింపులపై సహకరించాలని రాజ్ నాథ్ సింగ్‌ను కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు 98.20 ఎకరాల రక్షణ శాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని విన్నవించారు.

### రక్షణ శాఖ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి

# బదలాయించండి

## హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలి

### అత్యవసరంగా స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం

- మెహిదీపట్నం వద్ద స్కై వాక్ ప్రాజెక్ట్
- రాజీవ్ రహదారిలో ఔటర్ వరకు ఆరులేన్ల విస్తరణ
- లంగర్‌హౌజ్‌లో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం
- రాజ్‌నాథ్ సింగ్‌తో కీలక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ
- చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10:** ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. కంటోన్మెంట్‌లో రహదారి విస్తరణ, రక్షణశాఖ భూముల బదలాయింపుపై చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరం అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న భూములను రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు.ముఖ్యంగా, మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణానికి భూమి అవసరమని, దీనివల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు.

మిగతా 2 లో

### వరద ప్రాంతాల్లో సహాయక

# చర్యలు ముమ్మరం

- ముందస్తు చర్యలతో తగ్గిన నష్టం
- పరిహారం వెంటనే విడుదల చేయాలి
- రోడ్లు,చెరువుల మరమ్మతులకు ప్రాధాన్యం ఇవ్వాలి
- వరద సాయం అందించడంలో కేంద్రం నిర్లక్ష్యం
- అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం



**హైదరాబాద్, సెప్టెంబర్ 10:** ఇటీవల రాష్ట్రంలో ప్రధానంగా కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో భారీ వర్షాలతో జరిగిన నష్టం, ఇప్పటివరకు తీసుకున్న

మిగతా 2 లో



### నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు

సమస్యలపై మంత్రి పొంగులేటి సమీక్ష

02



02

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

### అక్టోబర్ నుంచి ప్రారంభమయ్యే అవకాశం

దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ అక్టోబర్ నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఓ సమావేశంలో ఇందుకు సంబంధించిన సన్నాహాలను చర్చించారు.



04

### పొరుగుదేశాల్లో ఏం జరుగుతుందో చూడండి

అందుకే మన రాజ్యాంగం పట్ల మేం గర్విస్తున్నాం

గవర్నర్ల కేసు సందర్భంగా చీఫ్ జస్టిస్ ఆసక్తికర వ్యాఖ్య

## ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఆర్గాన్ రిట్రైవల్ సెంటర్లు



- ఎంజీఎం, రిమ్స్‌లో ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీలు
- కార్పొరేట్ ఆస్పత్రులను నిరంతర నిఘా
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

03

### మేడారం జాతరకు భారీగా ఏర్పాట్లు

భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు: సీతక్క

02



### నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ వాసులకు అండ

తెలంగాణ భవన్‌లో హెల్ప్‌లైన్ ఏర్పాటు

04

### ఉద్యోగసంఘాలకు తిరిగి ప్రభుత్వ గుర్తింపు

ముఖ్యమంత్రి చొరవ

02



02

### ప్రజాస్వామ్యం పట్ల ఆ ఇద్దరికీ గౌరవం లేదు

మోదీ, అమిత్ షాపై ఖర్గే విమర్శలు



### జూబ్లీహిల్స్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర

కార్యకర్తల సమావేశంలో కేటీఆర్

## బీజేపీని నాశనం చేసే కుట్రలు



- రాష్ట్ర కార్యవర్గంలో కిషన్ రెడ్డి అనుచరులు
- పార్టీ పెద్దల ఆశీర్వాదం ఎప్పుడూ తనకే
- ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేది లేదన్న రాజాసింగ్

03

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# 12న ఉపరాష్ట్రపతి పదవీ ప్రమాణం

## రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించనున్న ముర్ము

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10:** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. ఈనెల 12వ తేదీన సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు- చురుగ్గా కొనసాగుతున్నాయి. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆ క్రమంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను రంగలోకి దింపారు. అలాగే ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని బరిలో దింపారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు- పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేయనున్నట్లు- తెలుస్తోంది.

# మేడారం జాతరకు భారీగా ఏర్పాట్లు

## భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు: సీతక్క

**ములుగు, సెప్టెంబర్ 10:** మేడారం మహాజాతరకు భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఇందుకు అసవరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి సీతక్క అన్నారు. మరింత ఘనంగా జాతర నిర్వహించేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంత్రి సీతక్క మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ మేడారం అభివృద్ధిని విస్మరించారని, కానీ ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ముందుగానే జాతరకు ప్రణాళికలు సిద్ధం చేసి అభివృద్ధి పనులను స్వయంగా సమీక్షిస్తున్నారని సీతక్క అన్నారు. మేడారం గద్దెల దగ్గర మార్పులు చేస్తున్నట్లు- తెలిపారు. తాము, పూజారులు చేసిన మార్పులపై సీఎం రేవంత్ సంతృప్తి చెందలేదని.. అందుకే ఆయనే స్వయంగా గద్దెల దగ్గరకు వస్తున్నారని వివరించారు. ఈ నెల 13న లేదా 14న సీఎం మేడారం పర్యటనకు వస్తారని తెలిపారు. అయితే, గద్దెల మార్పుపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. పూజారులు, భక్తుల మనో భావాలు దెబ్బతినకుండా మార్పులు చేస్తామన్నారు. మేడారం జాతరపై రాజకీయం చేయవద్దని, భక్తి భావంతో చూడాలని సూచించారు. మహాజాతర సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా మార్పులు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎక్కడెక్కడి నుంచో వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేలా చర్యలు ఉంటాయని అన్నారు.

# ప్రజాస్వామ్యం పట్ల ఆ ఇద్దరికీ గౌరవం లేదు

## మోడీ, అమిత్ షాపై ఖర్గే విమర్శలు

**గాంధీనగర్, సెప్టెంబర్ 10:** భారత రాజ్యాంగాన్ని గానీ, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశం మోడీ, అమిత్‌షాలకు లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలపై ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఖర్గే గుజరాత్‌లోని జునాగఢ్‌కి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రతిపక్షాల ప్రధాన లక్ష్యం ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడడటమే. ప్రజాస్వామ్యంలో పోరాడటం సర్వసాధారణమే. కానీ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడడమే మా లక్ష్యం. మహాత్మాగాంధీ, సర్దార్‌వల్లభారుపటేల్ వంటి గొప్ప వ్యక్తులు జన్మించిన భూమి ఇది. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన ఈ ఇద్దరు మనకు అత్యంత గౌరవనీయులు. వారివల్లే దేశం ఐక్యం ఉంది. కానీ మరో ఇద్దరు వ్యక్తులు మోడీ, అమిత్‌షా మాత్రం రాజ్యాంగం సురక్షితంగా ఉండాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కానీ కోరుకోవడం లేదు' అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి ఎన్నిలపై ఆయన స్పందించారు. 'మాకు మెజారిటీ- లేదు. అయినప్పటికీ మాకు ఉన్నన్ని ఓట్లు- వచ్చాయి' అని ఖర్గే అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలపై కాంగ్రెస్ సీనియర్ నేత మనీష్ తివారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని, దీన్ని తీవ్రమైన విషయంగా పరిగణించి దర్యాప్తు చేయాలని ఆయన అన్నారు.

# పొరుగుదేశాల్లో ఏం జరుగుతుందో చూడండి

## అందుకే మన రాజ్యాంగం పట్ల మేం గర్విస్తున్నాం

## గవర్నర్ల కేసు సందర్భంగా చీఫ్ జస్టిస్ ఆసక్తికర వ్యాఖ్య

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10:** సుప్రీంకోర్టు బిల్లులను గవర్నర్లు పెండింగ్‌లో పెట్టే అంశాన్ని విచారిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. నేపాల్, బంగ్లాదేశ్‌లో జరిగిన హింసాత్మక సంఘటనలను ప్రస్తావించింది. బుధవారం సుప్రీంకోర్టులో ఏప్రిల్ 12న ఇచ్చిన ఉత్తర్వులపై విచారణ జరిగింది. రాష్ట్రాలు రూపొందించి బిల్లును క్లియర్ చేయడానికి రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును నిర్ణయిస్తూ సుప్రీంకోర్టు ఈ ఉత్తర్వులను ఇచ్చింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు భారత రాజ్యాంగాన్ని ప్రస్తావిస్తూ.. ప్రజా ప్రాముఖ్యత లేదా ఏ విధంగానైనా ప్రజల్ని ప్రభావితం చేసే ఏదైనా చట్టంపై రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహా కోరే హక్కును నిర్వచించింది. 'మన రాజ్యాంగం పట్ల మేమే గర్విస్తున్నాము' అని ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ అన్నారు. మన పొరుగు దేశాల్లో ఏం జరుగుతుందో చూడండి, నేపాల్ పరిస్థితిని చూశామని సీజేఐ అన్నారు. నేపాల్‌లో జెన్ జెడ్ యువత చేస్తు హింసాత్మక ఆందోళనల్ని సుప్రీంకోర్టు ప్రస్తావించింది. బంగ్లాదేశ్ కూడా ఇలాంటివే జరిగాయని జస్టిస్ విక్రమ్ నాథ్ జోక్యం చేసుకున్నారు. గతేడాది బంగ్లాదేశ్‌లో హింసాత్మక అల్లర్ల కారణంగా, షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి, భారత్ పారిపోయి వచ్చారు. ఒక నెలకు పైగా బిల్లులను రిజర్వ్ చేసే విషయంలో గవర్నర్లను సమర్థిస్తూ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమర్థించిన తర్వాత సుప్రీంకోర్టు నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లుల్లో 90 శాతం ఒక నెలలోపే గవర్నర్లు క్లియర్ చేస్తారని తుషార్ మెహతా కోర్టుకు వెల్లడించారు. 1970 నుంచి 2025 వరకు 20 బిల్లులు మాత్రమే రిజర్వ్ చేయబడ్డాయని కోర్టుకు తెలియజేశారు. అయితే, ఈ గణాంకాలను తాము పట్టించుకోమని న్యాయమూర్తులు అన్నారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 7 బిల్లులను రిజర్వ్ చేయడంతో డీఎంకే ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రాల బిల్లుల ఆమోదంలో న్యాయస్థానం తనకు గడువు నిర్దేశిరచడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరిన అభిప్రాయం అంశమై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ముందు బుధవారం వాదనలు కొనసాగాయి. సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఎ.ఎస్.చందూర్కర్ సభ్యులుగా ఉన్నారు.

# రక్షణ శాఖ భూములు బదలాయించండి

మొదటి పేజీ తరువాయి

సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన అంశం రాజీవ్ రహదారి విస్తరణను కూడా ప్రస్తావించారు. హైదరాబాద్-కరీంనగర్-రామగుండంలను కలిపే ఈ రహదారిలో, ప్యాకేజీ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని వివరించారు. వీటితో పాటు తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపైనా ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు- సమాచారం. లంగర్‌హౌజ్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. మూసీ, ఈసీ నదుల సంగమం సమీపంలో 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ-' నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుందని పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం నిర్మిస్తామన్నారు. చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు, శాంతి విగ్రహం, మ్యూజియం ఏర్పాటు చేస్తామని రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం తెలిపారు. సీఎం వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాజ్ నాథ్ సింగ్‌తో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఇదిలావుంటే అణచివేత, దమనకాండపై చాకలి ఐలమ్మ ధిక్కార పతాకాన్ని ఎగురవేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి



నివాళి అర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు అని తెలిపారు. సమ్మక్క, సారలమ్మ, చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించినట్లు గుర్తుచేశారు.

# వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం

## అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం




**హైదరాబాద్, సెప్టెంబర్ 10:** ఇటీవల రాష్ట్రంలో ప్రధానంగా కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో భారీ వర్షాలతో జరిగిన నష్టం, ఇప్పటివరకు తీసుకున్న సహాయక చర్యలపై ఆయా శాఖల వారీగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణా విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సుల్తానియాతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల చాలా వరకు ప్రాణ, ఆస్తి నష్టం తగ్గిందని అన్నారు. సహాయక పనులను మరింత వేగవంతం చేయాలని ఇప్పటివరకు పరిహారాలను విడుదల చేయకపోతే వాటిని వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఏ ఒక్క బాధితుడు పరిహారం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు, రోడ్ల మరమ్మతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాలకు రూ.10 కోట్లు-, సాధారణ నష్టం జరిగిన జిల్లాలకు రూ.5 కోట్లను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సహాయక చర్యలను ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని హైదరాబాద్ నుంచి ఆయా విభాగాధిపతులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వరద సహాయానికి సంబంధించి వినియోగించిన నిధులకు యూసీలను కేంద్రానికి అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమావేశంలో మంత్రిగారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 13వ తేదీలోగా ఆయా విభాగాలు యూసీలను సమర్పించాలని ఆదేశించారు. అల్పపీడనం కారణంగా వచ్చే రెండు రోజులపాటు- పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్, పంచాయితీరాజ్, హెల్త్, మున్సిపల్, ఆర్బి ,విద్యుత్ తదతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 10:** నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐఅండ్ పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్వో జి. మల్సూర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్టల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ అంశాలపై కార్మిక, ఆరోగ్య, హోం, ఆర్థికశాఖ అధికారులతో త్వరలో మరోసారి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

# దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

## అక్టోబర్ నుంచి ప్రారంభమయ్యే అవకాశం



**న్యూఢిల్లీ,సెప్టెంబర్10 :** దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ అక్టోబర్ నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియపై ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఓ సమావేశంలో ఇందుకు సంబంధించిన సన్నాహాలను చర్చించారు. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారు(సిఈఓ)లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ప్రతిపాదనకు వారి ఆమోదం లభించింది. ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో బీహార్ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఇలాంటి ఓటర్ల జాబితా సవరణ నిర్వహించింది.ఇదే పక్రియను అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు విస్తరించాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది.బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు ముగిసే లోగానే స్పెషల్ ఇం-టె-న్సివ్ రివిజన్ పై ప్రకటన రావచ్చునని ఎన్నికల కమిషన్ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశం కాన్ఫరెన్స్ - కమ్- వర్క్ షాప్ మాదిరి సాగింది. ఈ సందర్భంగా ఎప్పటిలోగా ఈ పక్రియ చేపట్టే అవకాశం ఉందని సిఈఓల అభిప్రాయాలను తెలుసుకున్నారు. చాలా మంది అక్టోబర్ నుంచి సర్ చేపట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ నెలలో అందుకు అవసరమైన సన్నాహాలు పూర్తి చేస్తామని కూడా కమిషన్ కు తెలిపారు.ఈ సమావేశంలో ప్రధానంగా స్పెషల్ ఇం-టె-న్సివ్ రివిజన్ కోసంచేయాల్సిన సన్నాహాలపై దృష్టి పెట్టారు. సవరణ సమయంలో ఓటర్లను ధృవీకరించేందుకు అవసరమైన పత్రాల జాబితా సిద్ధం చేయాలని కూడా ఎన్నికల కమిషన్ రాష్ట్రాల సిఈఓలను ఆదేశించింది.స్థానికంగా సులభంగా అందుబాటు- లో ఉండే సర్టిఫికెట్లపై ఆధారపడి ఈ పక్రియ సాగుతుంది. ఇవి ఒక్కో ప్రాంతంలో ఒక్కో మాదిరిగా ఉండవచ్చు.అర్హత ఉన్న ప్రతి ఓటర్ పేరును ఓటర్ల జాబితాలో చేర్చడమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రధాన లక్ష్యం అని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. అలాగే, మరణించిన వారి పేర్లు తొలగించి, నకిలీ ఎంట్రీ-లను తొలగిండంతోపాటు-, పౌరులు కానివారి పేర్లనూ డిలీట్ చేయాలని,శాశ్వతంగా నివాసం మారిన వారి పేర్లనూ తొలగించాల్సి ఉంటు-ందని ఎన్నికల కమిషన్ స్పష్టంచేసింది.



# ఉద్యోగసంఘాలకు తిరిగి ప్రభుత్వ గుర్తింపు

**హైదరాబాద్, సెప్టెంబర్ 10:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో సుధీర్ఘకాలం తర్వాత తెలంగాణ రాష్ట్ర ఉద్యోగసంఘాలు తిరిగి ప్రభుత్వ గుర్తింపునకు నోచుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు ఉద్యోగసంఘాలకు గుర్తింపు ఇవ్వాలన్న ఉద్యోగ సంఘాల విజ్ఞప్తిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలిపింది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు(జివో నెం.185) జారీచేసింది. మంగళవారం ఉద్యోగ సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావుతో సమావేశమయ్యారు. వెంటనే సాధారణ పరిపాలన శా(జిఎడి) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బెన్హర్ మహేష్ దత్ ఎక్కా కు చీఫ్ సెక్రెటరీ వారితో సంప్రదించి నిర్ణయం తీసుకోవాలని నిర్దేశిరచారు. బుధవారం మధ్యాహ్నం పర్మనెంట్ మెంబర్స్‌గా తొమ్మిది ఉద్యోగ సంఘాలు, రోటేషన్ ప్రాతిపదికన ఆరు ఉద్యోగ సంఘాలుల మొత్తం 15 ఉద్యోగ సంఘాలను ప్రభుత్వం గుర్తింపునిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. పర్మనెంట్ మెంబర్స్‌గా తెలంగాణ నాన్ గజి-టె-డ్ ఆఫీసర్స్ యూనియన్(టిఎన్జీవో సెంట్రల్ యూనియన్), తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (సెంట్రల్ అసోసియేషన్), డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రెటేరియేట్ అసోసియేషన్(టిజిఎస్ఎ), ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టిచర్స్ యూనియన్(పిఆర్‌టియు టిఎస్), స్టేట్ టీ-చర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్(ఎస్టీయూ టిఎస్), తెలంగాణ రెవెన్యూ ఎంఎ÷-లాయిస్ సర్వీస్ అసోసియేషన్(-టె-సా), తెలంగాణ క్లాస్ ఫోర్ ఎంఎ÷-లాయిస్ సెంట్రల్ అసోసియేషన్, తెలంగాణ స్టేట్ యునై-టె-డ్ టీ-చర్స్ ఫెడరేషన్(టిఎస్ యూటిఎఫ్), తెలంగాణ రాష్ట్ర టీ-చర్స్ ఫెడరేషన్(టిఆర్‌టిఎఫ్) ఉన్నాయి. రోటేషన్ ప్రాతిపదికన ఆరు ఉద్యోగ సంఘాలను ప్రభుత్వం గుర్తించింది. వాటిలో తెలంగాణ సెక్రెటేరియేట్ ఆఫీసర్స్ అసోసియేషన్(టిజిఎస్ఓఎ), డిప్యూటీ- కలెక్టర్స్ అసోసియేషన్, తెలంగాణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్(టిజిటిఎ), తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టిపియుఎస్), స్కూల్ టీ-చర్స్ ఫెడరేషన్(ఎస్టీఎఫ్), గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఉన్నాయి. ఉద్యోగసంఘాల గుర్తింపునిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యోగసంఘాల జేఎసి ఛైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వాలతో దశాబ్దాలుగా గుర్తింపును పొందిన ఉద్యోగ సంఘాలను 2014 వ సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఉద్యోగసంఘాల గుర్తింపును రద్దు చేశారు. ప్రజల ఆధరణతో అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం తిరిగి ఉద్యోగ సంఘాలకు గుర్తింపును ఇవ్వడం పట్ల ఉద్యోగ సంఘాల జేఏసీ పక్షాన మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టు- విక్రమార్క, మంత్రివర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



# బీజేపీని నాశనం చేసే కుట్రలు

- రాష్ట్ర కార్యవర్గంలో కిషన్ రెడ్డి అనుచరులు
- పార్టీ పెద్దల ఆశీర్వాదం తనకే
- ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేది లేదన్న రాజాసింగ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 10:** బీజేపీని సర్వనాశనం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. అసలైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి అన్యాయం జరుగుతోందన్నారు. పార్టీలో నా మనిషి, నీ మనిషి అనే రాజకీయం నడుస్తోందని వ్యాఖ్యానించారు. కొత్త కమిటీలో 12 మంది ఒకే పార్లమెంటు సెగ్మెంట్ వాళ్లు ఉన్నారని చెప్పారు రాజాసింగ్. రాష్ట్ర కమిటీని కిషన్ రెడ్డి వేశారా? లేక రామచందర్ రావు వేశారా అని ప్రశ్నించారు. రామచందర్ రావు మంచి వ్యక్తే కానీ..రబ్బర్ స్టాంప్ అని అన్నారు. ఈ ప్లానింగ్ అంతా కిషన్ రెడ్డిదేనని విమర్శించారు. కిషన్ రెడ్డి రాజీనామా చేస్తే తాను కూడా చేస్తానని అన్నారు. కిషన్ రెడ్డి ఇండిపెండెంట్ గా పోటీ చేయాలి. నేనూ చేస్తా..ఎవరు గెలుస్తారో చూసుకుందాం అని సవాల్ విసిరారు. రాజాసింగ్ ఎప్పుడైనా ఏక్ నిరంజన్ అని..తన వెనుక ఎవరూ లేరన్నారు .రాజీనామా చేయనని ఏం చేసుకుంటారో చేసుకోండని వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చే పార్టీని పండబెట్టారని వ్యాఖ్యానించారు. ఇపుడు ఏ కార్యకర్త పనిచేయడానికి ఇష్టపడటం లేదన్నారు. తనపై పోస్టులు పెట్టిన వ్యక్తి ఎక్కడుంటాడో చూసుకోవాలని హితవు పలికారు. తన గురించి విమర్శించే వాళ్లు వాళ్ల గురించి ఆలోచించుకోవాలని సూచించారు రాజాసింగ్. తన మీద విమర్శలు చేసే అర్హత ప్రధాన కార్యదర్శి అశోక్ కు లేదన్నారు. గతంలో ఏబీవీపీ కార్యకర్తలపై కేసులు పెట్టిచ్చిన చరిత్ర అశోక్ దని చెప్పారు.నెలకు డబ్బులిచ్చి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ కార్యకర్తల గొంతుకగా తాను మాట్లాడుతున్నానని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రాజీనామా చేస్తే.. నేను కూడా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. ఇద్దరం కలిసి ఎన్నికలకు వెళ్దాం. భాజపా నాకు ఎలాంటి సహకారాలు అందించలేదు. పార్టీలో నేను ఎలాంటి పదవి ఆశించలేదు. ఇప్పుడున్న కమిటీతో రాష్ట్రంలో భాజపా అధికారంలోకి రాదు. ఈ కమిటీతో అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తా. పార్టీని నాశనం చేస్తున్నదెవరో మరోసారి చెబుతా.ఢిల్లీ పెద్దలు నాకు తరచూ ఫోన్ చేసి మాట్లాడతారు. నాకు ఎప్పటి నుంచో కేంద్రంలోని పెద్దల ఆశీర్వాదం ఉంది. వాళ్లను కలిసి పార్టీలో జరిగిందంతా చెబుతా. నేను ఎప్పటికీ భాజపా నేతనే. సెక్యులర్ వాదిని కాదు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీల్లో చేరను. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినందుకు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఫోన్ చేసి తిట్టారు. నేను చేసే కామెంట్స్ పార్టీపై కాదు.. కొందరు నేతలపై మాత్రమే. కార్యకర్తలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఢిల్లీ పెద్దలు పిలిస్తే వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నా అని రాజా సింగ్ తెలిపారు.



# ఐశ్వర్య బాటలో అభిషేక్ బచ్చన్


## ఎఐ సాయంతో అశ్లీల కంటెంట్ తయారీ

## ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10:** బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్ బుధవారం దిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పబ్లిసిటీ, పర్సనాలిటీ హక్కులకు రక్షణ కల్పించాలని న్యాయస్థానంలో పిటిషన్ వేశారు. కొన్ని వెబ్‌సైట్‌లు తన అనుమతి లేకుండా ఫొటోలు, వీడియోలు వాడుకుంటున్నాయని.. వాటిని ఉపయోగించేందుకు వీలులేకుండా ఆదేశాలివ్వాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. కొందరు వ్యక్తులు ఏఐతో అభిషేక్ ఫొటోలు క్రియేట్ చేసి అశ్లీల కంటెంట్‌కు ఉపయోగించుకుంటున్నట్లు నటుడి తరఫు న్యాయవాది ప్రవీణ్ కోర్టుకు (తెలిపారు. దీనికి సంబంధించిన పూర్తి ఆధారాలు కోర్టుకు సమర్పించినట్లు- చెప్పారు. ఇక సోషల్ మీడియాలో వైరలవుతోన్న ఏఐ ఫొటోలు, వీడియోలు సెలబ్రిటీలకు తలనొప్పిగా మారాయి. తాజాగా ఇదే విషయంపై అభిషేక్ సతీమణి, నటి ఐశ్వర్యారాయ్ కూడా దిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. అనుమతి లేకుండా తన ఫొటోలను, పేరును ఉపయోగించేందుకు వీలులేకుండా ఆదేశాలివ్వాలని ఆమె కోర్టును కోరారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఐశ్వర్య పేరు, ఫొటోలు ఉపయోగించకుండా తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేస్తామని సూచించింది.

# సర్వేపల్లి స్ఫూర్తిని కొనసాగించండి

## రాధాకృష్ణన్‌కు అభినందనలు తెలిపిన జైరామ్



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10:** దేశ 15వ ఉపరాష్ట్రపతిగా, రాజ్యసభ చైర్మన్‌గానూ ఎన్నికైన సి.పి.రాధాకృష్ణన్‌కు కాంగ్రెస్ కమ్యూనికేషన్ ప్రతినిధి జైరాం రమేష్ బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. ఉపరాష్ట్రపతి నిష్పక్షపాతంగా వ్యవహరించడం ముఖ్యమని పేర్కొంటూ.. మొట్టమొదటి ఉపరాష్ట్రపతి మరియు రాజ్యసభ చైర్మన్ అయిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పిన మాటలను ఈ సందర్భంగా ఉదహరించారు. 'ప్రభుత్వ విధానాలను నిష్పాక్షికంగా, స్వేచ్ఛగా మరియు స్పష్టంగా విమర్శించడానికి ప్రతిపక్షాలను అనుమతించకపోతే ఆ ప్రజాస్వామ్యం నిరంకుశత్వంగా దిగజారిపోయే అవకాశం ఉంది' అని పేర్కొన్నారు. 1952 మే16న రాజ్యసభ ప్రారంభం రోజున, ప్రముఖ విద్యావేత్త, తత్వవేత్త, రచయిత, దౌత్యవేత్త ఈవిధంగా అన్నారు. 'నేను ఏ పార్టీకి చెందిన వాడిని కాదు. అంటే ఈ సభలోని ప్రతి పార్టీకి చెందినవాడిని. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అత్యున్నత విలువలను, సాంప్రదాయాలను నిలబెట్టడం, ప్రతి పార్టీ పట్ల న్యాయంగా, నిష్పాక్షికంగా వ్యవహరించడం, ఎవరిపట్లా ద్వేషం లేకుండా, అందరిపట్ల సద్భావనతో వ్యవహరించేందుకు యత్నిస్తాను. ప్రభుత్వ విధానాలను ప్రతిపక్ష పార్టీలు న్యాయంగా, స్వేచ్ఛగా మరియు స్పష్టంగా విమర్శించడానికి అనుమతించకపోతే ప్రజాస్వామ్యం నిరంకుశత్వంగా దిగజారిపోయే అవకాశం ఉంది' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. ' డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ తాను బోధించిన దానిని అక్షరాలా స్ఫూర్తితో ఆచరించారని ఉద్ఘాటించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్‌డిఎ అభ్యర్థి సి.పి.రాధాకృష్ణన్ 452 ఓట్లతో తదుపరి ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ఇండియా కూటమి అభ్యర్థి బి. సుదర్శన్ రెడ్డి 300 ఓట్లను సాధించారు.



# ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఆర్గాన్ రిట్రైవల్ సెంటర్లు

- ఎంజీఎం, రిమ్స్‌లో ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీలు
- కార్పొరేట్ ఆస్పత్రులను నిరంతర నిఘా
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

**హైదరాబాద్, సెప్టెంబర్ 10 :** ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అవయవ మార్పిడి సర్జరీలను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. ఈ మేరకు జీవన్‌దాన్ పనితీరు, ప్రభుత్వ దవాఖాన్లలో అవయవ మార్పిడి చికిత్సలను ప్రోత్సహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై జూబ్లిహిల్స్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో అధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నిమ్స్, గాంధీ, ఉస్మానియాతో పాటు ఆదిలాబాద్ రిమ్స్, వరంగల్ ఎంజీఎంలోనూ అవయవమార్పిడి సర్జరీలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఆర్గాన్ రిట్రైవల్ సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. సీనియర్ డాక్టర్లతో డెడికేటెడ్ టీమ్స్ ఏర్పాటు చేయాలని, ఒక్కో ఆర్గాన్‌కు ఒక్కో టీమ్ ఉండాలని హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తుకు మంత్రి సూచించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అవయవమార్పిడి సర్జరీలను ప్రోత్సహించే విధంగా ఈ బృందాలు పనిచేయాలన్నారు. ఇటీవల కేంద్ర చట్టాన్ని అడాప్ట్ చేసుకున్నందున ఇందుకు అనుగుణంగా కొత్త నిబంధనల రూపకల్పనపై సమావేశంలో చర్చించారు. ఈ చట్టం ప్రకారం సొంత కుటుంబ సభ్యులతో పాటు, గ్రాండ్ పేరెంట్స్ కూడా అవయవాలు డొనేట్ చేసేందుకు, స్వీకరించేందుకు అర్హులేనని ఈ నిబంధనను అమలు చేస్తున్నామని అధికారులు తెలిపారు. బ్రెయిన్ డెత్ అయిన వారి అవయవాలను ఇతరులకు డొనేట్ చేసి ఆదర్శంగా నిలుస్తున్న కుటుంబాలను అందరూ అభినందించాలన్నారు. ఆర్గాన్ డోనర్ల దహన సంస్కారాలకు ఆర్థిక సాయం అందించడంతో పాటు, వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో జరుగుతున్న అవయవమార్పిడి సర్జరీలపై నిరంతరం నిఘా పెట్టాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించే హాస్పిటళ్ల విషయంలో కఠినంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు.

# నష్టపరిహారం తప్పక చెల్లిస్తాం

## మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం



**సోన్, సెప్టెంబర్ 10 :** రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంట నష్టపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖల మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు భరోసా ఇచ్చారు. బుధవారం సాయంత్రం నిర్మల్‌జిల్లా సోన్ మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆస్ట్రానమీ ల్యాబ్ ను మంత్రి సందర్శించారు. ల్యాబ్‌లో విద్యార్థులకు అంతరిక్షంపై అవగాహన కలిగించేలా ఏర్పాటు చేసిన పరికరాలు, నమూనాలను మంత్రి, కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రశ్నలతో పరీక్షిస్తూ, వారు చూపిన పరిజ్ఞానాన్ని అభినందించారు. ఇలాంటి ల్యాబ్‌లు జిల్లాలో విద్యార్థుల శాస్త్రీయ దృష్టి విస్తరించడానికి తోడ్పడతాయని, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఖగోళ శాస్త్రం వైపు ఆకర్షితులవుతారని మంత్రి అన్నారు. అనంతరం గ్రామ శివారులోని వరి, పత్తి పంట పొలాలను మంత్రి పరిశీలించారు. ఇటీవలి భారీ వర్షాలకు నష్టం జరిగిన పంటలను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంట నష్టపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర

## కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ వెల్లడి

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేం

**హైదరాబాద్, సెప్టెంబర్ 10:** అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఉంటుందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్రయాత్ర మళ్లీ ప్రారంభం కావాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటుకు రూ.5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు అనుకుంటు-న్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సీఎం సోదరుడు చెరువులో ఇళ్లు కట్టినా హైడ్రా వెళ్లదని.. కానీ పేదల బస్తీలకు వెళ్లి ఇళ్లు కూలగొడతారని విమర్శించారు. ఉపఎన్నిక కోసం సర్వేలు చేయిస్తున్నాం.. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి బాగుంది. కొన్ని బస్తీల్లో వెనకంజలో ఉన్నాం. అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు ఉంటే తొలగించాలి.. లేనివారివి చేర్చాలి. ఓటు- వేయకపోతే సంక్షేమ పథకాలు బంద్ చేస్తామని.. ఇళ్లు కూలుస్తామని అంటారు. పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ మూసీ ప్రాజెక్టుకు డబ్బులు ఉన్నాయట. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సత్తా చూపాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరు. మాగంటి గోపీనాథ్‌లాగే తనకూ అండగా నిలవాలని కార్యకర్తలను ఆయన సతీమణి సునీత కోరారు. గోపీనాథ్ ఆశయాలను నెరవేర్చేందుకు అందరమూ కలిసి పనిచేద్దామన్నారు. భారత రాష్ట్ర సమితిలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉందని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు.

### చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేం

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ తెలంగాణ పోరాట స్ఫూర్తికి నిదర్శనమని కేటీఆర్ కొనియాడారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక ఐలమ్మ, భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తిందని గుర్తుచేశారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమెను కేటీఆర్ స్మరించుకున్నారు. చాకలి ఐలమ్మ పోరాటాలను, త్యాగాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే కేసీఆర్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిందని కేటీ-ఆర్ తెలిపారు. బహుజన చైతన్యానికి, మహిళా ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.వీరనారి చాకలి ఐలమ్మకు జోహార్లు తెలిపారు.

# హామీ మేరకు పేదలకు ఇండ్లు

## మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టీకరణ



**సిరిసిల్ల, సెప్టెంబర్ 10:** ఇచ్చిన మాట ప్రకారం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని చెప్పారు మంత్రి వివేక్ వెంకటస్వామి. సిరిసిల్లలో సకలజనుల సన్మాన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ హయాంలోనే కాళేశ్వర కట్టారు..వాళ్ల హయాంలోనే కూలిందన్నారు. కాళేశ్వరంపై బీఆర్ఎస్ పచ్చి అబద్దాలు చెబుతోందని విమర్శించారు. ఇరిగేషన్ పై కేటీఆర్ కు కనీస అవగాహన లేదన్నారు. కాంగ్రెస్ కట్టిన ఎల్లంపల్లి నుంచే గోదావరి నీళ్లు హైదరాబాద్ కు తరలిస్తామని చెప్పారు. కేసీఆర్ ఫ్యామిలీపై కవిత ఆరోపణలకు సమాధానం చెప్పాలని వివేక్ డిమాండ్ చేశారు. అమరుల త్యాగాలతోనే తెలంగాణ వచ్చిందన్నారు మంత్రి వివేక్. యువకుల బలిదానాలు చూసి చలించిపోయిన సోనియా తెలంగాణ ఇచ్చిందన్నారు. ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు లక్ష ఇచ్చామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో సిరిసిల్లలో ఇసుక మాఫియా రాజ్యమేలిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పేదలకు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. స్కిల్ డెవ్ లప్ మెంట్ తో యువతతలో నైపుణ్యం కల్పిస్తున్నామని చెప్పారు.పేద మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని.. కల్వకుంట్ల కుటుంబం ఖజానా ఖాళీ చేసినా..సీఎం రేవంత్ రెడ్డి స్కీమ్స్ కొనసాగిస్తున్నారని చెప్పారు. ఇచ్చిన హామీ ప్రకారం 2లక్షల ఉద్యోగాల భర్తీ కొనసాగుతుందన్నారు.సిరిసిల్లలో జౌళి శాఖ కార్మికులను న్యాయం చేయాలని కోరుతున్నారు... తప్పకుండా వారికి అండగా ఉంటామని తెలిపారు. ఆనాడు తెలంగాణ రాష్టం కోసం పార్లమెంట్ లో కాక స్ఫూర్తితోనే కోట్లాడామని తెలిపారు. సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

# ఆర్మీ గుప్పెట్లోకి నేపాల్ పాలన


- రాజ్యాంగాన్ని తిరగా రాయాలంటున్న జెన్ జడ్
- సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేసిన భారత్



**ఖాట్మండ్, సెప్టెంబర్ 10:** హిమాలయ హిందూ దేశం ఆర్మీ చేతుల్లోకి వెళ్లింది. ఆర్మీ కంట్రోల్ చేసేందుకు అధికారాన్ని తన చేతుల్లోకి తీసుకుంది. జెన్-జడ్ ఆగ్రహంతో అల్లకల్లోలమైన నేపాల్‌లో పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు ఆ దేశ ఆర్మీ రంగంలోకి దిగింది. కర్ఫ్యూ ప్రకటించింది. మరోవైపు, నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్నిరసనకారుల బృందంతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో యువ ఆందోళనకారులు తమ డిమాండ్లను వెల్లడించారు. రాజ్యాంగాన్ని తిరిగిరాయాలని డిమాండ్ చేశారు. ఈ యువతరంగం నేపాల్ పాలనలో సమూల మార్పులు ఆశిస్తోంది. దానికి తగ్గట్టుగా కొన్ని డిమాండ్లను ముందుంచింది. ఈ ఉద్యమం ఒక పార్టీ, ఒక వ్యక్తి కోసం కాదు. మొత్తం ఒక జనరేషన్, దేశ భవిష్యత్తు కోసం. కొత్త రాజకీయ వ్యవస్థ ఆధారంగానే శాంతి నెలకొంటుంది. అధ్యక్షుడు, నేపాల్ సైన్యం మా ప్రతిపాదనలను సానుకూలంగా అమలుచేస్తుందని భావిస్తున్నామని ఓ ప్రకటనలో వారు పేర్కొన్నారు. ప్రస్తుత రాజ్యాంగాన్ని తిరిగి రాయాలని, మూడు దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు సాగించిన అవినీతిపై దర్యాప్తు జరపాలని కోరుతున్నారు. అలాగే ఈ ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అమరులుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. నిరుద్యోగాన్ని పారదోలేందుకు, వలసలు అరికట్టేందుకు, సామాజిక అన్యాయాన్ని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. వీరి బృందం ఆర్మీ ప్రతినిధులతో కలిసి అధ్యక్షుడిని కలవనుంది. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోన్న భారత్.. సరిహద్దుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసింది. సామాజిక మాధ్యమాలపై నేపాల్ ప్రభుత్వం నిషేధం విధించడంతో ఒక్కసారిగా పెల్లుబికిన ఆందోళనల తీవ్రతకు కేపీ శర్మ ఓలీ ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. దాంతో తదుపరి ప్రభుత్వం ఏర్పాటయ్యేవరకు పరిస్థితులను చక్కదిద్దేందుకు ఆర్మీ బాధ్యతలు తీసుకుంది. ఈ క్రమంలో సైనికులు రాజధాని కాఠ్మాండూ వీధుల్లో పహారా కాస్తున్నారు. ప్రజలంతా ఇళ్లల్లోనే ఉండాలని కోరారు. నిరసనకారులు చర్చలకు రావాలని చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్డెల్ పిలుపునిచ్చారు. ఈ కర్ఫ్యూ వేళ.. విధ్వంసం, దోపిడీ, దాడులు వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నేపాల్ ను ఆనుకొని ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో మన దేశం భద్రతను పెంచింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సరిహద్దు జిల్లాల్లో మార్కెట్లు- మూగబోయాయి. తమ రోజువారీ జీవనానికి ఆటంకం ఏర్పడటంతో స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.


## నేపాల్‌లో చిక్కుకున్న భారత పర్యాటకులు

### పర్యాటకులను కూడా వదలని ఆందోళనకారులు



**ఖాట్మండ్, సెప్టెంబర్ 10:** నేపాల్‌లో జెన్-జడ్ నిరసనలు హింసాత్మక పరిస్థితులను సృష్టించాయి. ప్రభుత్వ, ప్రైవేటు- ఆస్తులకు ఆందోళనకారులు నిప్పటించారు. పొఖారా ప్రాంతంలో ఉన్న హోటల్‌పై వారు దాడికి దిగారు. దాంతో అందులో బస చేస్తోన్న భారత పర్యాటకురాలు ఉపాసన గిల్ తనకు సహాయం చేయాలంటూ భారత ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. దానికి సంబంధించిన వీడియో ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. ఉపాసన గిల్ వాలీబాల్ లీగ్ కోసం నేపాల్ వచ్చారు. నిరసనలతో పొఖారా ప్రాంతంలో ఉన్న హోటల్‌లో చిక్కుకుపోయాను. తొలుత నేను బస చేసిన హోటల్‌కు నిప్పంటించారు. నా వస్తువులన్నీ అందులోనే ఉండిపోయాయి. దాడి సమయంలో నేను స్పాలో ఉన్నాను. కొందరు నిరసనకారులు పెద్ద పెద్ద కర్రలతో నా వెనకే దూసుకొచ్చారని గిల్ వాపోయారు. వారినుంచి ఎలాగోలా ప్రాణాలు కాపాడుకున్న ఆమె.. సహాయం కోసం భారత ప్రభుత్వాన్ని అర్థించారు. ప్రస్తుతం పరిస్థితులు ఏమాత్రం బాగా లేవని, రోడ్డుపై ఎక్కడ చూసినా మంటలే కనిపిస్తున్నాయని వెల్లడించారు. వారు పర్యాటకులను కూడా వదలడం లేదు. ఎలాంటి ఆలోచన లేకుండా ప్రతిదీ తగలబెడుతున్నారు. పరిస్థితి ఎలా ఉంటుందో తెలియడం లేదు. నాతోపాటు- చాలామంది సహాయం కోసం ఎదురుచూస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఇక ఇప్పటికే నేపాల్ లో ఉన్న భారతీయులను స్వదేశానికి రప్పించేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అక్కడి రాయబార కార్యాలయం హెల్ప్‌లైన్ నంబర్లను వెల్లడించింది. అలాగే పరిస్థితులు చక్కబడేవరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించింది. ప్రస్తుతం ఉన్నచోటే ఉండాలని, వీధుల్లోకి రావొద్దని హెచ్చరించింది. ఎప్పటికప్పుడు స్థానిక యంత్రాంగం ఇచ్చే సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని కోరింది. నేపాల్ సరిహద్దుల్లో ఉన్న ఉత్తర్‌ప్రదేశ్‌లోని సొనౌలీ ప్రాంతం మీదుగా భారతీయ పర్యాటకులు తిరిగి స్వదేశానికి వస్తున్నారు. అక్కడ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో వారంతా తమ పర్యటనను అర్ధంతరంగా ముగించుకొన్నారు. ఇదిలాఉంటే.. చర్చల ద్వారా శాంతియుత పరిష్కారానికి కృషి చేయాలని అధ్యక్షుడు, ఆర్మీ నిరసనకారులను కోరింది. ప్రస్తుతం అక్కడ ఆర్మీ కర్ఫ్యూ ప్రకటించింది. నేపాల్ వెంబడి ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో భారత్ భద్రతను కట్టుదిట్టం చేసింది.

## సంపాదకీయం




# లొట్టపీసు కేసులపై ముందుకెళ్లేదెలా?

రాజకీయ అవినీతిపై ఎవరు చర్యలు తీసుకోవాలి.. ఎక్కడ దీనికి అంతం పలకాలి. దేశంలో అవినీతి రాజ్యేలుతోంది. పక్కదేశాల్లో ప్రజల తిరుగుబాటు చూశాక పాలకులు కళ్లు తెరవాలి. మనకేం కాదులే అనుకుంటే కుదరదు. ప్రజాగ్రహం కట్టలు తెంచుకునే వరకు చూడకుండా జాగ్రత్త పడాలి. అధికారంలోకి రాగానే అక్రమంగా సంపాదించడం, అధికారం పోగానే లొట్టపీసు కేసుఅంటూ ఎగతాళి చేయడం అలవాటుగా మారింది. ఎపిలో జగన్, తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం అవినీతి కట్టలు తెంచుకుంది. ఇలాం టి అవినీతి కేసులను త్వరగా విచారణ చేయడం ఇప్పుడున్న కోర్టుల పరిధి చాలదు. ఇ లాంటి కేసుల్లో సకాలంలో విచారించి శిక్షలు పడేలా చేయాలి. కాళేశ్వరంలో రెండేళ్లుగా విచారణ సాగించి ఇప్పుడు సిబిఐకి అప్పగించారు. అలాగే ఈ ఫార్ములా కేసులో ఎసిబి ఇప్పుడు నివేదిక ఇచ్చింది. ఇవన్నీ చూస్తుంటే సత్వరంగా విచారణ చేసి శిక్షలు పడే దాఖలాలు కనిపించడం లేదు. తప్పు చేసి, అక్రమంగా డబ్బులు సంపాదించిన రాజకీయ నేతల్లో అందుకే ధీమా కనిపిస్తోంది. తమజీవిత కాలంలో విచారణలు జరిగి శిక్షలు పడవన్న ధీమాలో ఉన్నారు. అందుకే పరస్పర విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. లొట్ట పీసు కేసు అంటూ ఎగతాళి చేస్తున్నారు. ఈ ఫార్ములాలో అడ్డంగా దొరికిన కెటిఆర్ వ్యా ఖ్యలు చూస్తే ఎవరికైనా ఒళ్లు మండుతుంది. క్విడ్‌ప్రోకో జరిగినట్లు స్పష్టంగా కనిపి స్తున్నా.. లొట్టపీసు కేసంటూ ముందునుంచీ ఎదురుదాడి చేస్తున్నారు. ప్రజలు కూడా పెద్దగా రాజకీయనేతల అవినీతిపై చర్చించడం లేదు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో గత పాలకుల అవినీతి తారాస్థాయికి చేరింది. అలాగే రాష్ట్రాలను అప్పుల్లో ముంచారు. తాజాగా ఆర్థిక సంఘం ముందు తెలంగాణ ప్రభుత్వం కూడా అప్పుల గురించి ప్రస్తావించింది. కెసిఆర్, జగన్ పాలనలో అవినీతితో పాటు రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకు పోయాయి. విభజన కారణంగా ఈ రెండు కుటుంబాలు బాగా సంపాదించుకున్నాయని అక్కడ చంద్రబాబు..ఇక్కడ రేవంత్ రెడ్డిలు పదేపదే ఆరోపిస్తున్నారు. అవినీతి కారణంగా విభజిత రాష్ట్రాల్లో అభివృద్ధి పక్కకు పోయింది. అభివృద్ధి పేరుతో అప్పులు మిగిలాయి. అప్పులను రీ స్ట్రక్చర్ చేయాలని కేంద్రం ముందు దేబురిస్తున్నారు. విభజన కారణంగా ప్రజలకు మిగిలింది అప్పులే. ఇలా నేతలు ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు అప్పులు చేసి, రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా..కేంద్రం ప్రేక్షక పాత్ర పోషిస్తోంది. రాష్ట్రాలు చేసే అప్పులపై లేదా కేంద్రం చేసే అప్పులపై ఎక్కడా చెక్ లేకుండా పోయింది. అలాగే రాజకీయ నేతల అవినీతిపైనా కోర్టుల్లో కేసులు తేలడం లేదు. దీనిని నివారించి,రాజకీయాల్లో పారదర్శకతను, జవాబుదారీ తనాన్ని తీసుకుని రావాలని లోక్‌పాల్ అవసరం ఉందని గతంలోనే సామాజికవేత్త అన్నా హజారే పోరాటం చేసినా లాభం లేకుండా పోయింది. అన్నా ఉద్యమాన్ని హైజాక్ చేసి, ఆప్ పార్టీని పెట్టి అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ ఇప్పుడు అవినీతి కేసులో ఇరుక్కుని జైలుజీవితం గడిపారు. అధికారం పోగట్టుకున్నారు. కాంగ్రెస్ అవినీతిని ప్రశ్నించిన కేజ్రీవాల్ ఇప్పుడు కాంగ్రెస్‌తో అంటకాగుతున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు జగన్, కెసిఆర్ అవినీతి అక్రమాలపై ఎవరు చర్యలు తీసుకోవాలి. ఎవరు కేసులు పెట్టాలన్నదే ప్రశ్న. గతంలో పదేపదే కెసిఆర్ అవినీతి గురించి మాట్లాడిన ప్రధాని మోడీ,అమిత్ షా ఇప్పుడు చప్పుడు చేయడం లేదు. ఇప్పుడు అన్నాహజారే లాగా ఎవరో ఒకరు ముందుకు రావాల్సి ఉంది. నేపాల్ హింసాత్మక ఘటనలు చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. అదో చిన్నదేశమని ఊరుకోవడానికి లేదు. ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచఉకోకుండా పాలకులు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి. అప్పులతో ప్రజలను మోసం చేస్తూ, ఉచిత పథకాలతో ఊరేగడం సరికాదు. ఎందుకంటే రాజకీయ నేతలు అధికారం కోసం ఉచిత తాయిలాలు ప్రకటించి అమలు చేయడంతో రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి. ఇది ఒక్క తెలుగు రాష్ట్రాల సమస్యే కాదు. దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. ప్రతి రాష్ట్రంలోనూ ఇదే కనిపిస్తోంది. తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవించాల్సిందే. గతంలో కొన్ని కేసుల్లో ఉన్న జగన్ జైలుకు వెళ్లి వచ్చాక.. బెయిల్‌పై ఉంటూ సిఎంగా అధికారంలో ఉన్నారు. రాజకీయ నాయకులు తాము చేసే అక్రమాలపై సులువుగా తప్పించుకుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కేసునే తీసుకుంటే ఎన్నో ఏళ్లుగా ఇది నానుతోంది. కేసుల్లో బెయిల్‌పై ఉన్న వ్యక్తి సిఎం పోస్టుకు తగునా అన్నది కూడా చూడాలి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ ఉదంతం, కాళేశ్వరం అవినీతి, విద్యుత్ పేరుతో లెక్కకు అందని అప్పులు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పేరుతో వేలకోట్లు ఊడ్చేశారు. చేపలు, గొర్రెల పంపకంతో కోట్లు మింగారు. తెలంగాణ ఉద్యమం పేరు చెప్పి తెలంగాణలో అధికారం లోకి వచ్చిన మహానుభావులు ఇప్పుడు ఈ అవినీతిపై మాట్లాడం లేదు. కేంద్రంలో పదవులు పొందిన ఇద్దరు మంత్రులు కూడా మాట్లాడడం లేదు. ఇలా నేరాలు చేసే వారంతా మన పాలకులు అవుతూ పోతుంటే ప్రజాస్వామ్యంలో నేర సామ్రాజ్యం రాజ్యమేలుతుంది. దీనికితోడు ఎపిలో అరాచకం, అక్రమాలు రాజ్యమేలాయి. కక్షపూరి రాజకీయాలు రాజ్యమేలుతున్న కాలమిది. హుందా రాజకీయాలను పక్కన పెట్టారు. రాజకీయ నేతలు అవినీతికి పాల్పడితే తాటతీయాల్సిందే. జగన్ పాలనలో జరిగిన ఇసుక, మైనింగ్ మాఫియాలనపైనా చర్యలు తీసుకోవాలి. ఎపి కావచ్చు..తెలంగాణ కావచ్చు... అవినీతి కేసుల్లో ఎవరు ఉన్నా నిగ్గు తేల్చాల్సిందే. ఇలాంటి సదర్భాల్లో కేంద్రంలో ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. పాలకులు ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా విచారణ జరపాల్సిందే. లోక్‌పాల్ బిల్లు తెస్తే తప్ప రాజకీయ నాయకుల ఆటలు కట్టించలేం. రాజకీయ అవినీతిపై ప్రత్యేక కోర్టులు ఉండాలి. రాజకీయ అవినీతిని అరికడితే తప్ప మనదేశం దరిద్రం తీరదు. చంద్రబాబు కావచ్చు.. జగన్ కావచ్చు..కెసిఆర్ కావచ్చు..అవినీతి ఎవరిదైనా సత్వర విచారణ చేయించి బొక్కలో తోయాల్సిందే. పాలకులన్న వారు నిజాయితీగా ఉండేలా మన చట్టాలు ఉండాలి. అక్రమ సంపాదనలపై నిఘా కన్ను వేయాలి. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావాలన్న అన్నా హజారే డిమాండ్‌ను ప్రధాని మోడీ పక్కన పెట్టారు. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడంతో పాటు రాజకీయ నేతల అవినీతి కేసుల్లో త్వరగా విచారణ జరిపి, తీర్పులు వచ్చేలా ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసుకోవాలి. ఏడాదిలోగా ఎలాంటి కేసుకైనా విచారణ ముగించి తీర్పు వచ్చేలా వ్యవస్థలను బలోపేతం చేయాలి. కఠిన శిక్షలు అమలు చేయాలి. చైనాలోలాగా కఠిన శిక్షలు వేస్తూ పోతే తప్ప రాకీయ అవినీతికి చరమగీతం పాడలేం. కవిత లిక్కర్ స్కామ్ తీసుకుంటే ఇడి,సిబిఐ అధికారులు కేసు నిగ్గు తేల్చలేదు. రాజీకయ పార్టీల నేతలంతా ఒకే తాను ముక్కలు కావడంతో లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడం లేదు. అది వస్తే తప్ప రాజకీయ అవినీతికి కళ్లెం పడదు.

## నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ వాసులకు అండ

### తెలంగాణ భవన్‌లో హెల్ప్‌లైన్ ఏర్పాటు




**హైదరాబాద్, సెప్టెంబర్ 10:** నేపాల్‌లో అల్లర్లు, రాజకీయ అస్థిరత నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం అక్కడి పౌరులకు అండగా నిలిచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఒక ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ పౌరులకు, వారి కుటుంబ సభ్యులకు సహాయం అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతానికి, ఏ తెలంగాణ పౌరుడికి గానీ గాయాలు లేదా అదృశ్యమైనట్లు ఎలాంటి నివేదికలు అందలేదు.అయినప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ, అలాగే కాఠ్మండులోని భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసుకుంటూ, అక్కడ ఉన్న తమ పౌరుల భద్రతను, అలాగే వారిని సురక్షితంగా వెనక్కి రప్పించే ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది.సహాయం కోసం తెలంగాణ పౌరులు ఈ క్రింది అధికారులను సంప్రదించవచ్చని సూచించింది. ప్రైవేట్ సెక్రటరీ, రెసిడెంట్ కమిషనర్ లైజన్ హెడ్ వందన. ఫోన్: 91 9871999044. లైజన్ ఆఫీసర్ జి. రక్షిత్ నాయక్ ఫోన్: 91 9643723157. పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ చక్రవర్తి.. ఫోన్: 91 9949351270. పౌరులందరూ అధికారిక ప్రకటనలను మాత్రమే అనుసరించాలని, ధృవీకరించని సమాచారాన్ని నమ్మవద్దని, ఇతరులకు పంపవద్దని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో తన ప్రజల భద్రత, సంక్షేమం పట్ల తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సందర్భంగా పేర్కొంది.

## మెల్లగా స్వరం మారుస్తున్న ట్రంప్

### భారత్‌తో సుంకాలపై చర్చిస్తామని సూచన

**వాషింగ్టన్, సెప్టెంబర్ 10:** సుంకాలకు సంబంధించి ఇటీవలి వరకు భారత్‌పై ఘాటు- వ్యాఖ్యలు చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం రోజురోజుకు మారుతోంది. ఆయన మళ్లీ భారత్‌కు చేరువ కావాలని తపిస్తున్నారు. తాజాగా తన సోషల్ మీడియా 'ట్రూత్' వేదికగా మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా, భారత్ మధ్య వాణిజ్య అడ్డంకులను పరిష్కరించడానికి తన పరిపాలన విభాగం ఇండియాతో చర్చలు కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ఈ అంశంపై తన మిత్రుడైన భారత ప్రధాని మోదీతో వచ్చే కొన్ని వారాల్లోనే మాట్లాడేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు- తెలిపారు. ఈ చర్చలు రెండు గొప్పదేశాలకు మంచి ఫలితాలు ఇస్తాయని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. రష్యా నుంచి అధికస్థాయిలో భారత్ చమురును దిగుమతి చేసుకొని విదేశాలకు అమ్ముతూ ఇటీవలి వరకు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సుకు ఇటీ-వల హాజరైన ప్రధాని మోదీ అక్కడ చైనా అధ్యక్షుడు అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ద్వైపాక్షిక భేటీలు నిర్వహించారు. ఈ భేటీ- అనంతరం చైనా చీకటి వలయంలో భారత్ చిక్కుకున్నట్లు ట్రంప్ విమర్శలు గుప్పించారు. అనంతరం కొన్ని గంటల్లోనే తన స్వరం మార్చారు. భారత్, అమెరికా మధ్య బంధం చాలా ప్రత్యేకమైందని పేర్కొన్నారు. దాని గురించి ఆందోళన చెందనక్కర్లేదని తెలిపారు. ప్రధాని మోదీని ప్రశంసలతో ముంచెత్తారు. మోదీ గొప్ప ప్రధానమంత్రి అని కొనియాడారు. మోదీకి తానెప్పుడూ స్నేహితుడినన్నారు.

## నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ చైర్మన్‌గా తెలుగు తేజం ఇంజేటి శ్రీనివాస్



**ఢిల్లీ, సెప్టెంబర్ 10 :** ఒడిశా కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి, ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్స్ అథారిటీ (ఐఎఫ్ఎస్సీఏ) మాజీ వ్యవస్థాపక చైర్మన్ ఇంజేటి శ్రీనివాస్.. నేషనల్ స్టాక్ ఎక్ఛ్సేంజ్ (ఎన్ఎస్ఈ) చైర్మన్ గా నియమితులయ్యారు. మంగళవారం నుంచే ఈ నియామకం అమలు లోకి వచ్చింది. రెండేళ్లుగా ఎన్ఎస్ఈకి సారథి లేరు.. తొలి పబ్లిక్ ఇష్యూకి (ఐపీఓ) ఎక్స్ఛేంజీ సిద్ధం అవుతున్న సమయంలో తెలుగు మూలాలున్న శ్రీనివాస్ నియామకం జరిగింది. ఆయన ఇటీవల ఎన్ఎస్ఈలో పబ్లిక్ ఇంటరెస్ట్ డైరెక్టర్గా చేరారు. గతంలో ఆయన కార్పొరేట్ వ్యవహారాల శాఖ కార్యదర్శిగా కూడా పని చేశారు. కార్పొరేట్, ఆర్థిక నియంత్రణలు, పారిశ్రామిక ప్రోత్సాహం, కార్పొరేట్, దివాలా చట్టం, కాంపిటీషన్ చట్టం, చార్టెడ్ అకౌంటెన్సీ, కాస్ట్ అకౌంటెన్సీ వంటి భిన్న రంగాల్లో ఆయనకు నాలుగు దశాబ్దాలకు పైబడిన అనుభవం ఉంది. ఢిల్లీ లోని శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ నుంచి బీఏ (హానర్స్) పూర్తి చేసిన శ్రీనివాస్ 1983లో ఒడిశా కేడర్ అధికారిగా తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు.

## బంగారం ధరలు మరింత పైపైకి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10:** బంగారం కొనాలనుకునే వారికి వరుసగా షాక్ తగులుతోంది. బంగారం ధర ఆల్-టైమ్ గరిష్టానికి చేరింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో బుధవారం 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 10, 300కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 01, 100కి చేరింది ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు- 10 గ్రాములకు రూ. 1, 10, 450కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 01, 260కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 10, 300కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు- రూ. 1, 01, 100కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే కేజీకి వంద రూపాయల మేర పెరిగాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లలో స్వల్ప మార్పులు ఉన్నా పెద్దగా తేడాలేదని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
11 సెప్టెంబర్ 2025
కరీంనగర్


# ఈ పండ్లను మీరెప్పుడైనా తిన్నారా?

## వీటి లాభాలు తెలిస్తే వెంటనే తినడం ప్రారంభిస్తారు..!

**ఆరోగ్యంగా ఉండడం కోసం రోజువారి ఆహారంలో పండ్లను తినాలని వైద్యులు, పోషకాహార నిపుణులు సూచిస్తుంటారు. అందులో భాగంగానే చాలా మంది తమకు అందుబాటులో ఉన్న పండ్లను తింటుంటారు. అయితే కొన్ని రకాల పండ్లు మనకు ఏడాది పొడవునా అందుబాటులోనే ఉన్నా ఆ పండ్లను చాలా మంది సరిగ్గా పట్టించుకోరు. అలాంటి పండ్లలో పీచ్ పండ్లు కూడా ఒకటి. ఎరుపు, నారింజ రంగు మిక్స్ చేసిన కలర్‌లో ఉండే ఈ పండ్లు మనకు పండ్లు దుకాణాలు, సూపర్ మార్కెట్లలో లభిస్తాయి. ఈ పండ్లు మనకు ఏడాది పొడవునా అందుబాటులో ఉంటాయి. వీటిని చాలా మంది చూసే ఉంటారు. కానీ వీటి గురించి పెద్దగా పట్టించుకోరు. అయితే వాస్తవంగా చెప్పాలంటే పీచ్ పండ్లు మనకు ఎన్నో అద్భుతమైన లాభాలను అందిస్తాయి. ఈ పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.**



**విటమిన్ ఎ, సి అధికం..**

పీచ్ పండ్లలో విటమిన్ సి, ఎ అధికంగా ఉంటాయి. విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ మాదిరిగా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. విటమిన్ ఎ వల్ల కంటి చూపు మెరుగు పడుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పండ్లలో అధికంగా ఉండే పొటాషియం బీపీని నియంత్రిస్తుంది. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. పీచ్ పండ్లలో ఉండే ఐరన్ రక్తం వృద్ధి చెందేలా చేస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. ఒక మీడియం సైజ్ పీచ్ పండులో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. ఈ పండ్లను తినడం వల్ల పొట్ట నిండుగా ఉన్న భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

**కంటి ఆరోగ్యానికి..**

పీచ్ పండ్లలో బీటా కెరోటిన్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఎ గా మార్పు చెందుతుంది. దీని వల్ల కళ్లు సురక్షితంగా ఉంటాయి. రేచీకటి రాకుండా అడ్డుకోవచ్చు. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. వృద్ధాప్యంలోనూ కళ్లు ఆరోగ్యంటా ఉంటాయి. పీచ్ పండ్లలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక ఇవి చర్మాన్ని సురక్షితంగా ఉంచుతాయి. విటమిన్ సి వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మానికి సాగే గుణాన్ని అందిస్తుంది. అతినీలలోహిత కిరణాల బారి నుంచి చర్మాన్ని రక్షిస్తుంది. కాలుష్యం వల్ల దెబ్బ తిన్న చర్మ కణాలకు మరమ్మత్తులు చేస్తుంది. దీంతో చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు తొలగిపోతాయి.

**బరువు తగ్గేందుకు..**

పీచ్ పండ్లలో క్యాలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ పండ్లలో నీరు అధికంగా ఉంటుంది. కనుక బరువు తగ్గాలనుకుంటున్న వారు ఈ పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది. పీచ్ పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో సోడియం స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. దీని వల్ల కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే హైబీపీ ఉన్నవారికి మేలు జరుగుతుంది. పీచ్ పండ్లలో ఫినోలిక్ సమ్మేళనాలు. అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

ఇలా పీచ్ పండ్లను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



# ప్లాస్టిక్ దాడి తప్పించుకుందాం!

మీరు రోజూ ప్లాస్టిక్ తింటున్నారా? అదేంది.. మేమెందుకు తింటాం అంటారా? అయితే ఈ కింది వస్తువులు మీ వంటింట్లో ఉన్నాయంటే, మీరు కచ్చితంగా ప్లాస్టిక్ తింటున్నట్లే. మరి ఇప్పటికైనా అవేంటో తెలుసుకుని, వాటికి దూరంగా ఉండటం మంచిది.

**ప్లాస్టిక్ పాత్రలు**

చాలామంది తమకు తెలియకుండానే రోజువారీగా వంటగదుల్లో ఎన్నో ప్లాస్టిక్ పాత్రలు ఉపయోగిస్తున్నారు. స్పాటులా, టాంగ్స్, లాడల్స్ పేర్లతో రకరకాల ప్లాస్టిక్ చెంచాలతో వంటలు చేస్తున్నారు. కానీ ఇవన్నీ ఆరోగ్యానికి హానికరం. ముఖ్యంగా నల్లటి ప్లాస్టిక్ పాత్రలు మరింత హాని చేస్తాయంటున్నారు నిపుణులు. వీటిని ఎలక్ట్రానిక్ వేస్ట్ నుంచి తయారు చేస్తారట. వంట చేసేటప్పుడు వీటిని వినియోగిస్తే విషపూరితమైన మైక్రోప్లాస్టిక్స్ విడుదలవుతాయి. దానివల్ల హార్మోన్ల అసమానతలు ఏర్పడతాయి. అలాగే క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది. వీటికి ప్రత్యామ్నాయంగా చెక్క, స్టీల్ లేదా నాణ్యమైన సిలికాన్ చెంచాలు వాడొచ్చు. కొన్నేళ్లుగా కత్తిపీట వాడకం పూర్తిగా తగ్గిపోయింది. ఎక్కువమంది ప్లాస్టిక్ కట్టింగ్ బోర్డులను తీసుకొచ్చి, వాటిపైనే కూరగాయలు, పండ్లు కోస్తున్నారు. అయితే తాజా అధ్యయనం ప్రకారం ప్లాస్టిక్ బోర్డుపై కోసే ప్రతిసారి 1,100 మైక్రోప్లాస్టిక్ పదార్థాలు ఆహారంలో కలుస్తాయట. దీనివల్ల కలిగే హాని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు కదా! ఈ ముప్పు తప్పాలంటే%ొా% స్టీల్, ఉడెన్ కటింగ్ బోర్డులు వాడటం మంచిది. వీటిని కూడా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి. తడి పూర్తిగా ఆరిపోయేలా ఎండకు ఉంచాలి. తక్కువ ధరలో లభిస్తాయనీ, పదార్థం మాడకుండా ఉంటుందనీ చాలామంది నాన్ స్టిక్ పాత్రలను వంటింట్లో వాడుతున్నారు. అయితే వీటిని బాగా వేడి చేసినప్పుడు, అందులోంచి ఆహారంలోకి హానికర రసాయనాలు విడుదలవుతాయి. కాబట్టి స్టెయిన్ లెస్ స్టీల్, ఇనుము, మట్టి పాత్రల్లో వంట చేసుకోవడం మంచిది. ఈ మధ్య స్కూల్ లేదా కాలేజీకి వెళ్లే పిల్లలకు ప్లాస్టిక్ బాక్సుల్లోనే తల్లిదండ్రులు భోజనం కట్టి పంపిస్తున్నారు. అలాగే చపాతీలు లాంటి వాటిని ప్లాస్టిక్ కవర్లలో చుట్టేస్తున్నారు. ఇవి మైక్రో ప్లాస్టిక్స్, రసాయనాలను విడుదల చేసి ఆహారాన్ని కలుషితం చేస్తాయి. ప్లాస్టిక్ డబ్బాలకు చరమగీతం పాడండి. పిల్లలకు స్టీలు, గాజు బాక్సుల్లో భోజనం పెట్టడం మంచిది.



# ఆ కొబ్బరి నీళ్లు ప్రమాదమే!

ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యకరమైన పానీయంగా ప్రజాదారణ పొందిన కొబ్బరి నీళ్లు మనకు ఎన్నో రకాలుగా మేలు చేస్తాయని తెలిసిందే! కానీ, కొన్నిసార్లు అవే కొబ్బరినీళ్లు కీడునూ తలపెడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. 2021లో డెన్మార్క్‌కు చెందిన 69 ఏళ్ల వ్యక్తి.. పైకి తాజాగా కనిపించే కొబ్బరి నీళ్లు తాగాడు. అప్పటిదాకా ఆరోగ్యకరంగా కనిపించిన వ్యక్తి కొద్ది సమయంలోనే తీవ్రమైన అనారోగ్యానికి గురయ్యాడట. తాను తాగిన కొబ్బరి నీళ్లలో 3-నైట్రోప్రొపియోనిక్ యాసిడ్ అనే ప్రాణాంతక టాక్సిన్ ఉత్పత్తై కొద్ది గంటల్లోనే అతనికి వికారం, వాంతులతో పాటు శరీరమంతా చెమటలు పట్టడం మొదలయ్యాయి.

మల్టీ ఆర్గాన్స్ పాడైపోయి చివరకు ఆ వ్యక్తి ప్రాణాలే కోల్పోయాడు. కొబ్బరి నీళ్లలో ఎలక్ట్రోలైట్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. అయితే, అన్ని కొబ్బరి బోండాలూ సురక్షితం కాదన్న విషయం గుర్తించాలి. వెచ్చదనం, తేమతో కూడిన పరిస్థితుల్లో కొబ్బరిబొండాలను నిల్వ చేసినప్పుడు టెంకపై ఉండే చిన్న పగుళ్లద్వారా శిలీంద్రాలు కాయలోకి చొచ్చుకుపోతాయట. అయితే, పైకి మాత్రం ఆ బోండం తాజాగానే కనిపిస్తుంటుంది. లోపల మాత్రం విషపదార్థాలు ఉత్పత్తవుతాయి. ఇలాంటి బోండాల్లోని నీళ్లు నాడీ వ్యవస్థ, మెదడు, ముఖ్య అవయవాలను తీవ్రంగా దెబ్బతీస్తాయని పరిశోధకులు చెబుతున్నారు.

# మేక నల్లాను తినడం వల్ల ఇన్ని లాభాలు ఉన్నాయా..? తెలిస్తే ఆశ్చర్యపోతారు..!



మటన్‌ను తినే చాలా మంది వాటికి చెందిన ఇతర భాగాలను కూడా ఎంతో ఇష్టంగా తింటుంటారు. భేజా, పాయా, బోటి, తలకాయ.. లాంటి వాటిని మటన్ ప్రియులు ఎక్కువగా తింటుంటారు. అయితే మేకకు చెందిన ఇంకో భాగం కూడా ఒకటి ఉంది. అదే నల్లా. దీన్ని కూడా చాలా మంది ఎంతో ఇష్టంగా తింటారు. నల్లాను వేపుడుగా చేసి తింటే ఎంతో రుచిగా ఉంటుంది. మన దేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పలు దేశాలకు చెందిన ప్రజలు కూడా మేక నల్లాను తింటుంటారు. ఇందులో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. నల్లాలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. దీన్ని శరీరం సులభంగా శోషించుకుంటుంది కూడా. కనుక రక్తం తక్కువగా ఉన్నవారు నల్లాను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. రక్తహీనత తగ్గుతుంది. ఐరన్ లోపం సమస్య పరిష్కరించబడుతుంది. నీరసం, అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తగ్గిపోతాయి.

**విటమిన్ బి12 అధికం..**

నల్లాలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. అందువల్ల దీన్ని తింటే కండరాలకు మరమ్మత్తులు జరుగుతాయి. కణజాలం వృద్ధి చెందుతుంది. హార్మోన్ల ఉత్పత్తి పెరుగుతుంది. హార్మోన్ల సమస్యలు తగ్గిపోతాయి. శరీర జీవక్రియలు సక్రమంగా నిర్వర్తించబడతాయి. నల్లాలో విటమిన్ బి12 అధికంగా ఉంటుంది. సాధారణంగా విటమిన్ బి12 జంతు సంబంధ పదార్థాల ద్వారా మనకు అధికంగా లభిస్తుంది. కనుక నల్లాను తింటుంటే ఈ విటమిన్ ను అధికంగా పొందవచ్చు. ఇది నాడీ మండల వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి దోహదం చేస్తుంది. చాలా మందికి విటమిన్ బి12 లోపం ఉంటుంది. వారు నాన్ వెజ్‌ను తింటే గనక నల్లాను తింటే ఎంతో మేలు జరుగుతుంది. దీంతో విటమిన్ బి12 లోపం నుంచి బయట పడవచ్చు.

**ఎముకల ఆరోగ్యానికి..**

నల్లాను తినడం వల్ల జింక్ అధిక మొత్తంలో లభిస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. సీజనల్ వ్యాధులకు చెక్ పెడుతుంది. దగ్గు, జలుబు వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. నల్లాలో ఉండే సెలీనియం ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. షుగర్ లెవల్స్‌ను నియంత్రిస్తుంది. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. నల్లాను తినడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. దీంతో ఉత్సాహంగా మారుతారు. చురుగ్గా ఉంటారు. శారీరక శ్రమ, వ్యాయామం చేసే వారికి నల్లా ఎంతో మేలు చేస్తుంది. నల్లాను తినడం వల్ల ఇలా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అయితే నల్లా ఆరోగ్యకరమే అయినప్పటికీ దీన్ని తినే విషయంలో ముందుగా పలు విషయాలను తెలుసుకోవాల్సి ఉంటుంది.

**జాగ్రత్తలు తప్పనిసరి..**

నల్లా మనకు అన్ని చోట్ల శుభ్రమైంది లభించదు. కొందరు మటన్ వ్యాపారులు శుభ్రత లేని చోట నల్లాను పట్టి తెచ్చి విక్రయిస్తారు. అలాంటి నల్లాలో బ్యాక్టీరియా, వైరస్, ఇతర క్రిములు ఉండే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అలాంటి నల్లాను తింటే ఫుడ్ పాయిజనింగ్ జరిగే ప్రమాదం ఉంటుంది. ఇది తీవ్రమైన ఇన్‌ఫెక్షన్‌కు సైతం దారి తీస్తుంది. కనుక నల్లాను తెచ్చుకునేటప్పుడు అది శుభ్రంగా ఉందా లేదా అన్న విషయాన్ని తెలుసుకున్నాకే తెచ్చుకోవాలి. లేదంటే అనారోగ్యాల బారిన పడతారు. నల్లాలో ఐరన్ అధికంగా ఉంటుంది కనుక ఐరన్ ట్యాబ్లెట్లు వాడేవారు దీన్ని తినకూడదు. తింటే శరీరంలో ఐరన్ అధికంగా పేరుకుపోతుంది. ఇది లివర్, గుండె, క్లోమం వంటి భాగాల్లో నిల్వ అవుతుంది. అనంతరం ఆయా అవయవాలకు నష్టం జరుగుతుంది. నల్లాను తెచ్చుకున్న తరువాత దాన్ని బాగా కడిగి శుభ్రం చేయాలి. అనంతరం దాన్ని బాగా ఉడికించాలి. దీంతో అందులో ఏమైనా క్రిములు ఉంటే నశిస్తాయి. నల్లాను తినడం ఆరోగ్యకరమే అయినా దీన్ని ఒక కప్పు మోతాదుకు మించి తినకూడదు. ఇలా జాగ్రత్తలను పాటిస్తూ దీన్ని తింటే లాభాలను పొందవచ్చు.



# డీఎన్‌ఏను మార్చేసే గోళ్ల రంగు!

గోరు చుట్టుపై రోకలి పోటు సామెత వినే ఉంటారు. అలాంటిదేనట గోళ్లకు వేసే నెయిల్ పాలిష్. గోళ్లరంగుతో ప్రమాదకరమైన ముప్పును కొని తెచ్చుకోవద్దని ఐరోపా దేశాలు ప్రజలకు సూచిస్తున్నాయి. అంతేకాదు హానికారక నెయిల్ పాలిష్‌లను నిషేధించాయి కూడా! ఈ నెల నుంచే ఐరోపాలోని అన్ని దేశాల్లో ట్రైఫినైల్ ఫాస్ఫైన్ ఆక్సైడ్ (టీపీవో) ఉపయోగించి తయారు చేసిన నెయిల్ పాలిష్‌లను వాడొద్దని ప్రజలకు సూచిస్తూ, నిషేధించింది. టీపీవో రసాయనం వల్ల నెయిల్ పాలిష్ మరింత కాంతివంతంగా మెరిసిపోతుంది. ఇది వేసుకున్నప్పుడు గోళ్లు మరింత ముచ్చటగా కనిపిస్తాయి. ఈ కెమికల్ ప్రాణాంతకమైందని ఇటీవల గుర్తించడమే ఈ నిషేధానికి కారణం. కణంలోని డీఎన్ఏలో శాశ్వతమైన మార్పులకు కారకంగా (మ్యూటాజెనిక్‌గా) ఈ టీపీవో పనిచేస్తుందని గుర్తించారట శాస్త్రవేత్తలు.

డీఎన్ఏ, కణం, అవయవాల్లో మార్పులకు కారణమయ్యే టీపీవోను కార్సినోజెనిక్ (క్యాన్సర్ కారకం)గా నిర్ధారించారు. ఇలాంటి నెయిల్ పాలిష్ వేసుకోవడం వల్ల క్యాన్సర్ ఒక్కటే కాదు, సంతాన సమస్యలు, చర్మ రోగాలు వస్తాయని గుర్తించారు. టీపీవో ఉన్న ఇతర సౌందర్య సాధనాలకు కూడా ఈ నిషేధం వర్తిస్తుందని యురోపియన్ దేశాలు తేల్చాయి. సెలూన్లు, బ్యూటీపార్లర్లు, కాస్మెటిక్ తయారీదారులు అత్యంత ప్రమాదకరమైన టీపీవో రసాయనానికి బదులుగా బెంజోయల్ పెరాక్సైడ్ (బీపీవో) లేదా తక్కువ ప్రమాదకరమైన రసాయనాలను ఉపయోగించాలని సూచిస్తున్నాయి. ఇది ఐరోపా ప్రజలకే వర్తించే చట్టమే అయినప్పటికీ ప్రపంచంలోని ప్రజలందరూ గుర్తించాల్సిన హెచ్చరిక, ఆరోగ్య సూచన. అందం కన్నా అందమైన జీవితమే ముఖ్యం అనుకుని జెల్ నెయిల్ పాలిష్ కొనేటప్పుడు అందులోని రసాయనాలను శ్రద్ధగా చదివి కొనాలని నిపుణుల మాట.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
6 కరీంనగర్ గురువారం 11 సెప్టెంబర్ 2025

# మహిళ చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

## - పటాన్ చెరులో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

## - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**నేటి సాక్షి, పటాన్‌చెరు:** గడిలపై గళమెత్తి, తెలంగాణలో భూ పోరాటానికి నాంది పలికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని, పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక భూ మిక పోషించి మహిళా చైతన్యానికి స్ఫూర్తిగా నిలిచిన చాకలి ఐలమ్మ పేరును హైదరాబాదు లోని మహిళా విశ్వవి ద్యాలయానికి నామకరణం చేశారని గుర్తు చేశారు. వారి వారసులకు సైతం సముచిత గౌరవం కల్పించారని పేర్కొ న్నారు. జాతీయ రహదారి విస్తరణ పనుల అనంతరం ప టాన్చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై అతి త్వరలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నట్లు తెలిపారు. అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకటేష్, శంకర్, రజక సంఘం అధ్యక్షుడు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# వంటేరును పరామర్శించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**నేటి సాక్షి, గజ్వేల్:** బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి ఇటీవలే మృతి చెందిన విషయం తెలుసుకొని జగదేపూర్ మండలంలోని దౌలాపూర్ గ్రామంలో వంటేరు వజ్రమ్మ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి , మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ భాస్కర్ బిజెపి నాయకులు ఏర్పుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# ప్రజాసేవే నా జీవన లక్ష్యం

## - చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**నేటి సాక్షి, పటాన్‌చెరు:** ప్రజల సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం తన జన్మదినాన్ని పురస్కరించుకొని ఉమ్మడి జిన్నారం మండలంలోని ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితులు ఘనంగా పూజలు జరిపి గోవర్ధన్ రెడ్డికి ఆశీర్వచనాలు అందించగా, ఆలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో సందడిగా మారింది. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలతో మమేకమై పనిచేయడం ద్వారానే నిజమైన నాయకత్వం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం, ఎల్లప్పుడూ వారికి అండగా నిలిచి సేవలు అందించడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి జిన్నారం మండల ప్రముఖ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిన్నారం గ్రామంలో దివంగత నేతల విగ్రహాల ఏర్పాటుకు భూమిపూజ



**నేటి సాక్షి, జిన్నారం:** జిన్నారం మున్సిపల్ పరిధిలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు దివంగత నేతల విగ్రహాల ఏర్పాటు కోసం జిన్నారం గ్రామ ప్రజలు సమిష్టిగా భూమిపూజ నిర్వహించారు. జిన్నారం గ్రామాన్ని మండలంగా ఏర్పాటుచేయడంలో విశేష కృషి చేసిన నర్సాపూర్ మండలం మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు చిలుముల విఠల్ రెడ్డి, జిన్నారం మాజీ ఎంపీపీ కీర్తిశేషులు పడకంటి వెంకటేశం గుప్తా ల విగ్రహాలను ప్రతిష్టించేందుకు గ్రామస్థులు ఏకాభిప్రాయంతో నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా పడకంటి వెంకటేశం గుప్తా గారి కుమారులు చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. జిన్నారం మాజీ సర్పంచ్ జి. జనార్ధన్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ భోజరెడ్డి, మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్, ఎల్. అంజిరెడ్డి, ఎల్. సింహం రెడ్డి, నీలం నర్సిములు, వి. రాజిరెడ్డి, మున్ని నర్సిములు, మేదరి శం కరయ్య, బి. యది రెడ్డి, కంది పెంటయ్య, నీలం పెద్ద సత్యనారాయణ, ఇ. అశోక్, గోకర్ వెంకటేశం గౌడ్, జి. కోటేష్ గౌడ్, నాగులూరి పెంటయ్య, పుట్టి బిక్షపతి, దోమ డుగు ఈశ్వరయ్య, జంగోని దుర్గయ్య, పల్నాటి భాస్కర్, మేదరి కృష్ణ, మేదరి రాంచందర్, మేదరి చిన్న నర్సిములు, నీలం వెంకటేశ్, నీలం రాము, బండి మహేందర్ గౌడ్, గాండ్ల శ్రీనివాస్, మంద రమేష్, గోకర్ శ్రీనివాస్ గౌడ్, బండి ప్రదీప్ గౌడ్, కొర బోయిన నరేష్, తోట రాము, బుక్క శ్రీకాంత్, ఏర్పుల వినేష్, నాగారం యాదగిరి, వడ్ల అశోక్, ఎర్రవాలి ప్రవీణ్, వై. నరేందర్, ఎందని నగేష్, వడ్ల నరేష్, తోరి అశోక్ పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం



**నేటి సాక్షి, జిన్నారం:** జిన్నారం,గుమ్మడిదల మండలాల పరిధిలోని దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ 33 కేవీ సబ్ స్టేషన్‌లో బ్రేకర్ మరమ్మతుల కారణంగా గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏడిఈ దుర్గాప్రసాద్ తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 11.30 గంటల వరకు దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ 33/11 కేవీ సబ్ స్టేషన్‌తో పాటు 33/11 కేవీ ప్రకృతి నివాస్ సబ్ స్టేషన్‌కు విద్యుత్ నిలిపివేయబడనుంది. అలాగే ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 4.00 గంటల వరకు బొంతపల్లి, దోమడుగు, జి న్నారం, ఇండస్ట్రియల్ ఫీడర్లపై ఆధారపడిన అన్నారం, దోమడుగు, వీరభద్రనగర్ ప్రా ంతాలు మరియు పరిశ్రమలకు విద్యుత్ అంతరాయం జరుగుతుందని అధికారులు తెలిపారు. విద్యుత్ అంతరాయం కారణంగా వినియోగదారులు, పారిశ్రామిక వేత్తలు సహకరించాలని ఏ డి ఈ విజ్ఞప్తి చేశారు. బొంతపల్లి, జిన్నారం ఏఈలు రవీందర్, వెంకటేశ్వర్లు కూడా పాల్గొన్నారు.

# ఉస్మాన్ నగర్‌లో రిజర్వాయర్ల ప్రారంభం

- హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎంపీ రఘునందన్ రావు



**నేటి సాక్షి, పటాన్‌చెరు :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్‌లో బుధవారం ఘనంగా జలవనరుల అభివృద్ధి పనులను ప్రారంభించారు. స్థానిక శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి 33 కోట్లు 13 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన రెండు మిలియన్ లీటర్ల సామర్థ్యం గల (ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్), నాలుగు మిలియన్ లీటర్ల (గ్రౌండ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్)లను ప్రజలకు అంకితం చేశారు. అదనంగా పంపు హౌస్, పైపులైన్ వ్యవస్థను కూడా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెల్లాపూర్ పరిధిలో గృహాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటంతో తాగునీటి అవసరం అధికమ వుతోందని, ఈ కొత్త రిజర్వాయర్లు ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాయని తెలిపారు. ప్రాంత ప్రజలకు నిరంతరాయంగా, సమయానుసారం తాగునీరు అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జలమండలి అధికారులు, సీనియర్ నాయ కులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని, అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగు తాయని నేతలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఉస్మాన్ నగర్ ప్రజలు ఈ ప్రాజెక్టు వల్ల ఎంతో ఉపశమనం పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానికంగా పండుగ వాతావరణంలో జరి గింది. ప్రజలు ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు.

# బాన్సువాడలో ముదిరాజ్ రౌండ్ టేబుల్ సమావేశం

## బీసీ-డి నుండి బీసీ-ఏ లోకి మార్చాలని డిమాండ్



**నేటి సాక్షి, బాన్సువాడ:** బాన్సువాడలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వర్గ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్ వర్గం ఇప్పటికీ రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడి ఉందని, ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు తెలిపారు బీసీ డిక్లరేషన్‌లో ముదిరాజుల వర్గాన్ని బీసీ–డి నుండి బీసీ–ఏ లోకి మార్చుతామని ప్రభుత్వం హామీ ఇచ్చినా, ఇప్పటి వరకు అమలు చేయలేదని విమర్శించారు. ఈ మేరకు జి.ఓ. నెం.15 జారీ అయినప్పటికీ, అది కేవలం పేపర్లోనే మిగిలిపోయిందని, వెంటనే అమలు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. "ముదిరాజ్ వర్గం శతాబ్దాలుగా దుర్భర జీవితం గడుపుతోంది. రిక్షా కార్మికులు, కూలీలు, ఆటోడ్రైవర్లు, చిన్న వృత్తులపై ఆధారపడుతూ ఆత్మగౌరవంతో జీవిస్తున్న ఈ వర్గానికి ఇప్పటికీ సముచిత గుర్తింపు లభించలేదు." అని నాయకులు పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు భట్టు విఠల్ మాట్లాడుతూ – "తెలంగాణ అనే పదం కూడా తెనుగోళ్ల (ముదిరాజ్) కులం పేరు ఆధారంగానే వచ్చిందని చరిత్ర చెబుతోంది. ఇంతటి ప్రాధాన్యం ఉన్న ముదిరాజుల వర్గానికి జనాభా ప్రాతిపదికన రాజకీయ సీట్లు కేటాయించడం తప్పనిసరి. ఇక వాగ్దానాలు కాదు – అమలు కావాలి." అని అన్నారు. అదే సమయంలో, "ముదిరాజ్ వర్గం నుండి పండగ సాయన్న, కిషన్ ముదిరాజ్ వంటి మహానుభావులు వెలిసారు. వారు సమాజానికి చేసిన సేవలు మరువలేనివి. అలాంటి వర్గానికి హక్కులు ఇవ్వకపోవడం అన్యాయం." అని నాయకులు గుర్తు చేశారు. ఈ నెల 15న జిల్లా కేంద్రానికి రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ముదిరాజుల వర్గానికి ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ, అమలు చేయాలని కోరాలని నిర్ణయం తీసుకున్నారు. "ప్రశ్నించే సమయం ఆసన్నమైంది. ఐక్యంగా పోరాడితేనే ఫలితం వస్తుంది. ముదిరాజుల ఐక్యతే మన బలం." అని సంఘ నాయకులు పిలుపునిచ్చారు.

**ఎమ్మెల్యే పోచారం కు వినతిపత్రం.** బాన్సువాడ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు బట్టు విట్టల్ ఆధ్వర్యంలో బాన్సువాడ శాసనసభ్యుడు పోచారం శ్రీనివాస్ రెడ్డికి ముదిరాజులను బిసి–డి నుండి బీసీ లోకి మార్చే విధంగా సీఎంతో చర్చించాలని వినతిపత్రం సమర్పించారు.. ఈ సమావేశంలో గురు వినయ్ కుమార్, రఘురామయ్య,మండల ముదిరాజ్ అధ్యక్షులు లింగమేశ్వర్. పాత బాన్సువాడ అధ్యక్షులు కనుకుట్ల రాజు, డాకయ్య, బీమ గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# భిన్న ధృవాల కలయిక

## జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ - మాజీ మంత్రి జీవన్ రెడ్డి కలయికపై చర్చ





జగిత్యాలలో 'ఇసుక బజార్' వద్ద జరిగిన ఒక కార్యక్రమం ఊహించని రీతిలో హైలైట్‌గా మారింది. ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఒకే చోట పలకరించుకోవడం స్థానిక రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

గత కొన్ని నెలలుగా 'ఈ–ఇద్దరి' మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే' స్థాయిలో విభేదాలు తలెత్తాయి. అదేంటో..ఈ కార్యక్రమానికి హాజరైన ఈ భిన్న ధృవాలు తొలిసారి 'షేక్ హ్యాండ్' ఇచ్చుకోవడం..ముందు జీవన్ రెడ్డి'నే 'చేయి' అందించడం.. దానికి ప్రతిగా సంజయ్ నమస్కారం పెట్టి 'చేయి'అందుకుని పలకరించుకున్న వైనం చర్చానీయాంశ మవుతోంది.! ఈ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లుకొడుతోంది.!!

– నేటి సాక్షి, జగిత్యాల (రాధారపు నర్సయ్య)

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
గురువారం 11 సెప్టెంబర్ 2025 కరీంనగర్


# ఆసియా కప్‌లో ఆఫ్ఘానిస్థాన్ బోణీ



ఆసియా కప్ లో ఆఫ్ఘానిస్థాన్ శుభారంభం చేసింది. మంగళవారం టోర్నీ ఓపెనర్ గా హాంకాంగ్ తో జరిగిన మ్యాచ్ లో 94 పరుగులతో విజయం సాధించింది. అబుదాభిలోని షేక్ జయేద్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘాన్.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 188 పరుగులు చేసింది. ఓపెనర్ సాదిఖుల్లా అటల్ స్టన్నింగ్ అజేయ ఫిఫ్టీ (52 బంతుల్లో 73 నాటౌట్, 6 ఫోర్లు, 3 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో ఆయుష్ శుక్లా, కించిత్ షాకు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం భారీ ఛేజింగ్ లో బరిలోకి దిగిన హాంకాంగ్.. ఓవర్లన్నీ ఆడి 9 వికెట్లకు 94 పరుగులు మాత్రమే చేసి, 94 పరుగులతో పరాజయం పాలైంది. బాబర్ హయాత్ (39) టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఫజల్ హక్ ఫరూఖీ, గుల్బదిన్ నయిబ్ రెండేసి వికెట్లతో హాంకాంగ్ పతనాన్ని శాసించారు. దీంతో గ్రూప్–బిలో తొలి విజయాన్ని ఆఫ్ఘాన్ దక్కించుకున్నట్లయ్యింది. టోర్నీలో తర్వాతి మ్యాచ్ బుధవారం ఆతిథ్య యూఏఈ, ఇండియా మధ్య జరుగుతుంది. టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘాన్ కు శుభారంభం దక్కలేదు. ఆరంభంలోనే విధ్వంసక రహ్మానుల్లా గుర్బాజ్ (8), ఇబ్రహీం జద్రాన్ (1) వికెట్లను కోల్పోయింది. ఈ దశలో వెటరన్ మహ్మద్ నబీ (33) తో కలిసి అటల్ ఇన్నింగ్స్ ను నిర్మించాడు. వీరిద్దరూ వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు కొడుతూ, వేగంగా పరుగులు జత చేశారు. మూడో వికెట్ కు 51 పరుగులు జతయ్యాక నబీ ఔటయ్యాడు. నయిబ్ (5) విఫలమైనా, అజ్మతుల్లా ఒమర్జాయ్ (21 బంతుల్లో 53, 2 ఫోర్లు, 5 సిక్సర్లు) తో కలిసి అటల్ ఆఫ్ఘాన్ కు భారీ స్కోరు అందించాడు. స్లాగ్ ఓవర్లలో వీరిద్దరూ సిక్సర్లతో రెచ్చిపోవడంతో ఆఫ్ఘాన్ అనుకున్నదానికంటే భారీ స్కోరు సాధించింది. భారీ టార్గెట్ ను చూసి బెంబేలెత్తిపోయిన హాంకాంగ్ చేతులెత్తేసింది. పేరుకు హాంకాంగ్ టీమ్ అయినప్పటికీ, మెజారిటీ ఇండియా, పాక్ సంతతి ప్లేయర్లే ఈ జట్టు తరపున ఆడుతున్నారు. అయితే ఆఫ్ఘాన్ కట్టుదిట్టమైన బౌలింగ్ కు వీరివద్ద సమాధానం లేకుండా పోయింది. వరుస విరామాల్లో వికెట్లు కోల్పోతూ, మ్యాచ్ ను ఎప్పుడో ఆఫ్ఘాన్ కు అప్పగించింది. బాబర్ కాస్త పోరాటం చేయడంతో వంద పరుగుల మార్కు దగ్గరగా వెళ్లింది. ఈ ఫలితంతో ఆఫ్ఘాన్ కు ఈ టోర్నీలో తొలి విజయాన్ని సాధించింది. బౌలింగ్ లో ఒక వికెట్ తీసి, అర్ధ సెంచరీ చేసిన ఒమర్జాయ్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.



## అహ్మదాబాద్‌లో ఫైనల్

### టీ20 ప్రపంచకప్ 2026 తేదీలు ఖరారు..!

### ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు మ్యాచ్‌లు

భారత్, శ్రీలంక వేదికగా వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనున్న విషయం తెలిసిందే. అయితే ఈ టోర్నీకి సంబంధించిన షెడ్యూల్‌ను ఐసీసీ ఖరారు చేసినట్లు సమాచారం. ఈ మేరకు వచ్చే ఏడాది ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నీ జరగనున్నట్లు తెలుస్తోంది. దీన్ని బట్టి చూస్తే.. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే.. ఈ పొట్టి ప్రపంచకప్ జరగనుంది! ఈ మెగా ఈవెంట్‌లో మొత్తం 20 జట్లు పాల్గొంటాయి. ఈ ఈవెంట్‌లోని మ్యాచ్‌లు శ్రీలంకతో పాటు.. భారత్‌లో జరగనున్నాయి. ఫైనల్ మ్యాచ్ గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరగనున్నట్లు సమాచారం. ఒకవేళ పాకిస్థాన్ ఫైనల్ చేరితే.. శ్రీలంకలోని కొలంబోలో మ్యాచ్ జరుగుతుంది. టీ20 ప్రపంచకప్ 2026లో మొత్తం 20 జట్లు పాల్గొంటాయి. అందులో ఇప్పటికే 15 టీమ్స్ ఖరారు అయ్యాయి. అవి భారత్, శ్రీలంక, అఫ్ఘానిస్థఆన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, యూఎస్ఏ, వెస్టిండీస్, న్యూజిలాండ్, పాకిస్థాన్, ఐర్లాండ్, కెనడా, నెదర్లాండ్స్, ఇటలీ. మిగిలిన ఐదు జట్లు ఆఫ్రికన్, ఆసియా, తూర్పు ఆసియా పసిఫిక్ క్వాలిఫయర్స్ నుంచి అర్హత సాధించనున్నాయి. 20 జట్లను మొత్తంగా నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. అందులో భాగంగా ప్రతి గ్రూప్‌లో ఐదేసి జట్ల చొప్పున ఉంటాయి. లీగ్ స్టేజ్‌లో ప్రతీ జట్టు 4 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. లీగ్ దశ ముగిసే సరికి.. ప్రతి గ్రూపులో టాప్–2లో నిలిచే జట్లు సూపర్–8కు క్వాలిఫై అవుతాయి. సూపర్–8 రౌండ్‌లో టాప్–4 జట్లు సెమీఫైనల్‌కు చేరుకుంటాయి. ఆ తర్వాత ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. ఈ ప్రపంచకప్‌లో మొత్తంగా 55 మ్యాచ్‌లు జరగనున్నట్లు తెలుస్తోంది. షెడ్యూల్.. ఫిబ్రవరి, మార్చి మధ్యలోనే ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే జనవరి 11 నుంచి 31 వరకు భారత్, న్యూజిలాండ్ మధ్య వన్డే, టీ20 సిరీస్‌లు జరుగుతాయి. ఐపీఎల్ విండో మార్చి 15 నుంచి 31 వరకు ఉంటుంది. దీంతో ఫిబ్రవరి మొదటి వారంలో టీ20 ప్రపంచకప్ ప్రారంభించి.. ఐపీఎల్ ప్రారంభం కాకముందే టీ20 ప్రపంచకప్‌ను ముగించే అవకాశం ఉంది.



## ఓ క్రికెటర్ నగ్న ఫోటో పంపించాడు

### అనయ సంచలన ఆరోపణలు

టీమిండియా మాజీ ఆటగాడు సంజయ్ బంగర్ కుమారుడు ఆర్యన్ అమ్మాయిగా మారిన విషయం తెలిసిందే. తన పేరును అనయగా మార్చుకున్నాడు . అమెజాన్ ఎంఎక్స్ ప్లేయర్ నిర్వహిస్తున్న 'రైజ్ అండ్ ఫాల్' షోలో తను సంచలన విషయాన్ని వెల్లడించింది. తనకు ఓ క్రికెటర్ నగ్న ఫోటో పంపినట్లు తెలిపింది. నేను నవంబర్‌లో అబ్బాయి నుంచి అమ్మాయిగా మారి బహిరంగంగా బయటకు వచ్చాను. డిసెంబర్–జనవరి నాటికి నేను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ప్రారంభించాను. నా మనసులో ఏముందో దాన్ని పోస్ట్ చేస్తున్నాను. ఒక క్రికెటర్ నాతో మాట్లాడటం ప్రారంభించాడు అని అనయ అన్నారు. అతను ఆ రకమైన ఫోటోను డైరెక్ట్‌గా పంపించాడు అని అనయ చెప్పింది. 'ఏ రకమైన ఫోటో? నగ్న ఫోటో?' అని ఆ షోలో పాల్గొన్న మరో వ్యక్తి అడిగాడు. దీనికి అనయ 'అర్థం చేసుకోండి' అని చెప్పింది. మరొక వ్యక్తి 'ఆ క్రికెటర్ అందరికీ తెలుసా?' అని అడిగినప్పుడు అనయ 'అందరికీ అతన్ని తెలుసు' అని చెప్పింది. ఇది విని అందరూ షాక్ అయ్యారు. అనయకు నగ్న ఫోటో పంపిన క్రికెటర్ ఎవరు అనేది ఇప్పుడు అందరినీ వేధించే ప్రశ్నగా మారింది.

## బీసీసీఐకి ఉత్తరాఖండ్ హైకోర్టు నోటీసులు



ఉత్తరాఖండ్ హైకోర్టు బీసీసీఐకి మంగళవారం నోటీసులిచ్చింది. ఆ రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ.12 కోట్లను క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్ దుర్వినియోగం చేసిందనే ఆరోపణలపై దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లపై స్పందించిన హైకోర్టు బీసీసీఐకి నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్? ఆడిట్ రిపోర్ట్? ఆధారంగా ఆటగాళ్లకు అరటిపండ్ల కోసం రూ.35 లక్షలకు ఖర్చు చేశారని పిటిషనర్ ఆరోపించారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్? ఆకౌంట్స్?పై దర్యాప్తు కోరుతూ దెహ్రాదున్?కు చెందిన సంజయ్ రావత్ సహా మరికొందరు హైకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషనర్లు క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్? ఆడిట్ రిపోర్ట్?ను హైలైట్ చేస్తూ, అందులో ఖర్చులు చూసి షాక్?కు గురైనట్లు పేర్కొన్నారు. కేవలం ప్లేయర్లకు అరటిపండ్లు అందించేందుకే రూ.35 లక్షలు ఖర్చైనట్లు ఆడిట్ రిపోర్ట్?లో ఉన్నట్లు తెలిపారు. అందుకే ఆ రాష్ట్ర క్రికెట్ బోర్డు ఆడిట్ రిపోర్ట్?పై దర్యాప్తు చేపట్టాలని పిటిషన్?లో పేర్కొన్నారు. క్రికెట్ డెవలప్?మెంట్ కోసం కేటాయించిన ఆ నిధులను, కొందరు వ్యక్తిగత బెనిఫిట్ కోసం దుర్వినియోగం చేశారని అన్నారు. ఆహార ఖర్చుల ముసుగులో అసోసియేషన్ కోట్లు స్వాహా చేసిందని, రాష్ట్ర ఆటగాళ్లకు తగిన సౌకర్యాలు ఎప్పుడూ కల్పించలేదని పిటిషనర్లు ఆరోపించారు. కాగా, సింగిల్ బెంచ్ జస్టిస్ మనోజ్ తివారి ఈ పిటిషన్లపై వాదనలు విన్నారు. ఇక ఈ ఆరోపణలను పరిగణనలోకి తీసుకున్న కోర్టు, తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. రాష్ట్ర క్రికెట్ బోర్డు నిర్వహించే టోర్నమెంట్?లకు కూడా బోర్డు భారీగా ఖర్చు చేసిందని ఆరోపించారు. ఆడిట్ రిపోర్ట్ ఆధారంగా, రూ.6.4 కోట్లు ఈవెంట్ మేనేజ్?మెంట్ ఫీజులు, రూ.26.3 కోట్లు టోర్నమెంట్ల నిర్వహణ, ట్రైయల్ మ్యాచ్?లు ఇతరత్రా అవసరాలకు ఖర్చు అయ్యింది. అయితే గతేడాది ఈ ఖర్చు రూ. 22.30 కోట్లే ఉంది. కాగా, ఇదే నెల 5న బోర్డుకు సంబంధించి మరో పిటిషన్? హైకోర్టుకు ముందుకు వచ్చింది. 2025 సీజన్?కు సంబంధించి ఉత్తరాఖండ్ ప్రీమియర్ లీగ్?లో టెండర్ల వ్యవహారంపైనా కోర్టులో వాదనలు జరిగాయి. టెండర్ల ప్రక్రియ సరైన విధానంలో జరగడం లేదని, కావాలని ఒకే కంపెనీకి టెండర్లు దక్కేలా చేస్తున్నారని క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్? ఉపాధ్యక్షుడు సురేంద్ర బండారి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్?పై స్పందించిన హైకోర్టు దీనిపై తమ సమాధానం తెలపాలని జస్టిస్ నరేందర్, జస్టిస్ సుభాష్ బెంచ్ బీసీసీఐ, క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్? బోర్డు అధికారులకు నోటీసులు పంపించింది. అలాగే 2019లోనే క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్?కు బీసీసీఐ గుర్తింపు లభించిందని, అప్పట్నుంచి రాష్ట్ర బోర్డుకు జాతీయ క్రికెట్ అసోసియేషన్? నుంచి రూ.22 కోట్లకు పైగా నిధులు వచ్చాయని ఉపాధ్యక్షుడు సురేంద్ర బండారి పిటిషన్?లో పేర్కొన్నారు. అయితే ఆ నిధులను కొందరు అధికారులు తమ స్వార్థం కోసం పక్కదారి పట్టించారని ఆరోపించారు. అంతేకాకుండా అధికారులు అసోసియేషన్?లో ఎలాంటి అభివృద్ధి చేయరని, ప్లేయర్లకు సరైన సౌకర్యాలు కల్పించరని అన్నారు. అందుకు బదులుగా ప్లేయర్లకు కేవలం నీళ్లు, అరటిపండ్లనే ఇస్తారని తెలిపారు.

## భారత్‌కు గట్టి పోటీనిచ్చే జట్లే లేవు

### రవిచంద్రన్ అశ్విన్ సంచలన వ్యాఖ్యలు



ఆసియా కప్ 2025 టోర్నీపై టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఈ టోర్నీతో ఉపయోగమే లేదని, భారత్‌కు గట్టి పోటీనిచ్చే జట్లే లేవన్నాడు. కనీసం సౌతాఫ్రికా, భారత్–ఏ జట్లను అయినా చేర్చి ఉంటే టోర్నీ రసవత్తరంగా సాగేదని అభిప్రాయపడ్డాడు. టీ20 ఫార్మాట్‌లో ఆసియా కప్ 2025 టోర్నీ మంగళవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. తొలి మ్యాచ్‌లో అఫ్ఘాన్, హాంగ్ కాంగ్ తలపడ్డాయి. అయితే ఈ మ్యాచ్ పూర్తి ఏకపక్షంగా సాగింది. బుధవారం ఆతిథ్య యూఏఈతో భారత్ తలపడనుంది. ఈ క్రమంలోనే అశ్విన్ చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఆసియా కప్ 2025లో అసలు సిసలు పోటీ ఎక్కడా? అని అశ్విన్ ప్రశ్నించాడు. రోజు రోజుకు ఈ టోర్నీ ప్రమాణాలు పడిపోతున్నాయంటూ అశ్విన్ అభిప్రాయపడ్డాడు. టీ20 ప్రపంచకప్ 2026కు సన్నాహకంగా ఈ టోర్నీని ఉపయోగపడుతుందని అనుకోవడం సరికాదన్నాడు. 'ఆసియా కప్ టోర్నీని మరింత రసవత్తరంగా మార్చాలంటే చాలా మార్పులు చేయాలి. ఈ ఎడిషన్‌లో సౌతాఫ్రికా జట్టును చేర్చి ఆఫ్రో–అసియా కప్‌గా నిర్వహిస్తే బాగుండేది. కనీసం భారత్–ఏ జట్టును అయినా అదనంగా బరిలోకి దింపినా రసవత్తర పోరు ఉండేది. బంగ్లాదేశ్ గురించి ఎక్కువగా మాట్లాడలేం. ఆ జట్టులో పెద్దగా ఏమీ లేదు. ఇతర జట్ల సంగతి కూడా సరేసరి. ఇవన్నీ భారత్‌కు ఏ మాత్రం పోటీనివ్వగలవు..?చాలామంది అనుకున్నట్లుగా వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ కప్ కోసం సన్నద్ధమయ్యేందుకు ఈ టోర్నీ ఏ మాత్రం కీలకం కాదు. ఇందులో పెద్ద పోటీనే ఉండదు. అఫ్ఘానిస్థాన్ బౌలింగ్‌ను చూశాక నాకు ఇదే అభిప్రాయం కలిగింది. ఒకవేళ భారత్‌తో మ్యాచ్‌లో 170o పరుగుల లక్ష్యం ఎదురైతే అఫ్ఘాన్ ఛేదించగలదా? అసాధ్యం అనుకుంటున్నా. టీమిండియాను ఓడించాలంటే ఏ జట్టుకైనా ఆ రోజు బాగా కలిసిరావాలి. టీ20ల్లో చివరివరకూ థ్రిల్లింగ్‌గా జరుగుతాయి. కానీ, ఆసియా కప్‌లోనూ భారత్ మ్యాచ్‌లు ఏకపక్షమే.'అని అశ్విన్ పేర్కొన్నాడు.



# వివాదంలో నయనతార డాక్యుమెంటరీ

## చంద్రముఖి క్లిప్స్ వాడకంపై మద్రాస్ హైకోర్టు నోటీసులు

లేడి సూపర్‌స్టార్ నయనతార మరోసారి వివాదంలో చిక్కుకుంది. ఆమె నటించిన డాక్యుమెంటరీ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీటేల్ ' ఇప్పటికే పలు వివాదాలను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. తమ అనుమతి లేకుండా 'నానుమ్ రౌడీ దాన్' సినిమా క్లిప్‌లను ఉపయోగించారని ఆ సినిమా నిర్మాత ధనుష్ అప్పట్లో నయనతారపై రూ. 10 కోట్ల పరువు నష్టం దావా వేశాడు. అయితే ఈ వివాదం ముగియకముందే తాజాగా మరో కేసులో ఇరుక్కుంది నయన్. ఈ డాక్యుమెంటరీలో తమ అనుమతి లేకుండా 'చంద్రముఖి' సినిమాలోని క్లిప్‌లను ఉపయోగించారంటూ 'ఏపీ ఇంటర్నేషనల్' అనే సంస్థ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. చంద్రముఖి' సినిమా హక్కులు తమ వద్ద ఉన్నాయని, తమ అనుమతి లేకుండా డాక్యుమెంటరీలో ఆ సినిమా క్లిప్‌లను వాడారని పిటిషనర్లు పేర్కొన్నారు. దీనిపై నయనతార, నెట్‌ఫ్లిక్స్‌కు రూ. 5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అయితే ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఈ వివాదంపై సమాధానం ఇవ్వాలని నయనతార, నెట్‌ఫ్లిక్స్‌లకు నోటీసులు జారీ చేసింది. దీనిపై అక్టోబర్ 6 లోపు స్పష్టత ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. కాగా ఈ రెండు వివాదాలతో నయనతార డాక్యుమెంటరీ ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. తమ అనుమతి లేకుండా ఆ డాక్యుమెంటరీలో 'చంద్రముఖి' సన్నివేశాలు ప్రదర్శించడంపై నిర్మాణ సంస్థ 'ఏబీ ఇంటర్నేషనల్' మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. ఆ పిటిషన్ బుధవారం మరోసారి విచారణకు వచ్చింది. దీనిపై అక్టోబరు 6లోపు సమాధానమివ్వాలని డాక్యుమెంటరీని నిర్మించిన 'టార్క్ స్టూడియోస్'కు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఆ సన్నివేశాలను తొలగించాలని, రూ.5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని ఇప్పటికే నోటీసులు జారీ చేసినా తమ కంటెంట్‌తో డాక్యుమెంటరీ ప్రసారం అవుతూనే ఉందని ఏబీ ఇంటర్నేషనల్ పిటిషన్‌లో పేర్కొంది.



# మిరాయ్‌లో ట్రైన్ సీక్వెన్స్ ఓ పెద్ద అనుభూతి

తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన చిత్రం 'మిరాయ్' రితికానాయక్ కథానాయిక. మంచు మనోజ్ ముఖ్యభూమిక పోషించారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో రూపొందిన ఈ చిత్రం సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రబందం ప్రచారాన్ని ముమ్మరం చేసింది. తాజాగా ఇందులోని ట్రైన్ సీక్వెన్స్‌ను వివరిస్తూ ఓ బీటీఎస్ వీడియో విడుదల చేసింది. ఈ సీక్వెన్స్ సినిమాలో పెద్ద ఛాలెంజ్ అని.. కథను మలుపుతిప్పే సన్నివేశం అని టీమ్ పేర్కొంది. తేజ రిస్క్ చేసి ఇందులో నటించారని చిత్రబృందం తెలిపింది. ఇదిలావుంటే తన చిన్నప్పుడు మెగాస్టార్ చిరంజీవితో కలిసి నటించినా.. మరోసారి ఆయనతో సినిమా చేయాలనుందని నటుడు తేజ సజ్జా తెలిపారు. అవకాశం వస్తే చిరుతో మల్టీస్టారర్ మూవీ చేస్తానన్నారు. తేజ హీరోగా కార్తిక్ ఘట్టమనేని తెరకెక్కించిన చిత్రం 'మిరాయ్' చిత్రం సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తేజ సమాధానమిచ్చారు.



# పండంటి బిడ్డకు జన్మనిచ్చిన లావణ్య త్రిపాఠి

నటుడు వరుణ్ తేజ్,లావణ్య త్రిపాఠి దంపతులు తల్లిదండ్రులు అయ్యారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో లావణ్య త్రిపాఠి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు చిరంజీవి కూడా 'మన శంకరవరప్రసాద్‌గారు' సెట్స్ నుంచి నేరుగా ఆసుపత్రికి వెళ్లి వరుణ్, లావణ్యలకు శుభాకాంక్షలు తెలిపారు. తాము తల్లిదండ్రులం కానున్నట్లు- వరుణ్ తేజ్ మేలో సోషల్ మీడియా వేదికగా తెలిపారు. 'జీవితంలో అత్యంత అందమైన పాత్ర పోషించనున్నాను. కమింగ్ సూన్' అనే క్యాప్షన్‌తో శుభవార్తను పంచుకున్నారు. తాజాగా వీరికి బాబు పుట్టడంతో మెగా ఇంట్లో సందడి వాతావరణం నెలకొంది. సెలబ్రిటీ-లు ఈ జంటకు విషెస్ చెబుతున్నారు. లావణ్య త్రిపాఠిని వరుణ్ తేజ్ ప్రేమ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. 2017లో 'మిస్టర్' సినిమా కోసం వరుణ్ - లావణ్య తొలిసారి కలిసి నటించారు. అప్పుడే ఇద్దరూ మంచి స్నేహితులయ్యారు. 2023 నవంబర్ 1న ఇటలీలోని టస్కానీ వేదికగా వీరిద్దరూ వివాహబంధంతో ఒక్కటయ్యారు.

# కిష్కిందపురి నచ్చకుంటే చిత్రసీమ వదిలేస్తా


## హీరో బెల్లంకొండ శ్రీనివాస్ గట్టి నమ్మకం



బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా వస్తున్న చిత్రం కిష్కింధపురి. కౌశిక్ పెగల్లపాటి దర్శకుడు. షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్ జానర్ లో వస్తున్న ఈ సినిమా -ట్రైలర్ కు మంచి స్పందన లభించింది. భైరవం తర్వాత వస్తున్న ఈ సినిమాపై బెల్లం కొండ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. ఈ నెల 12న ఈ సినిమా వరల్డ్ వైడ్ గా రిలీజ్ కాబోతుంది. కాగా ఈ సినిమాను భారీ స్థాయిలో ప్రమోట్ చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో బెల్లం కొండా మాట్లాడుతూ ' సినిమా అంటే రెండున్నర గంటలు ఆడియెన్స్ ని ఎంట్టంల్గ÷న్ చేయడం. థియేటర్ లో కూర్చున్నపుడు ప్రేక్షకుడు బోర్ ఫిల్ అయి మొబైల్ చూడకుంటే ఆ సినిమా హిట్. నేను కాన్ఫిడెంట్ గా చెప్తున్న కిష్కిందపురి సినిమా స్టార్ట్ అయిన పది నిమిషాల తర్వాత ఆడియెన్స్ ఫోన్ చూడరు. ఒకవేళ అలా ఎవరైనా చూస్తే నేను అసలు ఇంకా సినిమాలు చేయను ఇండస్ట్రీ వదిలి వెళ్తాను. ఈ సినిమా అంత బాగుంటు-ంది. ఇది నేను ఛాలెంజ్ చేసి చెప్తున్నా. ఈ సినిమా కథపై నమ్మకంతో చెప్తున్న. కథ పరంగా, సౌండింగ్ పరంగా ఈ సినిమా చాలా బాగుంటుంది. ఆ నమ్మకంతో చెప్తున్న కిష్కింధపురి మిమ్మల్ని తప్పకుండా ఆకట్టుకుంటుంది' అని అన్నారు. బెల్లం కొండా చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. మరి బెల్లం స్టార్ మాటలు ఎంతవరకు నిజమవుతాయో రెండు రోజుల్లో తెలుస్తుంది.

# సూపర్ ఫీమేల్ హీరోగా కళ్యాణి ప్రియదర్శి ప్రశంసలు

'లోక చాప్టర్ 1: చంద్ర' తెలుగులో కొత్త లోకగా విడుదలై మంచి ఆదరణ తెచ్చుకుంది. ఇప్పటికే 200 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఈ చిత్రంతో థియేటర్లలో కల్యాణి ప్రియదర్శన్ సందడి చేస్తున్నారు. మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ నిర్మించిన ఈ సినిమా విమ-ర్శకుల ప్రశంసలు అందుకుంటూ రూ.కోట్లు-వసూలు చేస్తోంది. దీనిపై కల్యాణి ప్రియదర్శన్ ఆనందం వ్యక్తంచేశారు. దేశంలోనే మొదటి ఫీమేల్ సూపర్ హీరో సినిమాలో నటించడం గర్వంగా ఉందన్నారు. మలయాళంలో 'లోక చాప్టర్ 1: చంద్ర' భారీ విజయం సాధించిన దగ్గర నుంచి అందరూ నన్ను ఫీమేల్ సూపర్ హీరో అని పిలుస్తున్నారని ఆనందం వ్యక్తం చేసింది. నా ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. ఈ సినిమా విజయం సాధించడానికి నాతో పాటు- మా టీమ్‌లోని వారంతా కష్టపడ్డారు. ఈ సక్సెస్ క్రెడిట్ వాళ్లకు కూడా వెళ్తుంది. నేను ఈ చిత్రానికి సైన్ చేసినప్పుడు ఇంత విజయం సాధిస్తుందని ఊహించలేదు. మంచి కథలో భాగం కావాలని మాత్రమే ఆలోచించాను. చిత్రీకరణ చేసే సమయంలోనే ఇది కచ్చితంగా విజయం సాధిస్తుందని అర్థమైంది. ఈ సినిమా మొత్తాన్ని నేను భుజాలపై వేసుకొని మోసానంటూ ప్రేక్షకులు నన్ను అభినందిస్తున్నారు. కానీ, మా టీమ్‌లో పురుషులు, మహిళలు అనే తేడా లేకుండా ప్రతిఒక్కరూ దీనికోసం కష్టపడ్డారు. 'లోక చాప్టర్ 1: చంద్ర' మొదటి ఫీమేల్ సూపర్ హీరో సినిమా కావడం వల్ల ఎంతోమంది స్ఫూర్తి పొందుతున్నారు. హీరోయిన్స్ కూడా ఎలాంటి పాత్రల్లోనైనా చేయగలరు అని అందరికీ నమ్మకం కలిగిందని కల్యాణి ప్రియదర్శన్ చెప్పారు. డామినిక్ అరుణ్ తెరకెక్కించిన ఈ చిత్రం ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దుల్కర్ దీన్ని రూ.30 కోట్లతో నిర్మించగా.. ఇప్పటివరకూ రూ.200కోట్లు వసూలు చేసింది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం ఓ పోస్టర్ విడుదల చేసింది. దేశవ్యాప్తంగా అత్యధిక వసూలు సాధించిన నాలుగో మలయాళ చిత్రంగా నిలిచిందని పేర్కొంది.



Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
11 సెప్టెంబర్2025


# పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

- తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా చరిత్రలో నిలిచిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు.



**నేటి సాక్షి - జగిత్యాల :** ఈ కార్యక్రమాన్ని బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టగా, జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బి.ఎస్.లత కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ..'చాకలి ఐలమ్మ రైతాంగ పోరాటంలో సాధారణ మహిళగా ముందుకు వచ్చి అణగారిన వర్గాల తరపున గళమెత్తింది. ఆమె త్యాగాలు ఎప్పటికీ మర్చిపోలేనివ'ని అన్నారు. ఆమె జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని గుర్తుచేశారు. అలాగే, 2022లో కోఠి మహిళా కళాశాలను రాష్ట్ర తొలి మహిళా విశ్వ విద్యాలయంగా ప్రకటించి, 2024లో దానిని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిందని వివరించారు. కలెక్టరేట్ ఏఓ హకీమ్, బిసి వెల్ఫేర్ అధికారిణి జి.సునీత, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్, యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, శ్యామ్ ప్రసాద్, జిల్లా ఆడిట్ అధికారిణి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు.

# రాంనగర్‌లో శునకాల పట్టివేత

## ప్రజా విజ్ఞప్తికి స్పందించిన మున్సిపల్ కమిషనర్



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల మున్సిపల్ పరిధిలోని బాలాజీ రోడ్ రాంనగర్ 22వ వార్డులో వీధి శునకాల సమస్యకు ముగింపు పలికే దిశగా మున్సిపాలిటీ చర్యలు చేపట్టింది. స్థానిక ప్రజల విజ్ఞప్తికి స్పందించిన మున్సిపల్ అధికారులు బుధవారం ప్రత్యేక బృందాన్ని రంగంలోకి దించి శునకాల పట్టివేత కార్యక్రమాన్ని నిర్వహించారు.

### వెంటనే స్పందించిన కమిషనర్

22.వ వార్డు ప్రజలు సమస్యను తెలియజేయగానే మున్సిపల్ కమిషనర్ రవిందర్ వెంటనే స్పందించారు. తక్షణమే సిబ్బందిని పంపించి శునకాలను పట్టించడంతో ప్రాంత ప్రజలకు ఊరట లభించినట్లైంది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్ మాట్లాడుతూ..'ప్రజల భద్రత కోసం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్న మున్సిపల్ కమిషనర్ కు మా హృదయపూర్వక కృతజ్ఞతలు' అన్నారు.

### శునకాల పట్టివేతతో ఊరట

గత కొంతకాలంగా బాలాజీ రోడ్, రాంనగర్ పరిసర ప్రాంతాల్లో వీధి శునకాల విస్తరణ పెరిగింది. రాత్రివేళ ఇళ్ల నుంచి బయటకు రావడానికే ప్రజలు భయపడే పరిస్థితి నెలకొంది. పిల్లలు, వృద్ధులు శునకాల దాడులకు గురైన ఘటనలు చోటు చేసుకోవడంతో సమస్య తీవ్రరూపం దాల్చింది. మున్సిపాలిటీ చర్యతో ఇప్పుడు వార్డులో ఉపశమనం నెలకొంది.

### భవిష్యత్‌లో ప్రత్యేక చర్యలు

మున్సిపల్ కమిషనర్ రవిందర్ మాట్లాడుతూ.. పట్టుబడిన శునకాలను రక్షణ కేంద్రాలకు తరలించి, అవసరమైన టీకాలు, వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించనున్నట్లు స్పష్టం చేశారు. కమిషనర్ రవిందర్ పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. 'ప్రజల పక్షాన ఎప్పుడూ నిలుస్తున్న అరుదైన అధికారి'అంటూ పలువురు అభినందనలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు

## జగిత్యాల జిల్లా కలెక్టర్ 'కఠిన చర్యలు'

- కార్యదర్శి పుష్పలత సస్పెన్షన్
- కారోబార్ రాజేష్ విధుల నుంచి తొలగింపు

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ పథకం అయిన ఇందిరమ్మ హౌసింగ్లో అవకతవకలు వెలుగులోకి రావడంతో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ కఠిన చర్యలు తీసుకున్నారు. భీమారం మండలం ఈదుల లింగంపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి కే. పుష్పలతను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా కారోబార్ ఇ. రాజేష్‌ను విధుల నుంచి తొలగించారు.

### టోల్ ఫ్రీ ఫిర్యాదుతో దర్యాప్తు

ఈదుల లింగంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అక్రమాలు జరిగాయంటూ టోల్‌ఫ్రీ ఫిర్యాదు రావడంతో కోరుట్ల ఆర్‌డీవో జివాకర్, డీఈఈ హౌసింగ్ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఇళ్ల నిర్మాణం పూర్తి కాకుండానే లబ్ధిదారుల పేర్లతో ఫోటోలు యాప్‌లో అప్‌లోడ్ చేసి, చెల్లింపులు జరిపినట్టు బయటపడింది.

### తప్పుడు వివరాలతో చెల్లింపులు

దర్యాప్తులో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. అసలు లబ్ధిదారు జమ్మికుంట లావణ్య బదులు, జవ్వాజి లావణ్య పేరుతో ఫోటోలు అప్‌లోడ్ చేశారు. పంచాయతీ కార్యదర్శి పుష్పలత తన మొబైల్ లాగిన్‌తో వివరాలు సరిచూడకుండానే నమోదు చేయడంతో రూ.1 లక్ష చెల్లింపులు తప్పుడు రీతిలో విడుదల అయ్యాయి. ఇందులో కారోబార్ ఇ. రాజేష్ ప్రత్యక్ష పాత్ర ఉన్నట్టు తేలింది.

### జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆగ్రహం

గ్రామ పంచాయతీ కార్యదర్శి, కారోబార్ తమ బాధ్యతలను నిర్వర్తించకపోగా, ప్రభుత్వ పథకాన్ని అమలులో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని కలెక్టర్ సత్య ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు, స్థానిక కమిటీ సభ్యులు గమనించి నివేదించడంతో ఈ చర్యలు తీసుకున్నట్టు తెలిపారు.

### తక్షణమే సస్పెన్షన్ ఉత్తర్వులు

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఉత్తర్వుల ప్రకారం, కార్యదర్శి కే. పుష్పలతను సిసిఏ రూల్స్ 8(1) ప్రకారం సస్పెండ్ చేశారు. సస్పెన్షన్ కాలంలో ఆమె ప్రధాన కేంద్రంలోనే ఉండాలని, సబ్సిస్టెన్స్ అలవెన్స్ మాత్రమే పొందుతారని



స్పష్టం చేశారు. అదేవిధంగా కారోబార్ ఇ. రాజేష్‌ను విధుల నుంచి తొలగిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

### అవినీతి'ని సహించేదే లేదు

ప్రభుత్వ పథకాల అమలులో అవినీతి, నిర్లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని కలెక్టర్ సత్య ప్రసాద్ హెచ్చరించారు. ప్రజలకు నిజమైన లబ్ధి చేరేలా అధికారులు పూర్తి బాధ్యతతో పనిచేయాలని ఆయన ఆదేశించారు.

# ఎయిమ్‌సర్‌లో ఫ్యాకల్టీ లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్

- నాయకత్వం నిరంతర సాధన : డీన్ డా. అల్ఫ్రెడ్ జె. అగస్టిన్

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు:అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ & రీసెర్చ్ (ఎయిమ్-సర్) ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరగనున్న ఫ్యాకల్టీ లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్ బుధవారం ప్రారంభమైంది. డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి నాలెడ్జ్ సెంటర్‌లోని సెమినార్ హాల్‌లో ఈ వర్క్‌షాప్‌ను ఎయి-ంమ్‌సర్ డీన్ డా. అల్ఫ్రెడ్ జె. అగస్టిన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "నాయకత్వం అనేది ఒక క్షణిక గమ్యం కాదు, నిరంతరంగా సాగిపోతూ ఉండే జీవన ప్రయాణం. లీడర్‌షిప్ కేవలం ఒక నైపుణ్యమే కాదు, ప్రతి రోజూ కొత్తగా నేర్చుకుంటూ ముందుకు సాగే అభ్యాసం. నేర్చుకోవడంలో విరామం తీసుకుంటే, అది మన ముందడుగు ఆగిపోవడమే. నిజమైన లీడర్‌షిప్ అంటే బాధ్యతను స్వీకరించడం, సహజమైన వ్యక్తిత్వంతో ప్రతిబింబించడం. ఇలాంటి వర్క్‌షాప్‌లు ఫ్యాకల్టీకి కొత్త దిశలు చూపించి, వారిని మరింత స్ఫూర్తిదాయకంగా తీర్చిదిద్దుతాయి" అని ఆయన స్పష్టం చేశారు. చెన్నైని అపోలో హాస్పిటల్స్ నుండి ప్రొఫెసర్ రవి మహాజన్, డా. జుగ్నూ మహాజన్ రిసోర్స్ ఫ్యాకల్టీగా పాల్గొని, అత్యంత ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎంఎస్ఆర్ అసోసియేట్ డీన్ డా. రమ్యా రామకృష్ణన్,



ఏఐఎంఎస్ఆర్, ది అపోలో యూనివర్సిటీకి చెందిన పలు ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.

# 14, 15 తేదీలలో జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్

## ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య



**నేటి సాక్షి తిరుపతి(బాదూరు బాల) :** ఈ నెల 14, 15 తేదీలలో తిరుపతిలో జరగనున్న జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ కు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం ఉదయం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులతో కలసి పరిశీలించారు. సదస్సు జరగనున్న రాహుల్ కన్వెన్షన్ సెంటర్, అతిథులు బస చేయనున్న హెూటల్ గదులను పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చూడాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ఎవరికి కేటాయించిన విధులు వారు చక్కగా సమన్వయంతో నిర్వహించాలని అన్నారు. వచ్చిన అతిథులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూసుకోవాలని అన్నారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, స్మార్ట్ సిటీ జి.ఎం. చంద్రమౌళి, తుడా ఈ.ఈ. రవీంద్ర, మునిసిపల్ ఇంజినీర్ లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్లు సేతు మాధవ్, రవి, ఏసిపి మూర్తి, మధు, డి.ఈలు రమణ, మహేష్, మధు, శిల్ప , వెంకట ప్రసాద్, లలిత, రాజు, మేనేజర్ హాసీమ్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.

# బండలింగపూర్‌లో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** తెలంగాణ రైతాంగ పోరాటంలో అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మెట్‌పల్లి మండలం బండలింగపూర్ గ్రామంలో ఐలమ్మ విగ్రహాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ, 'తెలంగాణ చరిత్రలో ధైర్యం, పోరాటానికి ప్రతీకగా నిలిచిన విప్లవ నారి చాకలి ఐలమ్మ' అని అన్నారు. భూస్వాముల అణచివేతకు ఎదురొడ్డి, రైతుల హక్కుల కోసం నిర్భయంగా పోరాడిన ఆమె వీరోచిత గాథ ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు. అలాగే, సమానత్వం, న్యాయం కోసం ఆడపిల్ల కూడా అణగరలేదని నిరూపించిన అరుదైన యోధురాలని అభివర్ణించారు. 'చాకలి ఐలమ్మ గారి జీవితం నేటి తరానికి ఆదర్శం. సమాజంలో సమానత్వం నెలకొల్పడం, బలహీన వర్గాల కోసం ఆమె చేసిన పోరాటం ఎల్లప్పుడూ ప్రేరణనిస్తుంది' అని అన్నారు. చివరగా, చాకలి ఐలమ్మ ఆత్మస్ఫూర్తి తరతరాలకు వెలుగునిచ్చే జ్యోతి కావాలని ఎమ్మెల్యే సంజయ్ ఆకాంక్షించారు.

# అప్పంపల్లి గ్రామంలో స్వీట్లు పంపిణీ



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 10 :** భారతీయ జనతా పార్టీ బలపర్చిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సిపి రాధాకృష్ణన్ గెలుపొందిన సందర్భంగా అప్పంపల్లి గ్రామంలో బూత్ అధ్యక్షుల సమక్షంలో మిఠాయిలు పంచడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి గారు మండల ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి గారు అప్పంపల్లి బీజేపీ కార్యకర్తలు హాజరు కావడం జరిగింది.

# బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు నాసర్ గారిని పరమర్శించిన పిఏ



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 10,( ఇమామ్ సాబ్ ) :** ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకున్న ధన్వాడ బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు నాసర్ గారి ఇంటికి వెళ్ళి నారాయణపేట గౌరవ మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి గారి పీ.ఏ ప్రవీణ్ కుమార్, శ్యామ్ గారు పట్టణ అధ్యక్షులు మల్లేష్ గౌడ్ గారు వారికి ధైర్యం చెప్పి రాజేందర్ రెడ్డి గారితో మాట్లాడించి ఎల్లవేళలా మీకు అండగా ఉంటామని అధైర్య పడవద్దని చెప్పడం జరిగింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# అత్యవసర స్థితిలో మేమున్నాం

## భరోసానిస్తున్న కోరుట్ల సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజ్



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన యువకుడు పుప్పాల నాగరాజ్ కుల, మత, పేద, ధనిక అనే తేడా లేకుండా అత్యవసర సమయాల్లో సహాయం చేయిస్తూ ప్రాణదాతగా నిలుస్తున్నారు. ప్రజాసేవ ధ్యేయంగా స్వయంగా 'కోరుట్ల సేవాదళ్' అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి, అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం అవసరమైతే వెంటనే స్పందించి సహాయం అందిస్తున్నారు. ఇందులో భాగంగా, హైదరాబాద్ జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో గుండె శస్త్రచికిత్స కోసం చికిత్స పొందుతున్న మోహమ్మద్ అకిఫ్ కి 'బి- పాజిటివ్' రక్తం అవసరం ఉందని తెలిసిన వెంటనే నాగరాజ్ చర్యలోకి దిగారు. తన సొసైటీ సభ్యుడు, కోరుట్ల కాముడు పెంటకు చెందిన ఎక్కల్‌దేవి మనోజ్ కు సమాచారం అందించగా, ఆయన వెంటనే హాస్పిటల్ రక్తనిధికి చేరుకుని రక్తదానం చేశారు. నాగరాజ్ తక్షణమే స్పందించి రక్తదానం చేయించడంతో రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ఎంతోమంది ప్రాణాలను కాపాడుతున్న కోరుట్ల సేవాదళ్ అధ్యక్షుడు నాగరాజ్ ను, ఆయనతో పాటు పనిచేస్తున్న సభ్యులను ఎక్కలదేవి రాంచందర్, కోరుట్ల మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పాత్రికేయులు, యువజన సంఘాల నాయకులు అభినందించారు.

# ప్రమాద బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

## ఎస్బిఐ బ్యాంకు అధికారులు..



**నేటి సాక్షి,నారాయణపేట,, సెప్టెంబర్ 10 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని సంత బజార్ నందు ఎస్ బి ఐ బ్యాంకు వారి సమక్షంలో బీమా పథకంపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధానమంత్రి జీవన సురక్ష పథకములు, జీవిత బీమా, ప్రమాద బీమా, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన (పీఎంజేజేబుక్), ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన( పి ఎం ఎస్ బి వై ), అటల్ పెన్షన్ యోజన,మొదలగు పథకాల గురించి మరియు యోనా యాప్ గురించి, ఆర్ ఇ, కేవైసీ గురించి అలాగే సైబర్ క్రైమ్ నేరాల గురించి ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ గారు స్టాఫ్ అండ్ బీసీ ఎస్ , పంచాయతీ కార్యదర్శి గారు, మరియు గ్రామ పెద్దల ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## ఏపీఎం మండల మహిళా సమైక్య ఇన్చార్జి అధికారి చెన్నప్ప



**నేటి సాక్షి, నారాయణపేట సెప్టెంబర్ 10,( ఇమామ్ సాబ్ ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఆలోచనతో గ్రామాలలో మహిళా టైలర్ లను గుర్తించడం జరిగిందని మరికల్ మండల ఇన్చార్జి ఏపీఎం చెన్నప్ప తెలిపారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ వారి ద్వారా స్కూలు విద్యార్థుల ఏకరూప దుస్తులను మరికల్ మండలం లో 26 పాఠశాలలకు బాలురు 1418 మంది బాలికలు 1782 మంది మొత్తం 3200 మంది విద్యార్థులకు రెండవ జత మహిళ టైలర్ ద్వారా2025 ఆగస్టు 15 తేదీ నాటికి రెండు జతలు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సమర్పించటం జరిగిందని ఆయన వివరించారు.

# చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 10, ( ఇమామ్ సాబ్ ) :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని ఎలిగండ్ల గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి సాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం జరిగినది జిల్లా నాయకులు మరియు మండల నాయకులు చిన్న బాలు గారు మండల నాయకులు నాగరాజు చంద్రాయుడు మరియు ఎలిగండ్ల గ్రామ రజక సంఘం అధ్యక్షులు అనిల్ కుమార్ కార్యదర్శి మధు తిరుపతయ్య రామలింగయ్య రాము నరసింహ పెద్దలు యువకులు పి అనిల్ హనుమంతు ఎల్లప్ప గౌడు తదిదారులు పాల్గొనడం జరిగింది.

# అపోలో యూనిర్శిటీ విద్యార్థుల ఫిజియో ర్యాలీ

- **'హెల్దీ ఏజింగ్'పై అవగాహన కల్పించిన విద్యార్థులు**




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు: ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ది అపోలో యూనివర్శిటీ ఫిజియోథెరపీ విభాగం, అలైడ్ హెల్త్ సైన్సెస్ (ఎస్ ఓ ఎచ్ ఎస్) ఆధ్వర్యంలో బుధవారం "హెల్దీ ఏజింగ్ ఫిజియో ర్యాలీ" ఘనంగా నిర్వహించారు. చిత్తూరులోని కలెక్టర్ బంగ్లా వద్ద ప్రారంభమైన ర్యాలీని ముఖ్య అతిథులు భారత ఫిజియోథెరపిస్ట్‌ల సంఘం (ఐఎపి), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఎన్. కిషోర్ కుమార్, యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టర్ బంగ్లా నుంచి గాంధీ సర్కిల్ వరకు సాగిన ర్యాలీలో వందలాది విద్యార్థులు పాల్గొని "జాగ్రత్తలు పాటిద్దాం ఆరోగ్యంగా ఉందాం" అంటూ నినాదాలు చేశారు. గాంధీ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన సభలో డా. కిషోర్ కుమార్ మాట్లాడుతూ "ఈ సంవత్సరం ఫిజియోథెరపీ థీమ్ 'హెల్దీ ఏజింగ్'. వయసు పెరిగినా ఆరోగ్యంగా జీవించడానికి వ్యాయామం, ఫిజియోథెరపీ చాలా అవసరం. శస్త్రచికిత్స తర్వాత కోలుకోవడం నుంచి నాడీ సమస్యలు, కీళ్ళ వ్యాధులు, లైఫ్‌స్టైల్ సమస్యల వరకు ఫిజియోథెరపీ ఎంతో ఉపయోగపడుతుంది" అని వివరించారు. స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ కె.భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ – "ఫిజియోథెరపీ అనేది కేవలం చికిత్స మాత్రమే కాదు. వ్యాధులను ముందే నివారించడానికి, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇది ముఖ్యమైన సాధనం. సమాజంలో ఫిజియోథెరపీపై అవగాహన పెరిగితే ఆరోగ్యవంతమైన జీవన విధానం సాధ్యమవుతుంది" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అలైడ్ హెల్త్ సైన్సెస్ హెచ్.ఓ.డి డా. పి. సుచరిత, ఫిజియోథెరపీ కాలేజీ ప్రిన్సిపల్ డా. వి. కిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. ఎం.ఎల్. రమ్యకృష్ణ, ఫ్యాకల్టీ కో–ఆర్డినేటర్స్ డా. అజిత్ కుమార్, డా. అమర్నాథ్, అధ్యాపకులు, స్టూడెంట్స్ యోగా క్లబ్, హెల్త్ క్లబ్, ఫిజియోథెరపీ, అలైడ్ హెల్త్ సైన్సెస్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తిమ్మాపూర్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



**ఎస్సై జె.రమేష్..**

**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** చందుర్తి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంను ఎస్ఐ జె.రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలతో శాంతి భద్రతలు, సామాజిక సమస్యలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ..ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, ముఖ్యంగా %ఞ్రాఖ% యాప్‌ల ద్వారా జరిగే మోసాలకు ఎవరూ గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తెలియని లింకులు క్లిక్ చేయడం, అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం వలన వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ అకౌంట్ నంబర్లు మోసగాళ్లకు వెళ్లిపోతున్నాయని హెచ్చరించారు. అలాగే ఫోన్ ద్వారా %ఞ్రా%లు అడిగే వారు, బ్యాంకు ఉద్యోగులమని చెప్పే మోసగాళ్లపై నమ్మకం ఉంచవద్దని, ఏవైనా అనుమానాస్పద కాల్స్ లేదా యాప్‌ల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని గ్రామస్థులను కోరారు. యువత గంజాయి, మత్తు పదార్థాలు, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఇవి వ్యక్తిగత జీవితాన్ని, కుటుంబాన్ని, సమాజాన్ని దెబ్బతీసేలా చేస్తాయని హెచ్చరించారు. విద్య, ఉపాధి వైపు దృష్టి పెట్టి సక్రమమైన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సామాజిక సమస్యలను చొరవ తీసుకుని పరిష్కరించుకోవాలని ఎస్ఐ రమేష్ పిలుపునిచ్చారు.

# ఉత్తమ ఉపాధ్యాయూరాలుగా ఆకుల రజిత

- **చందుర్తి మండల ఉత్తమ ఉపాధ్యాయూరాలుగా ఆకుల రజిత ఎంపిక...**
- **అభినందించిన తోటి అధ్యాపక బృందం..**




**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసే ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుకు చందుర్తి మండలం లింగంపేట గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఆకుల రజిత ఉత్తమ మండల ఉపాధ్యాయురాలుగా ఎంపికయ్యారు.మండల విద్యాధికారి వినయ్ కుమార్ ,తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ రాధ మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లచ్చిరెడ్డి చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

**ఈ సందర్భంగా తోటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ...**

బడి అనే నారుమడిలో విద్య అనే విత్తనం వేసి... అక్షరం అనే నీరు పోసి ... చెడు అనే కలుపు తీసి... మంచి నీతి అనే ఫలాన్ని సమాజానికి అందించే వారే ఉపాధ్యాయులు. అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించి, జ్ఞానమనే వెలుగును ప్రసాదించే చైతన్య శిల్పి గురువు. సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు. అందుకే మన సమాజంలో అమ్మా నాన్నల తరువాతి స్థానం గురువులకు ఇచ్చారు. సంప్రదాయాలకు పెద్ద పీట వేసి మన దేశంలో గురువులకు ఉన్నత స్థానం ఇచ్చారు. అందుకే ప్రతి ఏడాది సెప్టెంబర్ 5 వ తేదీన జాతీయస్థాయిలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపు కుంటున్నాము. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, తోటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బానిసత్వానికి ఎదురొడి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ




**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి సెప్టెంబర్ 10:** బానిసత్వానికి ఎదురోడి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక.మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు నల్లబెల్లి మండల కేంద్రంలో రజక సంఘం అధ్యక్షులు రాపాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రజక సంఘం డివిజన్ అధ్యక్షులు నాగేల్లి మొగిలి, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ తెలంగాణ తొలి భూపోరాట వీర వనిత నిజాం రజాకర్ల అరాచకాలకు నిరంకుశత్వానికి, బానిసత్వానికి ఎదురోడి నిలిచిన ఉద్యమ కాగడ చాకలి ఐలమ్మ. చరిత్రలో చిట్యాల ఐలమ్మ పాత్ర వెలకట్టలేనిది అన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న సంకల్పంతో ఊరికి ముందు విగ్రహ ప్రతిష్ట చేయాలని తెలుపుకొచ్చారు. ఈ కార్యక్రమానికి వైనాల వీరస్వామి, జన్ను జయరాజు, రాజారాం, సామల దేవేందర్, బొడిగ సమ్మాలు, బూస సదయ్య, గుమ్మడి వేణు, మామిళ్ళ రాజు, వైనాల రాజు, కామన్ మ్యాన్ మధు, మండల,గ్రామ, రజక సంఘం నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
11 సెప్టెంబర్2025


# కల్వకుంట్ల విద్యాసాగర్ రావుపై కవిత సంచలన ఆరోపణలు

- కల్వకుంట్ల V/S కల్వకుంట్ల
- తెలంగాణ రాజకీయాల్లో మరోసారి పేలుతున్న మాటల తూటాలు
- భారత రాష్ట్ర సమితి (బారాస) బహిష్కృత నేత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేరుతో కొన్ని సంచలన ఆరోపణలు
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వైనం




**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత జగిత్యాల బారాస జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు లక్ష్యంగా తాజాగా ఆరోపణలు రావడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.

### అవేంటంటే.?

సోషల్ మీడియాలో ప్రచారమవుతున్న సమాచారం ప్రకారం, కవిత చేసినట్లుగా చెబుతున్న ప్రధాన ఆరోపణలు ఇవి:

### 1...2008 క్రాస్ ఓటింగ్ వ్యవహారం:

2008లో జరిగిన ఎన్నికల్లో, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఎంఎల్సీ ఎన్నికల్లో రూ. 8 కోట్లు తీసుకుని, బారాస జారీ చేసిన విప్ ను ధిక్కరించి పార్టీ బలపరిచిన అభ్యర్థిని ఓడించేందుకు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారని కవిత ఆరోపించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయం తెలుసుకున్న కేసీఆర్ అప్పట్లో ఆయనను ఆరు నెలల పాటు పార్టీ నుంచి సస్పెండ్ చేశారని కూడా పేర్కొన్నారు.

### 2. క్లబ్ భూముల అమ్మకం:

జగిత్యాల జిల్లా మెట్‌పల్లికి సంబంధించిన ఒక క్లబ్‌ను, దాని విలువ □8 కోట్లు ఉండగా, కేవలం □3.6 కోట్లకే విద్యాసాగర్ రావు తన అనుయాయులకు కట్టబెట్టారని మరో తీవ్రమైన ఆరోపణ వెలుగులోకి వచ్చింది. ఈ ఆరోపణలు ఇప్పుడు తెరపైకి రావడం వెనుక ఉన్న రాజకీయ ప్రయోజనం ఏమిటి.? ఇటీవల విద్యాసాగర్ రావు, కవితను విమర్శించినందుకే ఈ పాత పాపాలను తవ్వితీశారా.? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఆరోపణలు ఇప్పుడు తెరపైకి రావడానికి గల కారణాలపై రాజకీయ విశ్లేషకులు పలు రకాలుగా స్పందిస్తున్నారు.

### సమయంపై సందేహాలు

2008 నాటి క్రాస్ ఓటింగ్ ఆరోపణ నిజమే అయితే, ఆ తర్వాత విద్యాసాగర్ రావును పార్టీలోకి తిరిగి తీసుకుని, ఎమ్మెల్యేగా, జిల్లా అధ్యక్షుడిగా కీలక పదవులు ఎందుకు ఇచ్చారనే ప్రశ్న తలెత్తుతోంది. ఇన్నేళ్ల తర్వాత ఈ పాత విషయాన్ని ఇప్పుడు బయటపెట్టడం వెనుక రాజకీయ వ్యూహం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### ఈ ఆరోపణల వెనుక ఎవరున్నారు.?

ఈ ఆరోపణలను కవితే స్వయంగా చేశారా.? లేక ఆమె పేరును అడ్డం పెట్టుకుని ఎవరైనా రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నారా.? అనే కోణంలో కూడా చర్చ జరుగుతోంది. ఇటీవల జగిత్యాలలో జరిగిన ఒక కార్యక్రమంలో విద్యాసాగర్ రావు, కవితను ఉద్దేశించి కొన్ని విమర్శలు చేసినట్లు సమాచారం. ఆ సమావేశంలో విద్యాసాగర్ రావు 'కవితకు మతిభ్రమించిందని' విమర్శలు గుప్పించాడు. దీనికి ప్రతిస్పందనగానే ఈ ఆరోపణలు బయటకు వచ్చి ఉండవచ్చని పలువురు భావిస్తున్నారు.

### పొక్కుతున్న అంతర్గత విభేదాలు

ఈ పరిణామం బారాస పార్టీలోని అంతర్గత విభేదాలను మరోసారి బహిర్గతం చేస్తోంది. కల్వకుంట్ల కుటుంబానికి చెందిన నేతల మధ్య ఇలాంటి బహిరంగ ఆరోపణలు రావడం పార్టీ శ్రేణుల్లో గందరగోళానికి దారితీస్తోంది. మొత్తంమీద, ఈ ఆరోపణలు నిజమో కాదో తేలాల్సి ఉంది. అయితే, ఈ వ్యవహారం జగిత్యాల జిల్లా రాజకీయాలతో పాటు, రాష్ట్ర బారాసలోనూ ప్రకంపనలు సృష్టిస్తోంది. రానున్న రోజుల్లో ఈ ఆరోపణలపై ఇరువర్గాల నుంచి ఎలాంటి స్పందన వస్తుందో, ఈ రాజకీయ వివాదం ఏ మలుపు తీసుకుంటుందో వేచి చూడాలి.

### రాబోయే పరిణామాలు ఎలాఉండవచ్చు.?

ఈ ఆరోపణల పర్వం కేవలం ఒక సోషల్ మీడియా పోస్ట్‌తో ఆగిపోయేలా లేదు. ఇది బారాస పార్టీలో, ముఖ్యంగా జగిత్యాల జిల్లా రాజకీయాల్లో తీవ్రమైన పరిణామాలకు దారితీయవచ్చు. కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించే అవకాశం ఉంది. ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి, తనపై జరుగుతున్నది రాజకీయ కుట్ర అని, కవిత పేరును వాడుకుని కొందరు తన ప్రతిష్టకు భంగం కలిగించాలని చూస్తున్నారని ఆరోపించవచ్చు. అవసరమైతే పరువు నష్టం దావా వేస్తానని కూడా హెచ్చరించే అవకాశం ఉంది. ఈ వివాదం పార్టీకి నష్టం చేకూర్చేలా ఉందని భావిస్తే, అధిష్టానం జోక్యం చేసుకుని విద్యాసాగర్ రావు ను జిల్లా అధ్యక్ష పదవి నుంచి తొలగించవచ్చు. లేదా ప్రస్తుత ఎంఎల్ఏ విద్యాసాగర్ రావు తనయుడు కల్వకుంట్ల సంజయ్ జోక్యం చేసుకుని కేటీఆర్ తో తనకున్న సాన్నిహిత్యాన్ని ఉపయోగించుకుని తన తండ్రిపై ఎలాంటి వేటు పడకుండా కాపాడుకోవచ్చు. అయితే, కవిత ఇప్పటికే పార్టీ నుంచి బహిష్కరణకు గురైనందున, అధిష్టానం విద్యాసాగర్ రావుకే మద్దతుగా నిలిచే అవకాశాలు ఎక్కువ. ఈ వివాదం జగిత్యాల జిల్లా బారాసలో వర్గపోరును మరింత తీవ్రతరం చేస్తుంది. విద్యాసాగర్ రావు వ్యతిరేక వర్గం ఈ ఆరోపణలను ఆయుధంగా చేసుకుని ఆయనను జిల్లా అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని ఒత్తిడి తీసుకురావచ్చు. ఇది పార్టీ శ్రేణులను రెండుగా చీల్చే ప్రమాదం ఉంది.

# పెండింగ్లో ఉన్న రీయింబర్స్మెంట్స్ విడుదల చేయాలి



- **ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కేంద్రంలో వివిధ కళాశాలలో నూతన కమిటీ ఎన్నిక**

**నేటి సాక్షి ప్రతినిధి( సుధాకర్ గౌడ్ ) చేవెళ్ల న్యూస్ :**చేవెళ్ల కేంద్రంలోని వివిధ కళాశాలలో నూతన కమిటీ ఎన్నిక.ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సభ్యుడు మాల చందు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్ హాజరై మాట్లాడుతూ.విద్యారంగ సమస్యలు ఎక్కడవేసిన గొంగడి అక్కడై అనే విదంగా విద్యారంగ సమస్యలు ఉన్నాయన్నారు. వెంటనే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. గత ప్రభుత్వము కాలయాపన చేసిన విధంగా ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేయకుండా మాటల వరకే పరిమితం అయిందన్నారు. స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులను కాలేజీ యాజాన్యాలు తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం చేవెళ్ల మండల కేంద్రంలో వివిధ కళాశాల లో కమిటీని ఎన్నుకోవటం జరిగిందన్నారు. వివేకనంద జూనియర్ కాలేజ్ అధ్యక్షులుగా మణికంఠ, కార్యదర్శిగా చరణ్ ను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఉపాధ్యక్షులుగా రామ్, అవినాష్, బాలరాజ్, హర్ష, సహాయ కార్యదర్శులుగా వరుణ్, భాను, శ్రీకాంత్, వెంకటేష్, వినయ్, వంశీ, వరుణ్, మధుసూదన్,శివ, లతో పాటు 20మందితో కమిటీ ఎన్నుకోవటం జరిగిందన్నారు. డిగ్రీ కాలేజ్ కమిటీ అధ్యక్షుడుగా వేణు యాదవ్, కార్యదర్శి అల్తాఫ్, ఉపాధ్యక్షుడిగా తరుణ్, హరీష్, హాయ్ ప్రదీప్, సాయి చరణ్, సహాయ కార్యదర్శిగా విజయ్, భరత్, శేఖర్, వంశీ, ధనుష్, లతో 16మందితో కమిటీ ఎన్నుకోవడం జరిగింది.

# ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనం చాకలి ఐలమ్మ..!



### బీఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మకి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ యస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన ధీరవనిత,తెలంగాణ సాయుధపోరాటంలో రజాకారుల దోపిడిని ఎదిరించి రోకలి బండను ఎత్తి ఎదిరించి,ఒక్కచెత్తో కోడవలి పట్టి మావోయిస్టుల సిద్ధాంతాన్ని నమ్మిన అలుపెరగని ధైర్యశాలిని,మహిళ ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనం చాకలి ఐలమ్మ అనీ బీఆర్ఎస్ సినియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,నిమ్మశెట్టి విజయ్,మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజులు అన్నారు. ప్రజల కోసం భూస్వాములను ఎదిరించి మహిళ ఐనా వెనకడుగు వేయకుండా తన తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ అనీ కొనియాడారు,నేటి ప్రజాస్వామ్యంలో ఎక్కడైతే అణిచివేతకు నియంతృత్వానికి గురైతే ఆమె చాకలి చూపిన ధైర్యమే స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రూరల్ మండల అధ్యక్షులు గోస్కుల రవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్,మారం కుమార్, నీలం శేఖర్, జోగిని శంకర్, సిరిగిరి చందు, గోలి మహేష్, మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాస్,కృపాల్,మంతె సందీప్,పర్వేజ్, అంజత్ పాషా,అంజయ్య,షాహిద్,దేవరాజు,అరుణ్, పోతు అనిల్,సయ్యద్ బాబా,పులి రవి, రాధాకిషన్ రావు,ప్రేమ్ చారి,రాకేష్,మధు,కలీల్ తదితరులు..

# కోయిల్ సాగర్ ప్రాజెక్టులో నిలకడగా నీటిమట్టం

### ఆయకట్టుకు కొనసాగుతున్న నీటి సరఫరా



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 10:** మహబూబ్ నగర్ జిల్లా లోని ప్రధాన ప్రాజెక్టు అయిన దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ భారీ నీటిపారుదుల ప్రాజెక్టులో బుధవారం నీటిమట్టం నిలకడగా ఉంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్తోమత 32.5 ఫీట్లు. అయితే ప్రస్తుతం ప్రాజెక్టులో 31.9 ఫీట్లు నీరు ఉంది. ఇది ఇలా ఉండగా ప్రాజెక్టు నుండి కుడి, ఎడమ కాలువల ద్వారా ఆయకట్టుకు సాగునీటి సరఫరా కొనసాగుతుంది. దీంతో ఆయకట్టు రైతులు ముమ్మరంగా సేద్యం పనులు చేసుకుంటున్నారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతమైన గుండుమాళ్ పరిసర ప్రాంతాల్లో మంగళవారం రాత్రి భారీ వర్షం కురవడంతో ప్రాజెక్టులోకి నీరు క్రమేపి వచ్చి చేరుతుంది.

# దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు

**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 10 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు బుధవారం రైతులు 5 క్వింటాళ్ల ఆముదాలను విక్రయానికి తీసుకువచ్చారు. వీటికి కింటాల్ కు అత్యధికంగా రూ. 5659 ధర పలికింది. అలాగే అతి తక్కువగా కూడా అంతే ధర పలికింది. అలాగే 29 క్వింటాళ్ల ఉల్లిని రైతులు విక్రయానికి తీసుకువచ్చారు. వీటికి క్వింటాల్ కు అత్యధికంగా రూ. 1650 ధర పరికింది. అతి తక్కువగా రూ. 1050 పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

# రైతులకు తాగునీటి వసతి ఏర్పాటు చేయాలి

### దన్వాడ మండల మాదాసి కురువ ఎస్సీ సంక్షేమ ప్రచార కార్యదర్శి కురువ నవీన్ కుమార్



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 10 :** రైతుల కోసం, సేదా తిరటానికి, టెంట్లు మరియు త్రాగునిటీ వసతి ఏర్పాటు చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా యూరియా బాస్థల కోసం, పడిగాపులు గస్తున్న రైతుల కోసం, సింగిల్ విండో కార్యాలయాల వద్దా టెంట్లు మరియు త్రాగటానికి తాగునిటీ వసతి ఏర్పాటు చేయాలనీ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ధన్వాడ మండల మదారి మదాసి కురువ సంఘం తరపున, నేను డిమాండ్ చేస్తున్నాను.లేని, యెడల రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమం లు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వంనీ హెచ్చరిస్తున్నాము.

# ఆధ్యాత్మిక పెంపొందించేందుకే గిర్నార్ దత్త పాదయాత్ర



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ఆధ్యాత్మికతను పెంపొందించడానికి గిర్నార్ దత్త క్షేత్రం పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ తెలిపారు బుధవారం వెయ్యి కిలోమీటర్ల పాదయాత్ర పూర్తిచేసుకున్నారని ఒక ప్రకటనలో తెలిపారు ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లాలో జూలై 10న గురు పౌర్ణమి పురస్కరించుకొని వితంరాజుపల్లి ప్రారంభించారని తెలిపారు ఈ యాత్ర త్రయంబకేశ్వర్ మందిర్ వరకు కొనసాగుతుందని అన్నారు ఈ యాత్రలో వందలాది దేవాలయాలను సందర్శించామని తెలిపారు మానవాళి శ్రేయస్సు, ప్రకృతి పునరుద్ధరణ,గోసంతతి అభివృద్ధి కోసం ఈ యాత్రను చేస్తున్నట్లు పేర్కొన్నారు ఈ క్రమంలో వందలాది ఆలయాలు సందర్శించి భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతులు పంచారు వేలాదిమంది భక్తులు ఆశీర్వాదాలు పొందారన్నారు ఈ యాత్రలో భాగంగా దారి పొడవునా గ్రామ గ్రామాన భక్తులు కడుపునిండా అన్నం పెట్టి తమ కుటీరాలలో ఆశ్రయం ఇచ్చి సేవలో పాలుపంచుకున్నారు స్వామీ సేవ చేసిన స్వామీజీకి సేవలు అందించిన భక్తులకు మంగళ శాసనాలు తెలియజేశారు

# మరికల్ లో భారీ వర్షం



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 10 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో బుధవారం మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో భారీ వర్షం కురిసింది. ఈ భారీ వర్షం కురవడంతో అరగంట పాటుగా రోడ్లపై వర్షం నీళ్లు జలదిగ్బంధమయ్యాయి. మరికల్ మండల పరిధిలోని అప్పంపల్లి, పల్లె గడ్డ, తీలేరు, ఎలిగండ్ల, మాద్వార్, ఇబ్రహీంపట్నం, పెద్ద చింతకుంట, వెంకటాపూర్ తదితర గ్రామాలలో వర్షాలు కురవడం జరిగింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# ధైర్యసాహసాలకు మారు పేరు చాకలి ఐలమ్మ

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**

**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** ధైర్యసాహసాలకు మారు పేరు చాకలి ఐలమ్మ అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమనికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై వారి చిత్రాపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణలో సామాజిక న్యాయం కోసం పోరాడిన అగ్రగామి మహిళా యోధురాలని, ఆమె ధైర్యసాహసాలు నేటి తరానికి ప్రేరణనిస్తున్నాయని పేర్కొన్నారు. ఐలమ్మ చూపిన మార్గంలోనే సమాజం ముందుకు సాగాలంటూ తెలిపారు వారి చేసిన పోరాటాలు గౌరవించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కోటి మహిళ కళాశాలకు వారి పెరు పెట్టి గౌరవించి,వారి కుటుంబ సభ్యులకు రాజకీయంగా గుర్తింపు ఇచ్చిందని



పేర్కొన్నారు. ఈ తరం యువత వారి ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకపోవలని సూచించారు..

# గాయత్రి దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరన

**ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ ( పూరేళ్ళ బాపు ) :** జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శ్రీ భక్త మార్కండేయ దేవాలయం పద్మశాలి సేవా సంఘం వారి ఆద్వర్యంలో శ్రీ గాయత్రి దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భోగ గంగాధర్,ఉపాధ్యక్షులు భోగ రాజ్ కుమార్,ప్రధాన కార్యదర్శి గాదసు రాజేందర్,సహాయ కార్యదర్శి మానపురి మహేష్, కోశాధికారి ప్రభాకర్, డైరెక్టర్ లు,మాజీ కౌన్సిలర్ కుసరి అనిల్,మాజీ సర్పంచ్ బాల ముకుందం,శ్రీనివాస్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు షకీరప్ప వర్ధంతి

**పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి.**



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 10 :** పేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని మన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు సకిరప్ప గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి స్వగృహం వెళ్లి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెలగుంది వీరన్న,పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, మండల ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గొల్ల రాజు, నాయకులు కుమ్మరి చెన్నప్ప గొల్ల ఆంజనేయులు శ్రీ రామకృష్ణారెడ్డి,టైసన్ రఘు, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాసులు, పెంట మీద రాఘవేంద్ర, మరికల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాటెకొండ ఆంజనేయులు, నాయకులు పి. రామకృష్ణ, గోవర్ధన్, పి. సత్యనారాయణ, వెంకటేష్, టైలర్ వీరన్న, గౌరీ శంకర్, మహేష్ కుమార్, టీచర్ భద్రప్ప, కుమ్మరి చెన్నప్ప, గొల్ల రాజు, మరికల్ మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధన్వాడలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు




**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 10 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర రజక సంఘం ఆధ్వర్యంలో కమిటీ హాల్ లో వీరనారి చాకలిఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పటేల్ నరసింహులు గారు మండల అధ్యక్షుడు ఎర్ర బాలరాజు గారు పట్టణ అధ్యక్షులు గంజి బట్టల బాలయ్య ఉపాధ్యక్షుడు కొండన్న టి బాలయ్య ప్రచార కార్యదర్శి డి శ్రీనివాసులు కార్యవర్గ సభ్యులు టీ బాలకిష్టయా భాస్కర్ ఎ శ్రీనివాస్ వరస్వామి బాలప్ప వెంకట్ రాములు కోతి కురుమూర్తి జమున్నా లక్ష్మి మాణిక్యమ్మ భారతీ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణంలో ఇసుక బజార్



- **ఇసుక దోపిడీని అరికట్టేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం**
- **జగిత్యాల కేంద్రంలో ప్రారంభించిన సంక్షేమ శాఖ మంత్రి : అడ్లూరి**
- **'ఇసుక బజార్' లను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లాకేంద్రంలోని వాణినగర్ లో ప్రభుత్వ ఖనిజాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం 'ఇసుక బజార్'ను ప్రారంభించారు.

**ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు..**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ప్రజలకు ఇసుక అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతుందని అందుకుగాను 'సాండ్ బజార్'లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సాండ్ బజార్ ల ద్వారా ప్రజలకు తేలికగా ఇసుక లభిస్తుందని, స్టాక్ పాయింట్ల వద్ద 800 చెల్లిస్తే ఇసుక ఇంటికే వస్తుందని తెలిపారు. అదేవిధంగా ఇసుక దోపిడీని, దళారీ వ్యవస్థను అరికట్టేందుకు సాండ్ బజార్ లు దోహదపడుతాయని తెలిపారు.స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక తరలించడానికి లారీలు అందుబాటులో ఉంటాయని, ఇవి 24 గంటలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకుంటున్న లబ్దిదారులకు ఇసుక కొరత లేకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఇదివరకే హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో సాండ్ బజార్ లు ఏర్పాటు ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని అవి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు.

**కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ**

జగిత్యాల ప్రాంతం వారు సాండ్ బజార్ లను సద్వినియోగం కలెక్టర్ బి. సత్యప్రసాద్ చేసుకోవాలని కోరారు. జిల్లాలో కోరుట్ల, కథలాపూర్, ఇబ్రహీంపట్నం ఏరియాలో మాత్రమే ఇసుక రీచ్ లు ఉన్నందున జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు ఇసుక కొనుగోలు చేయడం భారంగా మారిందని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం తెలంగాణ ఖనిజాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలో ముడున్నర ఎకరాల్లో ఇసుక బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. స్వంత అవసరలకు ఇసుక ఉపయోగించుకునే వినియోగదారులు స్థానిక ఎమ్మార్వో వద్ద రూ. 800 చలాన రూపంలో చెల్లించి ఇసుక పొందాలని తెలిపారు. రవాణా వాహనాలకు, కూలీలకు అదనపు రూపాయలు వినియోగదారులే చెల్లించాలని తెలిపారు. త్వరలో వెల్గటూర్ మండలంలో ఇసుక బజార్ ఏర్పాటుకు పరిశీలన చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మాత్రం ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఉచితంగా ఇసుక లభిస్తుందని తెలిపారు. అనుమతులు లేని ఇసుక అక్రమ రవాణపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో.... జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి టిజిఎండిసి జనరల్ మేనేజర్ శ్రీనివాస్, అదనపు కలెక్టర్ బిఎస్. లత, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, ప్రాజెక్ట్ అధికారి వినయ్, మరియు సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# హెయిర్ బస్ డ్రైవర్ యునియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

- **హెయిర్ బస్ డ్రైవర్ యునియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక**

**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా కేంద్రం లో బుధవారం రోజున హెయిర్ బస్ డ్రైవర్ యునియన్ అసోసియేషన్ సమక్షంలో కోత్త కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగినది.గౌరవ అధ్యక్షులుగా,ఈ.నరేష్ అధ్యలలుగా పి.వి రమణ ఉపాదక్షులుగా కె తిరుపతి. దావుల రాకేష్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా,యం రమేష్,యం.స్వామి క్యాషియర్గా,ఆర్ రాజన్న ప్రచార కార్యదర్శిలుగా, ఎ.రాకేష్ కె.రాజన్న, యం.డి అజ్జు జి.తిరుపతి సలహదారులు కె.అంజయ్య డి.నరేష్ ఎ.లక్ష్మణ్ కే.గంగాధర్ బి.ప్రశాంత్ సిహెచ్. నర్సయ్య లను ఎన్నుకోగా నూతన హెయిర్ బస్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు పి.వి.రమణ ఏకగ్రీవంగా ఎన్నికొవడం జరిగింది.ఈసందర్భంగా మాట్లాడుతూ మన హైర్వర్స్ డ్రైవర్ సోదరులందరూ క్రమశిక్షణతో మన డ్రైవింగ్ పట్ల ఏకాగ్రతతో బస్సు నడపాలని ప్రయాణ



ికులను సమయపాలనలో గమ్య స్ధానాలకు చేర్చేలని బస్సు నడిపేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లో సెల్ ఫోన్ తో మాట్లాడొద్దని తెలిపారు. నాకు ఇంతటి గొప్ప బాధ్యతను కల్పించినదుకు నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నాతోటి డ్రైవర్ సోదరులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు

# మా ఊరులో కుక్కలున్నాయి జాగ్రత్త..



**భయం గుప్పెట్లో ప్రజలు..**

**నేటి సాక్షి పాలేరు , సెప్టెంబర్ 10 :** విశ్వాసానికి ప్రతీకగా చెప్పుకోవాల్సి వస్తె గ్రామసింహం( కుక్కలతోనే) తో పోల్చుతాం.. కానీ ఇప్పుడు వీధీ కుక్కల గురించి చెప్పుకోవాల్సి వస్తె వామ్మో కుక్కలా అంటున్నారు.. ఇప్పుడు ఎక్కడ చూసినా రోడ్లపై వీధీ కుక్కలు పదుల సంఖ్యలో దర్శనం ఇస్తున్నాయి.. అంతేనా రోడ్లపై తిరగడుతూ వచ్చే పోయే పాదచారులను ,వాహనదారులను వెంబడిస్తూ ప్రాణాల మీదకు తెస్తున్నాయి. ఇటీవల కూసుమంచి మండలం నరసింహులగూడెం గ్రామంలోనీ వీధీ కుక్కలు చిన్న పిల్లలతో ద్విచక్ర వాహనంపై వస్తున్న ఫ్యామిలీని వెంబడించడంతో భయంతో బైక్ స్పీడ్ పెంచి తప్పించుకున్నారు.. కానీ ఆ భయంతో స్పీడ్ లో ద్విచక్ర వాహనం అదుపు తప్పితే జరిగే ప్రమాదం ఊహించుకోవడానికి కూడా భయానకంగా ఉంది.. రాత్రి అయింది అంటే ఆ గ్రామం నుండి ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్ళాలి అంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. కుక్కలు వెంటపడడంతో చాలా మంది వాహనదారులు కింద పడి గాయాలపాలయ్యారు.. గ్రామంలోని వ్యక్తులు కూడా కుక్కలను చూసి భయంతో వణికి పోతున్నారు అంటే అర్ధం చేసుకోవచ్చు.. ఇలాగే చూస్తూ ఉంటే ఏదో ఒకరోజు ఎవరికో ఒకరికి ప్రాణాల మీదకు వచ్చే అవకాశం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. అధికారులు స్పందించి తమ గ్రామంలోని వీధీ కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు..

# పట్టుపురుగుల పెంపకం పై రైతులకు అవగాహన



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాలు):** చిత్తూరు జిల్లా,వెదు- రుకుప్పం మండలం పెరుమాళ్ళ పల్లి రైతు సేవా కేంద్రం నందు పట్టు రైతులకు "నా పట్టు నా అభిమానం " పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా సీరికల్చర్ జాయింట్ డైరెక్టర్ పద్మమ్మ ,సెంట్రల్ సిల్క్ బోర్డు శాస్త్రవేత్త డాక్టర్ భరత్,అసిస్టెంట్ డైరెక్టర్ గీతా రైతులు కి పట్టు పురుగులు పెంపకం మీద అవగాహన పెంపొందించుకోవాలని కోరారు, సిల్క్ బోర్డు శాస్త్రవేత్త డాక్టర్ భరత్ రైతులకు పట్టు పురుగుల గురించి పెంపకం నందు వచ్చే సమస్యలు పట్టు పురుగుల రెరింగ్ గది నందు వచ్చేటువంటి వ్యాధులు డిసిన్ఫెక్షన్ గాలులో తేమ శాతం మరియు ఉష్ణోగ్రత గురించి అవగాహన కల్పించడమైనది. మల్బ రి తోటలు పెంపకం నందు వాడే ఎరువుల యాజమాన్యం మరియు భూసార పరీక్ష గురించి రైతులకు వివరించడం జరిగినది. కొత్త రైతులకి ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ మీద చిత్తూరు డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ గీతా తెలియచేసారు ఈ కార్యక్రమం నందు సిరికల్చర్ అధికారి వెంకటలక్ష్మి ,గణేష్ , సిబ్బంది,పెరుమాళ్ళ పల్లి సర్పంచ్ శశి ఆనంద్ రెడ్డి, ఎంపీటీసీ విజయ్ శేఖర్ రెడ్డి,ఇతర రైతులు, పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్ళాలి

- **భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా శాఖ**
- **సేవా పక్వాడ జిల్లా స్థాయి కార్యశాల**



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ ( పూరెళ్ల బాపు ) :** జిల్లా అధ్యక్షులు లిరాచకొండ యాదగిరి బాబు సేవా పక్షం ద్వారా ఈనెల 17వ తేదీ నుండి సెప్టెంబర్ రెండు వరకు బూతు స్థాయి నుండి జిల్లా వరకు ప్రతి వార్డులో భారతీయ జనతా పార్టీ చేసినటువంటి మరియు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్ళాలి అన్నారు సెప్టెంబర్ 17వ తేదీన గౌరవ దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి జన్మదినం పురస్కరించుకొని ప్రతి నియోజకవర్గంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలి 18 తేది నాడు ఆత్మనిర్బర భారత్ బికిస్త భారత్ అంశాలపై మహిళా మోర్చా ఆధ్వర్యంలో అసెంబ్లీ స్థాయి లో చిత్రలేఖన పోటీలను నిర్వహించాలని మరియు స్వచ్ఛభారత్ శక్తి కేంద్రం స్వచ్ఛభారత్ చేయడానికి వివిధ ప్రదేశాలలో చేయాలని అలాగే 21తేదీ నాడు నమో మారతాన్ జీవ మూర్తి ఆధ్వర్యంలో యువత విద్యార్థులను భాగస్వామ్యం చేయాలని మరియు 20వ తేదీ నాడు బూత్ స్థాయిలో మొక్కలు నాటడం దీన్ దయాల్ జి కి నివాళులర్పించి కార్యక్రమాలు చేయాలని అదేవిధంగా 27 తారీఖు నాడు దివ్యాంగులకు సన్మానం ఉపకారణాల పంపిణీ నిర్వహించాలని 28వ తారీఖు నాడు విశిష్ట పద్మశ్రీ పద్మభూషణ్ పద్మ విభూషణ్ అవార్డు పొందినటువంటి వ్యక్తులకు సన్మాన కార్యక్రమం రెండవ తారీఖు నాడు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఖాదీ షాపులలో ఖాదీ ఉత్పత్తులను కొనుగోలు చేసే విధంగా చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు వడ్డేపల్లి శ్రీనివాస్ నలువాల, తిరుపతి పిల్లి శ్రీనివాస్, కన్నం అంజయ్య, ఎర్ర లక్ష్మి. గుంటుక సదాశివ్ మరియు జిల్లా సేవ కన్వీనర్ రాగిల సత్యనారాయణ కుమార్ దశరథరెడ్డి దివాకర్ తదితరు పాల్గొన్నారు

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ఎన్నికపట్ల సంబరాలు

- **జగిత్యాలలో స్వీట్లు పంపిణీ చేసిన భారత్ సురక్ష సమితి నాయకులు**



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ ( పూరేళ్ళ బాపు ) :** భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం సంబరాలు నిర్వహించారు. నేషనల్ డెమొక్రటిక్ అలయెన్స్ (ఎన్డీఏ) తరఫున పోటీ చేసిన చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన సందర్భంగా స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఏ సి ఎస్ రాజు మాట్లాడుతూ ఇండియా కూటమి పక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్రెడ్డిపై ఆయన ఘన విజయం సాధించడం శుభపరిణామమన్నారు. రాధాకృష్ణన్ 452 ఓట్లు సాధించగా జస్టిస్ సుదర్శన్రెడ్డి 300 ఓట్లు పొందారని, ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన రాధాకృష్ణ ప్రజాజీవితంలో దశబ్దాల గొప్ప అనుభవ0 దేశ పురోగతికి గణనీయంగా దోహదపతుందన్నారు. విజయవంతమైన, ప్రభావవంతమైన పదవీకాలం కోసం మీకు మా భారత్ సురక్ష సమితి తరఫున శుభాకాంక్షలు తెలియ జేస్తున్నామని రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ర జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశినాథం ,జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్ ,చిట్ల గంగాధర్ ,మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి ,గంద్ర ప్రసాద్ రావు ,మ్యన మహేష్ ,వేముల పోచమల్లు ,నరెందుల శ్రీనివాస్, వేముల దేవరాజం ,ఎడమల వెంకట్ రెడ్డి , అనపురం శ్రీధర్ ,గాధాసూ భూమన్న ,బండారి మల్లికార్జున్ ,వీరన్న ,కొత్తకొండ బాలన్న , విఠల్ ,సిరిపురం గంగారం,పరకుశం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరిసా మండల సమాఖ్య కార్యవర్గ సమావేశం




**నేటి సాక్షి నల్లబెల్లి సెప్టెంబర్ 10 :** నల్లబెల్లి మండల కేంద్రంలోని మదర్ థెరిసా మండల సమాఖ్య కార్యాలయంలో నెలవారీ కార్యవర్గ సమావేశం సంఘం అధ్యక్షురాలు జంగిలి మమత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏ డి ఆర్ డి ఓ రేణుకా దేవి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామ మహిళలు తప్పనిసరిగా మహిళా సంఘాల్లో సభ్యత్వం పొందాలని తెలిపారు. సంఘాల్లో చేరిన వారికి బ్యాంకు లింకేజి, స్త్రీనిధి ద్వారా రుణ సహాయాలు లభిస్తాయని, వాటి సహాయంతో ఆర్థికంగా ఎదిగి వారి కుటుంబాలను బలపర్చుకోవచ్చని వివరించారు. సంఘ పంచసూత్రాలను హాజరైన వారికి తెలియజేశారు క్రమం తప్పని సమావేశాలు. క్రమం తప్పని పొదుపులు,క్రమం తప్పని అప్పులివ్వడం, ఇచ్చిన అప్పులు వసూలు చేయడం, పుస్తకాలు క్రమం తప్పకుండా నింపుకోవడం. ప్రభుత్వం లక్ష్యం మహిళలను ఆర్థికంగా బలపరచడమేనని, ఇందుకు మహిళలకు పెట్రోల్ బంకులు, బస్ సేవలు, టీ స్టాల్స్, వస్తువుల ఉత్పత్తి కేంద్రాలు ఇవ్వబడతాయని వివరించారు. ఈ కార్యక్రమం లో ఫార్మ్ ఏపిఎం సారయ్య, ఏపిఎం సుధాకర్, ఎంఎస్ అధ్యక్షురాలు మమత,ఎంఎస్ కార్యదర్శి స్వప్న, కోశాధికారి మౌనిక, సిసి లు యాకుబ్, సాంబయ్య, వెంకట్, మహిళలు పాల్గొన్నారు.

# దసరా మహెూత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**నేటి సాక్షి విలేకరు ఆంధ్ర రాష్ట్రము, చిత్తూరు జిల్లా, చౌడేపల్లి :** చౌడేపల్లి మండలము, దిగువపల్లి గ్రామములో ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బోయకొండ దేవస్థానము నందు 23-09-2025 నుండి 02-10-2025 వరకు జరుగు దసరా మహెూత్సవమునకు సంబందించిన ఆహ్వాన పత్రికను పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి గౌరవనీయులు శ్రీ చల్లా రామచంద్ర రెడ్డి గారు మరియు చౌడేపల్లి మండల TDP అధ్యక్షుడు శ్రీ రమేష్ రెడ్డి (చిట్టి) గార్లచే నేడు అనగా 10-09-2025 వ తేది బుధవారము ఆవిష్కరణ చేసినారు. వీరికి దేవస్థాన ఉప కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి ఏకాంబరం గారు మరియు దేవస్థాన అర్చకులు తీర్థ ప్రసాదములు అందజేసినారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన కొండ ప్రశాంత్ రెడ్డి



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 10 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని ఆయా మండలాలలో మృతి చెందిన మృతుల కుటుంబాలను బుధవారం దేవరకద్ర నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు. కొత్తకోట పట్టణనికి చెందిన బిజెపి కార్యకర్త ఈశ్వర్ రెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆయన ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని కొండ ప్రశాంత్ రెడ్డి పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. అలాగే ప్రముఖ న్యాయవాది రావుల హేమవర్ధన్ రెడ్డి మాతృమూర్తి దశదిన కర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని వారి కుటుంబానికి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భరత్ భూషణ్, కొత్తకోట పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,సుబ్బిరెడ్డి వెంకట్రాంరెడ్డి,రాఘవేందర్ రెడ్డి, టీజీ మహేష్, శ్రీకాంత్ రెడ్డి, దాబా శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్. రఘు, బాలుల తో పాటు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండల రజక సంఘం అధ్యర్యంలో ఐలమ్మ వర్ధంతి



**నేటిసాక్షి/మంగపేట :** మండలం కేంద్రంలో మండల రజక సంఘం అధ్యర్యంలో బుధవారం చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి ప్రారంభించిన మండల అధ్యక్షులు నూతలకంటి రాజు అయన మాట్లాడుతూ నిజాం రజాకార్ల తోటి భూమి కోసం బుక్తి కోసం తెలంగాణ ప్రజల విముక్తి కోసం పోరాడిన వీరవనీత అని చిట్యాల ఐలమ్మ ను కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు పుణ్యం నాగలక్ష్మి గ్రామ శాఖ అధ్యక్షులు తాటి రమణ గట్టికొప్పుల ఉపేందర్ పుణ్యం వెంకటేశ్వర్లు వేల్పుల రమేష్ సురేష్ నూతులకంటి రమేష్ నరేష్ మహేష్ లోంక రాజు చల్మయ్య రాచకొండ గణేష్ పుణ్యం సాయి కొండపర్తి నగేష్ నూతులకంటి రాధికా అరుణ కొండపర్తి రమాదేవి. పర్వతాల పుష్మమ్మ రాచకొండ భరతమ్మ పాల్గొన్నారు.

# తెలంగాణ అంబెద్కర్ సంఘానికి మండల ఉపాధ్యక్షుడు రాజీనామ



**నేటిసాక్షి/మంగపేట :** మండలంలో తెలంగాణ అంబెద్కర్ సంఘం మండల ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు బానాల సతీష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంగపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో 2025 సెప్టెంబర్ 2 న తెలంగాణ అంబేద్కర్ సం ఘం మండల కమిటీ ఏర్పాటు చేసి ఆ కమిటీలో మండల ఉపాధ్యక్షునిగా బాణాల సతీష్ అనే నాకు పదవి ఇచ్చారు కానీ ఆ మండల కమిటీ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల శ్రీహరి అనుమతి లేకుండా వేయడంతో ఆ సంఘంలో పని చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకోవటం జరుగుతుందని రాష్ట్ర కమిటి తెలిపినందున నా ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేస్తూ నాకు మంగపేట తెలంగాణ అంబేద్కర్ సంఘం కమిటీకి ఎలాంటి సంబంధం లేదని తెలుపుతున్నాను.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# రోడ్లడాక్టర్ తో వేగంగా మరమ్మత్తులు పూర్తి

### కమిషనర్ ఎన్.మౌర్య



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లపై ఏర్పడిన గుంతలను ' రోడ్ డాక్టర్' యంత్రం ద్వారా త్వరగా పూడ్చ వచ్చునని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరంలో ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు ప్రత్యేకంగా తెచ్చిన రోడ్లడాక్టర్ పనితీరును బుధవారం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఏర్పడిన గుంతలను మనుషులతో పూడ్చేవారమని అన్నారు. అయితే నూతన టెక్నాలజీ తో సిద్ధం చేసిన రోడ్ల డాక్టర్ యంత్రం ద్వారా ఎప్పటికప్పుడు పూడ్చేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఈ యంత్రాన్ని సుమారు 1.50 కోట్లతో కొనుగోలు చేశామని తెలిపారు. తిరుపతి లో ఏర్పడే గుంతల్ని పూడ్చేందుకు నెలల తరబడి ఎదురు చూడాల్సిన అవసరం లేకుండా ఈ యంత్రం ద్వారా ఎప్పటికప్పుడు పూడ్చి వాహనదారుల రాకపోకలకు ఇబ్బందిలేకుండా చేయవచ్చని తెలిపారు. సీసీ రోడ్లు, తారు రోడ్లు పూడ్చేందుకు వినియోగిస్తారని తెలిపారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ లు తులసి కుమార్, గోమతి, డి.ఈ లు లలిత, మహేష్, వెంకట్ ప్రసాద్ ఉన్నారు.

# వేములవాడలో భవనంపై పిడుగు

### ఇంటిపై పిడుగు పడటంతో ఎలక్ట్రానిక్ వస్తువులు ధ్వంసం



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** వేములవాడ పట్టణంలో పిడుగుపాటు సంభవించడంతో ఒక ఇంట్లోని ఎలక్ట్రానిక్ వస్తువులు ధ్వంసమయ్యాయి. ఈ ఘటన పట్టణంలోని భగవంతరావు నగర్‌లో అకస్మాత్తుగా చిన్నపాటి వర్షం తో పిడుగుపాటు చోటుచేసుకుంది. భగవంతరావు నగర్‌లోని ఓ వ్యక్తి ఇంటిపై ఒక్కసారిగా పిడుగు పడటంతో ఇంట్లో ఉన్న టీవీ, ఫ్రిజ్, ఫ్యాన్ వంటి ఉపకరణాలు దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంలో ఇంటి పైభాగంలోని కొంత గోడ కూడా కూలిపోయింది. అయితే, అదృష్టవశాత్తు ఇంట్లో ఉన్నవారికి ఎటువంటి గాయాలు కాలేదు. ఈ ఘటనతో స్థానికులు భయపడిపోయారు. వర్షాకాలంలో ఇలాంటి ఘటనలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# చిన్న పాక నాగమ్మ దశ దిన ఖర్మ

### చేయూత నందించిన తమ్మడ బోయిన అర్జున్ :



**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ సెప్టెంబర్ 10:** వేములపల్లి మండలం సలుకు నూర్ గ్రామానికి చెందిన చినపాక నాగమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. నాగమ్మకు ముగ్గురు ఆడ పిల్లలు అతి పేద కుటుంబం, భర్త కూడా అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నాడు వారి పేద కుటుంబం పరిస్థితిని చూసిన గ్రామానికి చెందిన తమ్మడ బోయిన అర్జున్ దశదిన ఖర్మ కు సంబంధించిన కిరణా సామాను, బియ్యం ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబం ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గడ్డం శ్రీనివాస్ కందుకూరి వీటి, మాజీ వార్డ్ మెంబర్ అంకపాక శ్రీనివాస్, గుంటూరు నాగరాజు, సత్యం కారంపూడి శ్రీనివాస్, శ్యామ్, వల్లపుదాసు శ్రీనివాస్,జె. సైదులు, తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కేంద్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ ( పూరెళ్ల బాపు ) :** జిల్లా కేంద్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం గీత భవన్ లో ప్రముఖ పౌరానికులు మంచిర్యాల వాస్తవ్యులు బ్రహ్మశ్రీ బుర్ర భాస్కర శర్మ గారిచే శ్రీమద్ అష్టాదశ పురాణ జ్ఞాన యజ్ఞం అట్టహాసంగా జరుగుతుంది. 18 పురాణాలను 18 రోజులపాటు రోజుకు ఒక పురాణం చొప్పున 18 రోజులపాటు చెప్ప నున్నట్లు ఆచార్యులు బుర్ర భాస్కర్ శర్మ తెలిపారు. నిర్వాహకులు గంప రజిని, నార్ల రజిని, పాత రాధ, ఈ ముగ్గురితోపాటు, ఇంకా కొందరు మహిళలు తోడై శ్రీమద్ అష్టాదశ పురాణ జ్ఞాన యజ్ఞం నడి పిస్తున్నట్లు సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తెలిపారు. బుర్ర భాస్కర శర్మ గారు పురాణాలను చెబుతూ ఉంటే, శ్రోతలు రోజుకు 8 గంటల పాటు మంత్రముగ్దులై పురాణాన్ని వినడం కనిపిస్తుంది. మాతలు భక్తులచే గీత భవన్ హాలు కిక్కిరిసిపోయింది. ఈనాటి కార్యక్రమంలో నిర్వాహకులు గంపరజిని, నార్ల రజిని,పాతరాద, మరియు సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# కట్ట పుట్టాలమ్మను దర్శించుకొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ దొడ్లమిట్ట గ్రామంలో వెలిసిన కట్టపుట్టాలమ్మ జాతర అత్యంత వైభవంగా జరుగుతోంది. బుధవారం తుడా చైర్మన్, టీటీడీ బోర్డు బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి జాతరలో పాల్గొని కట్టపుట్టాలమ్మను దర్శించుకుని మొక్కోలు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు తుడా చైర్మన్ ని ఘనంగా ఆహ్వానించి అమ్మవారి దర్శన ఏర్పాట్లను చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శన అనంతరం తుడా చైర్మన్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ మహిమాన్వితమైన కట్ట పుట్టాలమ్మ జాతర అత్యంత వైభవంగా జరగడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కట్ట పుట్టలమ్మ ఆలయ చైర్మన్ రాజేంద్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బుజ్జినాయుడు, వెంకటాచలం, సుధా, రామ్ నారాయణ, మోహన్, శీను, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

# గణపయ్యా..ఇదేం పనయ్యా..!?-ఇలాంటి వాళ్లు ఇక మారరా.?



- ఇదో టైప్ 'గణపతి చందా' వివాదం
- కల్లెడ'లో 'కుల బహిష్కరణ' కలకలం
- జగిత్యాల జిల్లాలో సంచలనంగా మారిన ఘటన

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు అంటే అందర్ని ఏకం చేస్తుందని అంటారు. కుల, మతాల మధ్య అంతరాన్ని తొలగించి.. చిన్న, పెద్ద అంతా ఆ తొమ్మిది రోజులు భక్తి, భావనలో మునిగిపోయి సంతోషంగా గడుపుతారని చెబుతుంటారు. అయితే, ఇలా మాటలు చెప్పుకోవడానికి బాగానే ఉంటుంది. కానీ, ఇప్పటికీ గ్రామాల్లో.. కొన్ని చోట్ల కులం, డబ్బు ప్రజల మధ్య అంతరాలను సృష్టిస్తూనే ఉంది. కేవలం 'గణేష్ చందా' ఇవ్వలేదని చెప్పి.. వినాయకుడి వద్ద కొబ్బరికాయ కొట్టకూడదని అన్నారు. పైగా చందా ఇవ్వని ఆ కుటుంబాలను టార్గెట్ చేసి వాళ్లతో గొడవ పడి వారిని బహిష్కరించారు. జగిత్యాల జిల్లాలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

### కల్లెడ'లో కుల బహిష్కరణ కలకలం

జగిత్యాల జిల్లా రూరల్ మండలం కల్లెడ గ్రామంలో అమానుష ఘటన వెలుగులోకి వచ్చింది. గణేష్ చందా ఇవ్వలేదన్న కోపంతో.. నాలుగు కుంటుంబాలను కుల బహిష్కరణ చేశారు. నలుగురు యువకులు, వారి కుటుంబాలను గ్రామ కుల పెద్దలు బహిష్కరించడం మానవ హక్కుల ఉల్లంఘనగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటన గ్రామాన్ని మాత్రమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురి చేసింది.

### ఇంతకూ ఏం జరిగిందంటే.!

వివరాల్లోకి వెళితే.. గ్రామంలో ఓ 'దళిత' కులానికి చెందిన వారు చందాలతో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. గణేష్ విగ్రహం నిమజ్జనం పూర్తయిన ఉత్సవాల నిర్వాహకులు, గ్రామ కుల పెద్దలు గాలిపెల్లి అరుణ్, గంగ లచ్చయ్య, అంజి, సూర్యవంశీలను ఒక్కొక్కరిని రూ.1,116 చందా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే ఆ మొత్తం చెల్లించలేదన్న కారణంతో వారిని కుల బహిష్కరణకు గురి చేశారు.

### అంతటితో..ఆగలేదు..!

ఈ బహిష్కరణ నిర్ణయం అంతటితో ఆగలేదు. కుల పెద్దలు మరింత అమానుషంగా వ్యవహరించి గ్రామంలో ఎవరైనా 'బహిష్కృతులైన' ఈ కుటుంబాలతో మాట్లాడినా, పలకరించినా లేదా ఏ రకంగానైనా సంప్రదించినా రూ.25 వేల జరిమానా విధిస్తామని బహిరంగంగా 'చాటింపు' వేశారు. డబ్బు శబ్దాలతో ఈ హెచ్చరికను గ్రామమంతా ప్రచారం చేయించారు.

### అజ్ఞానకాలపు కట్టుబాట్లు

ఇది పాతకాలపు నాటి అమానవీయ ఆచారాలను గుర్తు చేసింది. ఈ నియమం అక్షరాలా అమలు కావడంతో, బహిష్కరణకు గురైన కుటుంబాలు తీవ్రమైన సామాజిక ఒంటరితనాన్ని ఎదుర్కొంటున్నాయి. ఈ ఘటన సాధారణ కుటుంబాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే ప్రశ్న ఇప్పుడు గ్రామంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. గ్రామ పెద్దల ఈ అసాధారణ నిర్ణయం మానవ హక్కులకు పూర్తిగా విరుద్ధంగా ఉందని, ఇది సమాజంలో నివసించే వారి భవిష్యత్తును అంధకారంలోకి నెడుతుందని సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యల వెనుక ఉన్న ఉద్దేశ్యం, వాటి చట్టబద్ధతపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఆధునిక సమాజంలో ఇలాంటి అమానవీయ ఆచారాలు, కుల బహిష్కరణలు ఎంతవరకు సమంజసమని, వాటిని నియంత్రించడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై పెద్ద చర్చ ప్రారంభమైంది. సామాజిక న్యాయం, మానవ హక్కులు, సాంప్రదాయ ఆచారాల మధ్య ఉన్న విభేదాలను ఎత్తి చూపుతోంది. ఈ ఘటనపై అధికార యంత్రాంగం ఎలా స్పందిస్తుందోనని స్థానికులు ఎదురు చూస్తున్నారు.

### పోలీసులను ఆశ్రయించిన బాధితులు

కంప్యూటర్ యుగంలో కూడా కులం పేరుతో కట్టుబాట్లు, బహిష్కరణల పేరుతో నిబంధనలు పెడితే బాధిత కుటుంబాలకు భవిష్యత్తు ఎక్కడికి దారితీస్తుందన్న ప్రశ్న జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై బాధిత కుటుంబాలు కన్నీటి పర్యంతం అవుతున్నాయి. చేసేదేమి లేక పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### నాడు అందరిని 'కలిపితే'..నేడు 'విడగొడుతున్నరు'.!

దేశంలో తొలిసారిగా 1893లో మహారాష్ట్రలోని పూణేలో గణేశ్ ఉత్సవాలు బహిరంగంగా ప్రారంభమయ్యాయి. లోకమాన్య బాలగంగాధర తిలక్ గణేషోత్సవానికి జాతీయ గుర్తింపు ఇవ్వడంలో కీలకపాత్ర పోషించారు. నాటికాలంలో స్వాతంత్ర్య పోరాట బలాన్ని పెంచడానికి, స్వాతంత్ర్యంపై అవగాహనను పెంపొందించడానికి, కులతత్వం, అంటరానితనాన్ని రూపుమాపడానికి ఒక మాధ్యమంగా ఉపయోగపడింది. ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు కూడా గణేష్ ఉత్సవాల నిర్వహణకు హిందువులకు మద్దతుగా నిలిచారు. కానీ.. జగిత్యాల జిల్లాలో ఈ అర్థాన్ని పూర్తిగా మార్చేశారు. ఉత్సవాలను డబ్బులతో ముడిపెట్టారు. డబ్బులు ఇవ్వకపోవడంతో అమానుష ఘటనకు పాల్పడ్డారు. మరి..జగిత్యాల రూరల్ పోలీసులు 'ఈ-బహిష్కరణ పంచాయతీ'ని ఎలా ముగిస్తారో చూడాలి.! 'గణపయ్యా..వీళ్లిక మారరు కదయ్యా.!!

# అమీర్‌పేట్ గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి

- చాకలి ఐలమ్మ వర్ధంతి సభలో పాల్గొన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య.



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 10:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్‌పేట్ మహేశ్వరం గ్రామంలో తెలంగాణ ఉద్యమ దీక్షకు నాంది పలికిన, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుల్లూరి రాజుతో పాటు అమీర్‌పేట్ గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ బస్వా శ్రీశైలం గౌడ్,మాజీ ఉపసర్పంచ్ పోతుల నర్సింగ్ పటేల్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బస్వా యాదయ్య, చెనయ్య, సాగునీటి సంఘం అధ్యక్షులు చాకలి యాదయ్య, మాజీ వాడు సభ్యులు బసవ యాదయ్య, మండల కాంగ్రెస్ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్,ఎస్సీ సెల్ అధ్యక్షులు నిగోలా బాలరాజ్, మాజీ వార్డు సభ్యులు బ్యాగరి రాజు పాల్గొన్నారు. గ్రామంలోని వివిధ కుల సంఘాల పెద్దలు, రజక సంఘం అధ్యక్షులు చాకలి చెన్నయ్యతో పాటు చాకలి సత్తయ్య,చాకలి రామచంద్రి,చాకలి బిక్షపతి, చాకలి శ్రీను,చాకలి మహేష్,చాకలి రవి, చాకలి అనిల్ కుమార్,చాకలి బాలకృష్ణ,చాకలి సామయ్య,చాకలి జంగయ్య,చాకలి ప్రభు, చాకలి మహేష్, చాకలి అంజయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఐలమ్మని స్మరించారు.

# ఇష్టానుసారంగా ఎర్రమట్టి దోపిడీ


### రెవిన్యూ సిబ్బంది తీరుపై గ్రామస్తులు ఆగ్రహం

**నేటి సాక్షి చౌడేపల్లి సెప్టెంబర్ 10 :** మండలం లోని శెట్టిపేట గ్రామ పంచాయతీ, తోటకురపల్లి గ్రామం సమీపంలో ఆంజినేయుని గుండు సమీపంలో కొత్తపల్లికి చెందిన ఒక రైతు మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఒక ట్రాక్టర్ లోడ్డు నాలుగు వందలా యాబై లెక్కన చేనుకు సుమారు రెండువందల లోడ్లు ఎర్రమట్టిని తోలుకోవడం జరిగింది. ఈ విషయం పైన ఉదయం పదకొండు గంటల సమయంలో గ్రామ రెవిన్యూ అధికారి రెడ్డెప్ప కు విషయం గ్రామస్తులు తెలియజేయగా, వెంటనే నిలుపుదల చేస్తామని చెప్పారని .ఐతే సాయంత్రంవరకు ఎర్రమట్టి తోలడం తో వారు సదరు విషయం రెవిన్యూ అధికారులు పట్టించుకోలేదని వాపోయారు. ఈ విషయం లో రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం నిండుగా ఉరుఘుడటంతో భారీగా చేతులు మారినట్లు ఊహాగానాలు శెట్టిపేట గ్రామ పంచాయతీ లో అడ్డగుట్ట ప్రాంతంలో ఈ విధముగా సుమారు రెండు ఎకరాల వరకు కొండను సైతం తవ్వి ఎర్రమట్టిని తోలుకోవడం పై పలు విమర్శలు వస్తున్నాయి. ఈ మట్టి మాఫియా గత కొన్ని నెలలుగా గుట్టుచప్పుడు కాకుండా సాగుతుందని,ట్రాక్టర్లతో మట్టి తోలుతున్నప్పుడు మార్గమద్యంలో గల ఇండ్లలో దుమ్ముదూళి నిండిపోతుందని, ఈ విషయం పైన ఎన్ని సార్లు పిర్యాదులు చేసినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని గ్రామస్తులు వాపోయారు. అంతే కాకుండా ఎవరైనా పత్రికా న్యూస్ రిపోర్టర్లు వెళ్ళి ఫోటోలు, విడియోలు తీసుకొని వస్తే వెంటనే రాజకీయ నాయకుల నుండి సదరు రిపోర్టర్లకు ఫోన్లు వెళ్తున్నాయి. వార్తాకథనాలు రాయవద్దని, న్యూస్ రిపోర్టర్లు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని పుకార్లు చేస్తున్నారు. వీళ్ళ పుకార్లకు భయపడి న్యూస్ రిపోర్టర్లు ముందుకు రావడం లేదు. అంటే పత్రికా స్వేచ్ఛ అంటే కూడా తెలియని నాయకులున్నారని ఇట్టే అర్థమౌతుంది. అంటే ఈ సంఘటన ఆధారంగా వీళ్ళ అవినీతి ఏ స్థాయిలో ఉందో కావున వెంటనే అధికారులు చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
11 సెప్టెంబర్2025


# ఏఎన్ఎం కోర్స్ కు దరఖాస్తులు చేసుకోండి

- ఉచిత శిక్షణ కేంద్రంలో ఏఎన్ఎం కోర్స్ కు మహిళలు దరఖాస్తులు చేసుకోండి:- ఎస్.షర్ఫుద్దీన్ అలి(సేవా భారతి వై.ఆర్.డి.ఎస్ అధ్యక్షుడు)



**నేటి సాక్షి పాములపాడు సెప్టెంబర్ 10:** 2025-26 విద్యా సంవత్సరానికి గాను కమీషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, విజయవాడ వారిచే నిర్వహించబడుచున్న ఉచిత మల్టీపర్పస్ హెల్త్ వర్కర్సు (ఫిమేల్ /ఏఎన్ఎం) ఉచిత శిక్షణకు ప్రభుత్వ (ఎంపిహెచ్ డబ్ల్యూ/ఎఫ్) ప్రాంతియా శిక్షణా కేంద్రం (స్త్రీలు), కర్నూలు వారి నుండి అర్హులైన మహిళా అభ్యర్థుల దరఖాస్తులు చేసుకోవాలని సేవా భారతి (వై ఆర్ డి ఎస్) అధ్యక్షుడు- ఎస్.షర్ఫుద్దీన్ అలీ కోరారు ఈ సందర్భంగా సేవా భారతి యూత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు- ఎస్.షర్ఫుద్దీన్ అలి మాట్లాడుతూ మహిళల వయసు 17 సంవత్సరములు దాటినా వారు ( వయస్సు పరిమితి లేదు ) ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత (ఏ గ్రూపు అయినను పరవాలేదు), వొకేషనల్ మరియు వన్ సిట్టింగ్ లో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత పొందిన వారు కూడా అర్హులు అన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు అప్లికేషన్ కొరకు వెబ్సైట్ http://cfw.ap.nic.in ప్రాంతీయా శిక్షణా కేంద్రం (స్త్రీలు), కర్నూలు వారి నుండి పొంది, పూర్తి చేసిన దరఖాస్తులు అక్కడనే సమర్పించవలెను. ఈరోజు నుండి 30-09-2025 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపీహెచ్డబ్ల్యూ(ఎఫ్) ట్రైనింగ్ స్కూల్ కు అనుభవజ్ఞులైన భోధన సిబ్బంది కూడా ఉన్నారన్నారు. శిక్షణకు ఎంపిక అయిన అభ్యర్థులకు ప్రభుత్వము వారిచే నెలవారి స్టయిఫండ్ కూడా ఇస్తారన్నారు. ఇతర వివం-ములకై కర్నూలు ఎంపిహెచ్ డబ్ల్యూ(ఫిమేల్) ప్రాంతీయ శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్- వై.జయలక్ష్మి ఫోన్- 8555910104, 9059327020, 9959030873, నెంబర్లకు ఫోన్ చేసి కనుక్కోవచ్చును లేదా స్వయంగా సంప్రది ంచవచ్చునన్నారు. కనుక ఈ అవకాశాన్ని ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న ఇంటర్మీడియట్ చదువుకున్న మహిళలు సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తులో ఉ ద్యోగ,ఉపాధి అవకాశాలు పొందాలన్నారు.

# భూమి కోసం,భుక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ

- సీఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి దత్తు నాయక్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 10:** మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తు నాయక్ మాట్లాడుతూ:- చాకలి ఐలమ్మ ఒకే వర్గానికే చెందిన నాయకురాలు కాదని,అన్ని వర్గాల ప్రజలకు ఆమె స్ఫూర్తినిచ్చిన పోరాట యోధురాలని గుర్తు చేశారు. నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు,ఫ్యూడల్ ప్రభువుల ఆగడాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆమె త్యాగం భారతదేశానికే గర్వకారణమైందని ఆయన అన్నారు. నేటి తరానికి ఆ పోరాట చరిత్ర తెలియజేయడం కమ్యూనిస్టుల బాధ్యత అని, అయితే బీజేపీ నాయకులు ఆ పోరాటాన్ని వక్రీక రించేందుకు కుట్రలు చేస్తున్నారని దత్తు నాయక్ విమర్శించారు. తెలంగాణ వీలీనంపై సంబంధం లేని నాయకులు మాట్లాడటం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య, మునగపాటి నవీన్,అంబయ్య, నందం కాకి, ఈశ్వర్ కుమార్, సురేష్, కృష్ణరాజు తదితర రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# వీరవనిత ఐలమ్మ స్ఫూర్తి మరవలనిది

- ఆర్కేపురం డివిజన్ లో పోరాట యోధురాలికి కెఎల్ఆర్ నివాళి



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 10::** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ మండలంలో కిచ్చన్న మాట్లాడుతూ.... భూమి కోసం, భుక్తి కోసం... విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా నేటితరం మహిళలు ఉండాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. ఇవాళ చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆర్కేపురం డివిజన్ లో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... వెట్టిచాకిరీ విముక్తి కోసం జరిగిన పోరాటంలో వీరవనిత ఐలమ్మ స్ఫూర్తి మ-రవలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పున్నా గణేష్ నేత, చిలుక ఉపేందర్ రెడ్డి, పెద్దవూర సైదులు, మార్కెట్ కమిటీ సభ్యులు సహా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే



- గ్రామీణ ప్రాంత రోడ్లను అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది
- వెంకటేశ్వర్లపల్లిలో గ్రామ గ్రామైఖ్య భవనం మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చిన మహిళలు..

**నేటి సాక్షి రేగొండ/కొత్తపల్లిగోరి, 10 సెప్టెంబర్ 2025:** భూపాలపల్లి నియోజకవర్గంలోని అంతర్గత రోడ్లు, గ్రామీణ ప్రాంత రోడ్లను అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు బుధవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మరియు కొత్తపల్లిగోరి మండలాల్లోని వివిధ గ్రామాలల్లో ఎమ్మెల్యే పర్యటించారు. మొత్తం రూ.14 కోట్ల 75 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేశారు. కొత్తపల్లిగోరి మండలం సుల్తాన్ పూర్ లో సుల్తాన్ పూర్ గ్రామం నుండి కొత్తపల్లి(వయా వెంకటేశ్వర్లపల్లి, కోనరావుపేట)గ్రామం వరకు సీఆర్ఆర్ నిధులు రూ.450 లక్షలుంఐటీడీఏ నిధులు రూ.275 లక్షలతో నిర్మించనున్న నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. రేగొండ మండలం భాగిర్దిపేట గ్రామంలో ఊరకుంట మత్తడి నుండి వ్యవసాయ పొలాల వరకు రోడ్డు రూ.30 లక్షలు, గూడెపల్లి గ్రామంలో గూడెపల్లి నుండి పొనగండ్ల వరకు రోడ్డు నిర్మాణ పనులు రూ.160 లక్షలు, కొడవటంచ గ్రామంలో రూ.29 లక్షలతో కొత్తగా నిర్మించిన హెల్త్ సబ్ సెంటర్ ను ప్రారంభించారు. దమ్మన్నపేట గ్రామంలో పోచమ్మ ఆలయ నిర్మాణ పనులకు రూ.4.95 లక్షలతో శంకుస్థాపన చేశారు. కొత్తపల్లిగోరి మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో మైదాకులపల్లి నుండి బుగులోనిజాతర వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు రూ.150 లక్షలు, సూరవాడ నుండి ఎరుకలివారికుంట వరకు వయా శ్మశానవాటిక రోడ్డు నిర్మాణ పనులు రూ.30 లక్షలు, సుల్తాన్ పూర్ తాటివనం నుండి వ్యవసాయ పొలాల వరకు రోడ్డు నిర్మాణ పనులు రూ.50 లక్షలు, కొత్తపల్లిగోరి లో కొమ్మాల చెరువు నుండి వాగు వరకు రోడ్డు నిర్మాణ పనులు రూ.20 లక్షలు, పప్పుల రవి పొలం నుండి రావుల బాపురావు పొలం వరకు రోడ్డు నిర్మాణ పనులు రూ.40 లక్షలు, నిజాంపల్లి గ్రామంలో గూడ పైడి ఇంటి నుంచి ఓదెల అశోక్ పొలం వరకు రోడ్డు నిర్మాణ పనులు రూ.40 లక్షలు, చిన్నకోడెపాక లో బండి మల్లయ్య ఇంటి నుంచి మాటు వరకు రోడ్డు నిర్మాణ పనులు రూ.20 లక్షలతో అభివృద్ధి పనులకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీలకతీతంగా అన్ని గ్రామాలను అభివృద్ధి పరచనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజాప్రతినిధుల సమన్వయంతో, ప్రజల భాగస్వామ్యంతో సీఎం నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధి చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈరోజు నాణ్యతతో పాటు సకాలంలో పూ-ర్తయ్యేలా కాంట్రాక్టర్లు, గుత్తేదారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేస్తూ, ప్రతి గ్రామంలో సమగ్రాభివృద్ధి సాధించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే చెప్పారు. వెంకటేశ్వర్లపల్లిలో గ్రామ గ్రామైఖ్య భవనం మంజూరు చేయాలి వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో గ్రామ గ్రామైఖ్య భవనం మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు శివమణి గ్రామైఖ్య మహిళలు తమ వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామంలో మొత్తం 25 సంఘాలు 320 మంది సభ్యులు ఉన్నారని, ప్రతి నెల సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి గది లేకపోవడం ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యేకు సభ్యులు తెలిపారు. కాగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. త్వరలోనే భవనం మంజూరు ఇచ్చి శంకుస్థాపనకు మళ్ళీ వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి వస్తానని ఎమ్మెల్యే చెప్పారు.

## ఎంపీటీసీ - జడ్పిటిసి ఓటర్ తుది జాబితా

ఎంపీడీవో - రమేష్ దీన్ దయాల్



**నేటి సాక్షి, మునగాల ( పాముల రాఘవేందర్) :** మునగాల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీటీసీ, జడ్పిటిసి తుది ఓటరు జాబితా ప్రచురించామని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రానున్న స్థానిక ఎన్నికల కోసం ఎంపీటీసీ, జడ్పిటిసి పోలింగ్ స్టేషన్లను తుది జాబితా ఎంపీడీవో కార్యాలయంలో ప్రచురించామన్నారు. మండలంలో మొత్తం ఓటరు జాబితా(36394) ఇందులో స్త్రీ వాటరు జాబితా(18699) పురుషులు(17695) ఓటరు ఉన్నారని. అలాగే ఎంపీటీసీ స్థానాలు( 13) జడ్పిటిసి స్థానం (1) తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి నరేష్, పి ఆర్ ఏ ఈ వసంత, ఏపీవో, శైలజ, సిబ్బంది పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా మహిళలు వీరవనితలుగా మారాలి

కిచ్చన్న లక్ష్మారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 10:** భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ వీరస్ఫూర్తి మరవరాదు. నేటి మహిళలు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలి. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా నేటి తరంలోని మహిళలు ఉండాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్న లక్ష్మారెడ్డి సూచించారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆర్కేపురం డివిజన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ:-వెట్టిచాకిరీ విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం మరువలేనిది. నిస్వార్థంగా ప్రజల కోసం కష్టపడ్డ నాయకులను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి,పూన్న గణేష్ నేత,చిలుక ఉపేందర్ రెడ్డి,గట్ల రవీంద్ర,సురేందర్ కుమార్ (సురేష్),బొడ్డుపల్లి మహేందర్,పగడాల ఎల్లయ్య,పగడాల శ్రీశైలం,అంజి,దల్లి తదితర రాష్ట్ర,జిల్లా,డివిజన్ నాయకులు,మహిళా నాయకులు,యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయిలో ఉత్తమ టీచర్ అవార్డు గెలుచుకున్న జ్యోష్ణ.




**నేటి సాక్షి ప్రతినిది మహేశ్వరం సెప్టెంబర్ 10:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు ప్రాథమిక పాఠశాలలో సేవలందిస్తున్న ఉపాధ్యాయురాలు జ్యోష్ణ జిల్లా స్థాయిలో ఉత్తమ టీచర్ అవార్డు అందుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తూ,నేటి బాలలే రేపటి పౌరులు అన్న ఆత్మవిశ్వాసంతో విద్య బుద్దులు అందిస్తూ,ప్రతి విద్యార్థి వ్యక్తిత్వ వికాసానికి కృషి చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రమాణాలు పెంపు,విద్యార్థుల సంఖ్య పెంపు కోసం గ్రామ పూర్వ విద్యార్థుల మద్దతుతో,మన ఊరు మన బడి కార్యక్రమాల ద్వారా తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించడం వంటి పనులు చేస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు రవి ప్రకాష్ స్ఫూర్తిదాయక నాయకత్వంలో,అన్ని రకాల మౌలిక సదుపాయాలు,విద్యాసమాగ్రి జ్యోష్ణ టీచర్ భాగస్వామ్యం ఉంది. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి, సహచర ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు,విద్యార్థుల తల్లిదండ్రులు,పూర్వ విద్యార్థులు జ్యోష్ణ కి అభినందనలు తెలిపారు.